
గురువారం 5 మార్చి 2026
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## దివ్యాంగులకు ఉచిత ప్రయాణం


18న సీఎం చంద్రబాబు ప్రారంభం

- వివరాలు 3 లో..

## 20 నెలల్లో

# 6.28 లక్షల ఉద్యోగాలు

- ప్రపంచంలో పేరున్న పరిశ్రమలు తీసుకొస్తున్నాం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్‌గా ఏపీ
- 26 పాలసీలతో వేగంగా పెట్టుబడులకు అనుమతులు
- తొలిసారి యూనివర్సల్ హెల్త్ పాలసీతో వైద్యసేవలు
- విద్యారంగంలో మరింత మెరుగైన ఫలితాలు
- అతిథిదేవోభవ..అదే మన పర్యాటక విధానం
- గత ప్రభుత్వంలో పరిశ్రమలను తరిమేశారు
- మెడికల్ కాలేజీలకు భూమి చూపించలేకపోయారు
- నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



*పెట్టుబడులు, మౌలిక సదు పాయాలు, ఐటీ, ఉద్యోగాల కల్పన, వైద్య, విద్య తదితర రంగాలపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 20 నెలల్లో 6.28 లక్షల మందికి ఉద్యోగాల కల్పించా మని ప్రకటించారు. 20 లక్షల ఉద్యోగాల హామీ నిలబెట్టుకుంటా మని ఉద్ఘాటించారు. 2019-24 మధ్య ఏపీ బ్రాండ్ పూర్తిగా దెబ్బతిందని మండిపడ్డారు. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ ఉంది. అమరావతికి క్వాంటం లాంటి ఎకోసిస్టం వస్తోంది. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా ఏపీ మారుతోంది. దీనిని భరించలేక వైసీపీ నెగటివ్ ప్రచారాన్ని మొద లుపెట్టిందని మండిపడ్డారు.*

2

# వారిని దేవుడు వదిలిపెట్టడు

- లడ్డూ కల్తీ జరిగిందని ఛార్జిషీట్‌లో స్పష్టం
- జరగలేదని చెప్పడానికి సిగ్గుండాలి
- మాకు దేవుడిపై అపారమైన నమ్మకం ఉంది
- జగన్‌రెడ్డి కనీసం డిక్లరేషన్‌పై సంతకం పెట్టడు
- మండలిలో వైసీపీ సభ్యులపై మంత్రి లోకేష్ నిప్పులు



5

*తిరుమల లడ్డూలో నెయ్యి కల్తీ అంశంపై మండలిలో వైసీపీ నేతల తీరుపై మంత్రి నారా లోకేష్ నిప్పులు చెరిగారు. కల్తీ లడ్డూ విషయంలో వారిని ఆ దేవుడు వదిలిపెట్టడని ధ్వజమెత్తారు. దేవుడంటే మా కుటుంబానికి అపారమైన గౌరవం ఉంది.. ఆరోపణలు చేయాలంటే ఆధారాలతో సభకు రావాలి..సీబీఐ ఇచ్చిన రిపోర్ట్‌లో కల్తీ జరిగిందని చాలా స్పష్టంగా చెప్పింది. వైవీ సుబ్బారెడ్డి కల్తీ జరిగిందని స్వయంగా ఒప్పుకున్నారు. తిరుమలలో ఏనాడూ ముఖద్వారం నుంచి వెళ్లలేదు.. జగన్‌రెడ్డి డిక్లరేషన్‌పై కనీసం సంతకం కూడా పెట్టలేదు.. మీరా మాట్లాడేది అంటూ నిలదీశారు. కల్తీ జరగలేదని చెప్పడానికి సిగ్గుండాలి.. దేవుడు మిమ్మల్ని వదిలిపెట్టడని మండిపడ్డారు.*

# కల్తీ నెయ్యిపై చర్చను అడ్డుకుంటారేం?

- హిందూవుల మనోభావాలు పట్టవా?
- వారికి జగన్ క్షమాపణలు చెప్పాలి
- మండలిలో అచ్చెన్నాయుడు, పయ్యావుల





*శాసన మండలిలో కల్తీ నెయ్యి అంశంపై చర్చలో వైసీపీ సభ్యుల డొల్లతనం మరోసారి బయటపడింది. అధికార పక్షం సభ్యులు సాక్ష్యాధారాలతో తిప్పికొట్టడంతో వారు ఆత్మరక్షణలో పడ్డారు. కల్తీ నెయ్యి అంశంపై వైసీపీ చేసిన తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ ధీటైన సమాధానం ఇచ్చారు. కల్తీ నెయ్యిపై ఏం మాట్లాడాలో తెలియక వైసీపీ సభ్యులు సభను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఒకానొక దశలో శాసనమండలి చైర్మన్ కూడా వైసీపీ తీరును తప్పుబట్టారు. కల్తీ నెయ్యి అంశంపై చర్చించాలని పట్టుబట్టిన వైసీపీ సభ్యులు.. నేడు అదే అంశంపై నిర్వహించిన చర్చను అడ్డుకుంటూ నవ్వులపాలయ్యారని మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు.*

2

## ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు

- 26 అంశాలతో డేటాబేస్ రూపొందించాలి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



3

*రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ కారు ప్రభుత్వ లక్ష్యం. అన్ని శాఖల దగ్గర ఉన్న వివరాలతో మొత్తం 26 అంశాలతో ఫ్యామిలీ డేటాబేస్ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అసెంబ్లీలోని తన చాంబర్‌లో బుధవారం ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై అధికారులతో సమీక్షించారు.*

## ఫ్యాక్షన్ రాజకీయాలను పోషించింది జగనే

- ఫుల్‌స్టాప్ పెట్టేందుకే నియమకాల సవరణ బిల్లు
- ఏ కుటుంబానికీ అన్యాయం జరగకూడదనే నిర్ణయం
- చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేస్తాం
- శాసనసభలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



8

*పల్నాడులో బీసీ నాయకుడు తోట చంద్రయ్యను అతి కిరాతకంగా హతమార్చిన ఘటన ఏపీనే కాదు.. దేశమే చూసింది.. ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకే ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లును తెస్తున్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా ఆమోదం తెలిపారు. 2004లో వైఎస్ ముఖ్యమంత్రి అయ్యాక టీడీపీ కార్యకర్తలపై మారణకాండ జరిగింది.. ఫ్యాక్షన్‌ను జగన్ పెంచి పోషించారని వ్యాఖ్యానించారు.*

## విద్యావిధానంలో ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్

4

- 90 రోజుల్లో అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తాం
- శాసనసభలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

## ఐటీ గ్లోబల్ మ్యాప్‌లో విశాఖ



6

5 లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం
మంత్రులందరం బాధ్యతగా పనిచేస్తున్నాం
99 పైసలకే భూమిపై టీమ్ 11 రాద్ధాంతం
గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్, ఆసిప్
అవన్నీ అడ్రస్ లేని కంపెనీలా?
లిఫ్ట్ పాలసీతో పెద్దఎత్తున పెట్టుబడులు
శాసనసభలో మంత్రి నారా లోకేష్

- ఆనందాల ఆత్మీయ సమ్మేళనం




7

*విశాఖపట్టణం, అరకు పార్లమెంట్ సెగ్మెంట్ల ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులతో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమ్మేళనం ఉండవల్లి నివాసంలో ఉత్సాహంగా జరిగింది. విశాఖకు గూగుల్ తీసుకురావడంలో కృషి చేసిన లోకేష్‌కు.. ఫొటో ఫ్రేమ్స్‌లో వైజాగ్‌లో జీ అక్షరాన్ని గూగుల్ లోగోతో డిజైన్ చేసి బహూకరించారు.*

# 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగాలు

- ప్రపంచంలో పేరున్న పరిశ్రమలు తీసుకొస్తున్నాం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్‌గా ఆంధ్రప్రదేశ్
- 26 పాలసీలతో వేగంగా పెట్టుబడులకు అనుమతులు
- తొలిసారి యూనివర్సల్ హెల్త్ పాలసీతో వైద్యసేవలు
- విద్యా రంగంలో మరింత మెరుగైన ఫలితాలు
- అతిథిదేవోభవ.. అదే మన పర్యాటక విధానం
- గత ప్రభుత్వంలో పరిశ్రమలను తరిమేశారు
- నేడు పారిశ్రామికవేత్తలు వెళ్లిపోతున్నారంటూ దుష్ప్రచారం
- మెడికల్ కాలేజీలకు భూమి కూడా చూపించలేకపోయారు
- పీపీపీ విధానం అంటే ప్రైవేట్ కాదు.. ప్రభుత్వ ఆస్తి
- నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు
- ఎక్సైజ్‌లో కుంభకోణంపై విచారణ జరుగుతోంది
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




అమరావతి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 20 నెలల్లో 6.28 లక్షల మందికి ఉద్యోగాల కల్పించా మని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఎంఎస్‌ఎంఈలో 2.48 లక్షలు, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 1.46 లక్షలు, పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 64వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని వివరించారు. మెగా డీఎస్సీ, పోలీసు కాని స్టేబుళ్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు 30,500 కల్పించామని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చాం. అంతకంటే ఎక్కువ ఉద్యోగాలే కల్పించి హామీని నిలబెట్టుకుంటామని ఉద్ఘాటించారు. ఇందుకోసం ఓ కమిటీని కూడా నియమించామని తెలిపారు. పెట్టుబడులు, మౌలిక సదు పాయాలు, ఐటీ, ఉద్యోగాల కల్పన, వైద్య, విద్య తదితర రంగా లపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.

### గత పాలనలో యువత పొరుగు రాష్ట్రాలకు వలసపోయింది

2019-24మధ్య ఏపీ బ్రాండ్ పూర్తిగా దెబ్బతింది. జాకీ, అమర్ రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ లాంటి కంపెనీలు రాష్ట్రాన్ని వదిలిపెట్టిపోయాయి. వైసీపీ ఉన్నంతవరకూ ఏపీకి తిరిగి రామని చెప్పి మరీ ఆ కంపెనీలు వెళ్లిపోయాయి. పూర్తిగా నెగెటివ్ ఇమేజ్‌ని సృష్టించి గత పాలకులు వెళ్లారు. 2019-20 నుంచి 2023-2024 ఆర్థిక సంవత్సరంలో 913 కంపెనీలు మూతపడి నట్టు ఆర్బీఐ నివేదికలో పేర్కొంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే చిరునామా ఏపీ ఉండేది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ ఉంది. 26 పాలసీలతో వేగంగా పెట్టుబడులకు అనుమతులు ఇస్తున్నాం. పర్యాటకానికి పారిశ్రా మిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు కూడా ఏర్పాటు చేస్తున్నాం. అలాగే పారిశ్రా మిక ప్రోత్సాహకాలను కూడా రూ.210 కోట్ల మేర విడుదల చేశాం. ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వాటిద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. విశాఖ, అమరావ తి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లు అభివృద్ధి చేస్తున్నాం. 2047కు 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ తయారవుతుంది. విశాఖ ఐటీ, జీసీసీల కేంద్రంగా తయారవుతుంది. ఎవరూ ఊహించనన్ని పెట్టుబడులు విశాఖకు వచ్చాయని వివరించారు.

### పేరున్న పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయి

అమరావతికి క్వాంటంలాంటి ఎకోసిస్టం వస్తోంది. తిరుపతిని కూడా స్పేస్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్సు పరిశ్రమలతో అభివృద్ధి చేస్తాం. గూగుల్, టాటా-టీసీఎస్ లాంటి పెద్ద కంపెనీలు విశాఖకు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమ వస్తోంది. 20 నెల ల్లోనే ప్రపంచంలోనే పేరున్న పరిశ్రమలు కంపెనీలు ఏపీకి వచ్చాయి. ఈ నెలలో ఆర్సెలార్ మిట్టల్, వచ్చే నెలలో గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపన చేయ బోతున్నాం. ఏఎం గ్రీన్ ద్వారా గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి కూడా శ్రీకారం చుట్టాం. ఎన్టీపీసీ ద్వారా 1.85 లక్షల కోట్లతో గ్రీన్ ఎనర్జీ తయారీ కోసం కూడా ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. టాటా సంస్థ కూడా రూ.6వేల కోట్ల పెట్టుబడులతో యూనిట్ ఏర్పాటు చేయబోతోంది. ఇలా ప్రముఖ సంస్థలన్నీ రాష్ట్రానికి పెట్టుబడులతో ముందుకు వచ్చాయి. భవిష్యత్తులో ఈ పెట్టుబడులను సుస్థిరం చేయడానికి పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. గత ప్రభుత్వంలో యువత పొరుగు రాష్ట్రాలకు వలస పోయిన పరిస్థితి. పెట్టు బడులకు ప్రిఫర్డ్ డెస్టినేషన్‌గా ఏపీ మారుతుంది. ఎన్డీఏ పాలన ఉన్నంత కాలం ఏపీకి పారిశ్రామిక వేత్తలు క్యూ కడతారు. దీనిని భరించలేక వైసీపీ నెగటివ్ ప్రచారాన్ని మొద లుపెట్టింది పెట్టుబడులు అంటే విముఖత చూపిస్తున్నట్లుగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

### ఆవిష్కరణలు, నైపుణ్యాలకు పదును పెడుతున్నాం

ఆంధ్రప్రదేశ్‌పై పెట్టుబడిదారుల్లో విశ్వాసం కల్పించాం. ఏపీ బ్రాండ్ అనే పేరు మళ్లీ తీసుకువచ్చాం. భారత్‌లో తొలి క్వాంటం కంప్యూటర్ వ్యాలీ అమరావతికి వచ్చింది. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతి క్వాంటం వ్యాలీకి అడ్రస్‌గా మారుతుంది. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా ఎంఎస్ ఎంఈలను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా రాష్ట్రంలోని 5 జోన్లలో ఆవిష్కరణలకు, నైపుణ్యాలకు పదు ను పెడుతున్నాం. గత ప్రభుత్వంలో ఎవరికీ నైపుణ్యాలను కల్పించ లేక పోయారు. మా ప్రభుత్వంలో మానవ వనరులను అభివృద్ధి చేయటంతో పాటు అత్యుత్తమ ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందని ప్రకటించారు.

### మెడికల్ కాలేజీల నిర్మాణానికి భూమి చూపించలేదు

దేశంలోనే తొలిసారి ప్రజలందరికీ వర్తింపచేసేలా యూని వర్స ల్ హెల్త్ పాలసీ తీసుకువస్తున్నాం. రూ.2.5 లక్షల వరకూ ఉచితంగా వైద్యసేవలు అందించేలా ఈ విధానం ఉంటుంది. అతి తక్కువ వ్యయంతోనే వైద్యచికిత్సలు అందేలా చర్యలు చేపడుతు న్నాం. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణం చేపడు తున్నాం. గత పాలకులు కనీసం వైద్య కళాశాలలకు భూమి కూడా చూపించలేదు. ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పీపీపీ అంటే ప్రైవేటు కాదని మరోమారు ప్రజలకు చెబుతున్నాం. ఇది పూర్తిగా ప్రభుత్వ ఆస్తిగానే ఉంటుంది. అన్ని మెడికల్ కళాశాల ల్లోనూ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే సేవలు అందుతాయి. సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రతిఒక్కరి ఆరోగ్యం కోసం డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నాం. ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### తెలుగును కాపాడే బాధ్యత తీసుకుంటాం

విద్యా రంగంలో మరింత మెరుగైన ఫలితాల కోసం ఏటా రాష్ట్రంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగులతో సమీక్షించుకుం టున్నాం. గత పాలకుల వల్ల విద్యా రంగం దిగజారి పోయింది. ప్రాథమిక విద్య ఎక్కడైనా మాతృభాషలోనే ఉంటుంది. ప్రపం చానికి తెలివైన యువతను అందించటంతో పాటు తెలుగును కాపాడుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.

### ప్రముఖ కంపెనీలతో పర్యాటక ప్రాజెక్టులు అనుసంధానం


అతిథి దేవోభవ అన్నది మన విధానం. దీనిని అనుసరించే పర్యాటక విధానాన్ని రూపొందించాం. ప్రకృతి వనరులకు మన రాష్ట్రంలో కొదవలేదు. భూకేటాయింపులు సహా వివిధ ప్రోత్సా హకాలను ప్రాజెక్టులకు అందిస్తున్నాం. పెద్దఎత్తున ఉపాధి కల్పించేలా పర్యాటక పాలసీకి రూపకల్పన చేశాం. 102 ఎంఓయూలీల ద్వారా రూ.18 వేల కోట్ల పెట్టుబడులు కూడా రాష్ట్రానికి వచ్చాయి. 3.4 లక్షల మందికి దీని ద్వారా ఉద్యోగా లు వస్తాయి. 7,348 హోటల్ గదుల నిర్మాణానికి అనుమతులు కూడా ఇచ్చాం. సూర్యలంక బీచ్‌ను గోవాతో పోటీ పడేలా తీర్చి దిద్దుతాం. అఖండ గోదావరి, పాపికొండలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం. గండికోట మన దేశపు గ్రాండ్ కాన్యన్. దీనిని కూడా అద్భుతంగా అభివృద్ధి చేయాలని నిర్ణ యించాం. ప్రసాద్ స్కీమ్ కింద వివిధ దేవాలయాలను కూడా అభివృద్ధి చేయబోతున్నాం. క్యారవాన్, హోం స్టేలు, టెంట్ సిటీ ల ద్వారా పర్యాటకాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నాం. అంతర్జాతీయ స్థాయి కంపెనీలతో వీటిని అనుసంధానించి పర్యాటక ప్రాజెక్టులు పెద్దఎత్తున తీసుకువస్తున్నామని తెలిపారు.

### ఎక్సైజ్‌లో కుంభకోణానికి పాల్పడ్డారు

గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో అతిపెద్ద కుంభకోణం చేశారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీని వేసి విచారణ చేస్తున్నాం. సొంత బ్రాండ్లు తెచ్చి వ్యాపారం చేసి ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేశారు. ఇప్పుడు మొత్తం పారదర్శకంగా మార్చి అంతర్జాతీయ బ్రాండ్లు తీసుకువచ్చాం. ఎవరు తప్పు చేసినా కఠినంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల ఆరోగ్యమే మాకు అత్యంత ప్రాధా న్యం. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం సేవించి 30 వేల మంది వరకూ అనారోగ్యాల పాలై మరణించారు. ప్రస్తుతం ఎక్సైజ్ విధానాన్ని ప్రక్షాళన చేశామని ప్రకటించారు.

# వైసీపీ డొల్లతనం

- శాసనమండలిలో కల్తీ నెయ్యిపై చర్చను అడ్డుకున్న ఆ పార్టీ ఎమ్మెల్యేలు
- వారికి ధీటైన సమాధానం ఇచ్చిన మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్
- హిందువులకు జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్






అమరావతి (చైతన్యరథం): శాసనమండలిలో అధికార పక్ష సభ్యులు సాక్ష్యాధారాలతో సహా ప్రతిపక్షాన్ని తిప్పికొట్టడంతో వైసీపీ సభ్యులు ఆత్మరక్షణలో పడ్డారు. కల్తీ నెయ్యి అంశంపై ఇన్ని రోజులు వైసీపీ నాయకులు చేసిన తప్పుడు ప్రచారానికి సభలో ఒకవైపు మంత్రి అచ్చెన్నాయుడు, మరోవైపు మంత్రి పయ్యావుల కేశవ్ ధీటైన సమాధానం ఇచ్చారు. కల్తీ నెయ్యిపై ఇన్ని రోజులై వైసీపీ నేతలు చేసిన తప్పుడు ప్రచారం మండలిలో జరిగిన చర్చ ద్వారా మరోసారి బయటపడింది. వైసీపీ డొల్లతనం బట్టబయలైంది. ఏం మాట్లాడాలో తెలియక వైసీపీ సభ్యులు సభను అడ్డుకునే ప్రయత్నం చేస్తుంటే... ఒక దశలో శాసనమండలి చైర్మన్ కూడా వైసీపీ తీరును తప్పుబట్టి ఆగ్రహం వ్యక్తం చేయక తప్పనిసరైంది. జగన్మోహన్ రెడ్డి క్రైస్తవుడు కాబట్టే దేవాలయాల ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాడని మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలకు వైసీపీ నేతలు సమాధానం చెప్పలేకపోయారు. గత ఐదేళ్లల్లో ఒక్కసారి కూడా జగన్మోహన్‌రెడ్డి సీఎం హోదాలో సతీసమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించకపోవడం, ఒక్కసారి కూడా కుటుంబంతో దర్శనానికి వెళ్లకపోవడం, డిక్లరేషన్ పై సంతకం చేయకపోవడం వంటి అంశాలు జగన్ మనస్తత్వాన్ని బయటపెడుతున్నాయని జగన్ తీరును అచ్చెన్నాయుడు ఎండగట్టారు. అదే విధంగా గతంలో సాక్షిలో ప్రచురితమైన వార్తను మంత్రి అచ్చెన్నాయుడు సభ దృష్టికి తీసుకొచ్చారు. జీసెస్ ఫొటోను సాక్షిలో తప్పుగా ప్రచురించినందుకు క్రైస్తవులకు శతకోటి క్షమాపణలు చెప్పిన జగన్మోహన్‌రెడ్డి, తాను చేసిన పాపాలకు హిందువులకు క్షమాపణ చెప్పకపోగా... హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారని అచ్చెన్నాయుడు తెలిపారు. కల్తీ నెయ్యి అంశంపై చర్చించాలని ప్రతిరోజూ మండలిలో పట్టుబట్టిన వైసీపీ సభ్యులు... నేడు అదే అంశంపై నిర్వహించిన చర్చలో కల్తీ నెయ్యి విషయం తప్ప మిగతా అంశాలను ప్రస్తావిస్తూ నవ్వులపాలయ్యారని మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. మండలిలో వైసీపీని డిఫెన్సులోకి నెట్టేయడంలో టీడీపీ సీనియర్లు అచ్చెన్నాయుడు, పయ్యావుల సక్సెస్ అయ్యారనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

# వేట్లపాలెం బాధితులకు అండగా ప్రభుత్వం

- కొందరి దురాశ కారణంగానే పేలుడు ఘటన
- ఆ పరిశ్రమకు వైసీపీ హయాంలోనే అనుమతి
- ప్రజా రక్షణ మా బాధ్యత.. కఠినచర్యలు తీసుకుంటాం
- రాష్ట్రంలో ఆ పార్టీకి ప్రజా సమస్యలు పట్టవు
- శాసనసభలో సీఎం చంద్రబాబు
- మృతులకు సంతాపంగా 2 నిమిషాలు మౌనం



అమరావతి(చైతన్యరథం): కాకినాడ జిల్లా వేట్ల పాలెం బాణసంచా పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుం దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ఘటనలో ఇప్పటివరకూ 26 మంది మృతిచెందటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభలో ఈ ఘటనపై ముఖ్యమంత్రి ప్రకటనచేశారు.ప్రస్తుతం ఆరుగురువేర్వేరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ పరిశ్రమకు వైసీపీ హయాంలోనే అనుమతి ఇచ్చారని ముఖ్యమంత్రి తెలియచేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ పరిశ్రమ బాణసంచా ఉత్పత్తి చేస్తోందని సీఎం తెలిపారు. మొత్తం 30 మంది ఆ కర్మాగారంలో పనిచేస్తున్నారని.. పరిమితికి మించి మందుగుండు సామాగ్రి నిల్వ చేశారు..ఆర్డర్లు ఉన్నాయన్న కారణం తో బాణా సంచా పెద్ద ఎత్తున తయారు చేస్తున్నారు.. ఘటన సమయంలో విజయనగరం పర్యటనలో ఉన్నా. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలికి వెళ్లానని ముఖ్యమంత్రి వివరించా రు. ప్రమాదం జరిగిన 30 నిముషాల్లోనే పోలీసులు, అగ్నిమాపక శాఖ ఘటనా స్థలికి వెళ్లారని స్పష్టం చేశారు. ఈ ఘటనలో ఆ సంస్థ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఘటనలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చానని.. మృతుల కుటుంబాలకు కేంద్రం రూ.2 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రక టించామని స్పష్టం చేశారు. ఇళ్లు లేని వారందరి కీ ఇళ్లు కట్టించి ఇస్తామని.. ప్రభుత్వ పరంగా బాధితు లందరినీ ఆదుకుంటామని తెలిపారు. తీవ్ర నిర్లక్ష్యానికి ఉదాహరణగా నిలు స్తున్న ఈ ఘటనకు సంబంధించి కొందరు అధికారులను గుర్తించి సస్పెండ్ చేశామన్నారు. పెద్దాపురం ఆర్డీవో, పెద్దాపురం డీఎస్పీ, జిల్లా ఫైర్ ఆఫీసర్, లేబర్ ఆఫీసర్లను సస్పెండ్ చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

### ఆ పార్టీ బాధ్యత లేకుండా వ్యవహరిస్తుంది

ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్‌కుమార్, ఐజీ రామకృష్ణలతో అధికా రుల కమిటీని నియమించాం. సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ పేరిట ఈ లైసెన్సు తీసుకున్నా రు. అన్ని జాగ్రత్తలూ తీసుకుని ఉత్పత్తి చేయాల్సి ఉంది. అయితే దురాశతో ఎక్కువ బాణాసంచా తయారు చేయాలని ప్రయత్నించి ప్రమాదానికి కారణమయ్యారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలూ తీసుకుంటా మని తెలిపారు. నిందితుల ఆస్తులను కూడా అటాచ్ చేసి బాధిత కుటుంబాలకు ఇస్తామని వివరించారు. ఈ తరహా నిర్లక్ష్య పూరిత అంశాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఆడబిడ్డలపై అకృత్యాలకు పాల్పడుతున్న ఘటనల పైనా తీవ్ర చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి పక్షంగా ఓ పార్టీ ఉన్నా ఇలాంటి సమస్యలు పట్టటం లేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ తరహా ప్రజాసమస్యలపై కాకుండా తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదం గురించి రాజకీయం చేస్తున్నారని పేర్కొన్నారు. బాధ్యత కలిగిన ప్రభుత్వంగా ప్రజా రక్షణ బాధ్యత నుంచి తాము తప్పించుకోబోమని తేల్చి చెప్పారు. ఈ తరహా వ్యవహారాల్లో కఠినమైన నిబంధనలు తీసుకువచ్చి చర్యలు తీసుకుంటామని శాసనసభా వేదికగా ప్రకటించారు. బాణాసంచా పేలుడు ఘటనలో ఇంతమంది మరణించటం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. బాణాసంచా తయారీ పరిశ్రమల్లో చిన్న తప్పిదం కూడా పెను ప్రమాదానికి కారణం అవుతుందని తెలిపారు. ఈ ఘటనలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపంగా రెండు నిముషాల పాటు మౌనం పాటించింది.

## దివ్యాంగులకు ఉచిత ప్రయాణం
# 18న సీఎం చంద్రబాబు ప్రారంభం

అమరావతి(చైతన్యరథం): దివ్యాంగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'ఇంద్ర ధనుస్సు'లో భాగంగా దివ్యాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనుంది. ఈ కార్యక్రమాన్ని మార్చి 18న సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభిస్తారని ఆర్టీసీ ఎండీ బుధవారం ప్రకటించారు. 40 శాతం, ఆ పైన వైకల్యం ఉన్న దివ్యాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అమలు చేస్తామన్నారు. దివ్యాంగుల సహాయకుడికి టికెట్ ఛార్జీలో 50 శాతం రాయితీ ఉంటుందని వివరించారు.

## 16న పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ


### ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



అమరావతి(చైతన్యరథం): అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమరావతిలో నిర్మిస్తున్న 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం మార్చి 16న పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దూండి రాకేష్ బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు.

# ఫ్యామిలీ కార్డు ప్రభుత్వ లక్ష్యం

- 26 అంశాలతో డేటాబేస్ రూపొందించాలి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి(చైతన్యరథం): ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(ఎఫ్‌బీఎంఎస్)పై ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో బుధవారం సమీక్షించారు. ఫ్యామిలీ ఐడీ, ఆధార్ నెంబర్, రైస్ కార్డ్ ఐడీ, విద్యార్హతలు, వృత్తి, మొబైల్ నెంబర్, చిరునామా, వ్యవసాయ భూమి, అర్బన్-రూరల్ ప్రాపర్టీ వంటి మొత్తం 26 అంశాలతో ఫ్యామిలీ డేటాబేస్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఎస్‌బీఎస్‌డబ్ల్యు, డిస్కమ్స్, ఎంఏయూ డీ, వెబ్‌ల్యాండ్, వాహన్, హెచ్ఆర్ఎంఎస్, సీబీడీటీల, పంచాయ తీరాజ్, మార్క్‌ఫెడ్ వంటి శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని ఇందులో పొందుపరచాలని సూచించారు. ఇప్పటికే 82 శాతం సమాచారం ఉందని, వచ్చే ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటా బేస్ సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు. అయితే ప్రభుత్వం లోని అన్ని శాఖల దగ్గర ఉన్న డేటాబేస్ సమీకృతం చేయాలని, అప్పుడు కచ్చితత్వం పెరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా అధికా రులు పనిచేయాలని స్పష్టం చేశారు.

# బీసీలను అభివృద్ధి చేసింది మేమే

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథ:): 'ఐదేళ్లలో వెనుకబడిన తరగతులకు జగన్ చేసింది శూన్యం. బీసీలకు పునాదులు మేమే... వారిని అభివృద్ధి చేసింది కూడా మేమే' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం శాసనమండలిలో ప్రశ్నోత్తర సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. 2014-19లో వడ్డెర్లకు, రజకులకు, మత్స్యకారులతో పాటు ఇతర బీసీ కులాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. కూటమి ప్రభుత్వంలోనూ బీసీలకు పెద్దపీట వేస్తున్నామని, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. గతంలో ఆదరణ, ఆదరణ 2.0 పథకాలను ప్రారంభించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. త్వరలో ప్రారంభించబోయే ఆదరణ 3.0లో వడ్డెర్లకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. వడ్డెర్లకు మైనింగ్ లీజు కేటాయింపుల్లో 15 శాతం రిజర్వేషన్లు, సీనరేజీలో 50 శాతం మినహాయింపు ఇచ్చే ఆలోచన చేస్తున్నామని, వాటికి సంబంధించిన ఫైళ్లు ఆర్థిక శాఖ వద్ద ఉన్నాయని తెలిపారు. సముద్రంలో చేపల వేట నిషేధం కాలంలో మత్స్యకారులకు (పల్లెకారులు) ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.10వేల నుంచి రూ.20వేలకు పెంచిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇలా రాష్ట్రంలో ఉన్న 1.20 లక్షల మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. మత్స్యకారులు చేపల వేట సమయంలో ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.10లక్షల వరకూ బీమా చెల్లిస్తున్నామన్నారు. మత్స్యకారుల మర పడవలకు వినియోగించే లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నామన్నారు. మత్స్యకారుల పిల్లల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నామన్నారు. మత్స్య కారుల పడవలు మరమ్మతులకు రూ.30కోట్లు వెచ్చిస్తున్నామన్నారు.

### ఆదరణ 3.0లో రజకులకు వాషింగ్ మెషిన్లు

దేశంలో మొట్టమొదటిసారిగా 2014-19 మధ్య రజకుల ఆర్థికవృద్ధికి దోభీఘాట్లు ఘాట్లు నిర్మించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత తెలిపారు. రాబోయే ఆదరణ 3.0 పథకంలోనూ రజకులకు వాషింగ్ మిషన్లు, ఆధునిక పరికరాలు అందజేయబోతున్నామన్నారు. వడ్డెరలు, మత్స్యకారులు, రజకులు, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని... ఆయా కమిటీల నివేదికలు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ జాబితాలో కొత్త కులాలను చేర్చే అంశంపై తుది నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని, ఈ విషయం సభ్యులకు కూడా తెలుసని మంత్రి సవిత చెప్పారు.

# విద్యావిధానంలో ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్

- కలిసికట్టుగా అందరం ముందుకు సాగుదాం
- ఎమ్మెల్యేలూ పాఠశాలలను విజిట్ చేయాలి
- గత పాలనలో 117 జీవో తెచ్చి
- ప్రభుత్వ విద్యావ్యవస్థను కుప్పకూల్చారు
- 10 లక్షల మంది బడికి దూరమయ్యారు
- యూనివర్సిటీలను బంధుగణంతో నింపేశారు
- టీం 11 ఉండి ఉంటే సూటిగా ప్రశ్నించేవాడిని
- బాధ్యతగా తీసుకుని సంస్కరణలు తెస్తున్నాం
- స్కూల్ కిట్స్, చిక్కీ, గుడ్లలో రూ.1,000 కోట్లు ఆదా
- 90 రోజుల్లో చిక్కులు తొలగించి అధ్యాపక పోస్టుల భర్తీ
- శాసనసభలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
- స్కూల్, ఉన్నత విద్య, స్కిల్ బడ్జెట్‌కు ప్రతిపాదనలు



అమరావతి(చైతన్యరథం): విద్యారంగంలో తాము చేపట్టిన సంస్కరణల నేపథ్యంలో ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తామన్న నమ్మకం ఉంది. వచ్చే శాసనసభ సమావేశాల్లో విద్యాశాఖ రిపోర్టు కార్డును సభ ముందుంచుతాం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులందరం కలిసికట్టుగా పనిచేసి ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రపంచానికి చాటుదాం, పిల్లల భవిష్యత్తును అత్యుత్తమంగా తీర్చి దిద్దుదామని మంత్రి లోకేష్ పిలుపు నిచ్చారు. శాసన సభలో మంత్రి లోకేష్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు రూ.32,308.31కోట్లు, ఉన్నతవిద్యకు రూ.2,566.80 కోట్లు, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ శాఖకు రూ.1231.91కోట్లు, ఐటీ/ఎలక్ట్రానిక్స్‌కు రూ.536.28 కోట్ల బడ్జెట్ డిమాండ్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలు మనల్ని చూసి నేర్చు కునేలా ఆంధ్ర మోడల్ కోసం పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతిని ధులంతా కృషిచేద్దాం. ఇప్పటికే కొన్నిరాష్ట్రాలు ఏపీకి వచ్చి అధ్య యనం చేస్తున్నాయి. ఏపీ విద్యావ్యవస్థలో సంస్కరణలు, వన్ క్లాస్ వన్ టీచర్ విధానాలను అధ్యయనం చేయాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇతర రాష్ట్రాలకు చెబుతున్నారు. ఇప్పటికే రెండు రాష్ట్రాల నుంచి ప్రతి నిధి బృందం రాష్ట్రంలో విజిట్‌చేశారు. మరికొందరు రాబోతున్నారు. ఇతర రాష్ట్రాలే కాదు, ఇతర దేశాలు కూడా ఏపీ విధానాలు చూసి అమలుచేసేలా తీర్చి దిద్దుతాం. విద్యాశాఖను ఒక బాధ్యతగా నేను నిర్వహి స్తున్నా. ఏ సమస్య తలెత్తినా వాట్సాప్ మెసేజ్ ద్వారా అభిప్రాయాలను సేకరిస్తున్నాం. కలిసికట్టుగా పనిచేసి బెస్ట్ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తీసుకొద్దాం. విద్యా వ్యవస్థలో ఆశించిన మార్పు కోసం కమిట్‌మెంట్, పట్టుదలతో మనమంతా పనిచేయాల్సి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి సొంతబిడ్డలా భావించి, అక్కడి సమస్యలపై స్పందించాలి. ప్రభుత్వ పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, గ్రంథాలయాల బలోపేతానికి పార్టీలకు అతీతంగా శాసనసభ్యులంద రం పని చేయాల్సి ఉంది. నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణంలో అందరూభాగస్వాములు కావాలి. తాము తీసుకునే నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకోవ డానికి ప్రజాప్రభుత్వం సిద్ధంగా ఉంది, ప్రజల నుంచి కూడా ట్విట్టర్, ఇన్‌స్టా, ఫేస్ బుక్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా అభిప్రాయాలను స్వీకరిస్తున్నాం.

## ప్రతివారం ఎమ్మెల్యేలు పాఠశాలలను విజిట్ చేయండి

ప్రతి శాసనసభ్యుడు మండలానికి రెండు పాఠశాలలను దత్తత తీసుకొని అక్కడ ఎన్‌రోల్‌మెంట్ రెట్టింపు చేయండి. ప్రతి నియో జకవర్గంలో ఒక్క పాఠశాలనైనా వెయ్యి మంది విద్యార్థులుండేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత సభ్యులందరిపై ఉంది. అందరం కలిసిక ట్టుగా విద్యావ్యవస్థను అభివృద్ధి చేయాలి. ఇది కేవలం ఒక్క మంత్రి వల్లనో, సెక్రటరీ వల్లనో సాధ్యం కాదు. అందరూ భాగస్వా ములు కావాలి. ప్రతివారం ఒక ప్రభుత్వ పాఠశాలను విజిట్ చేసి ఇన్ ఫ్రా, అటెండెన్స్, ఇతర అంశాలపై మాకు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలి. దీనిని ఫాం రూపంలో మాకు అందజేస్తే ఆయా పాఠశాలల్లో ఉన్న లోపాలను సరిదిద్ది ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రజా ప్రభుత్వంలో నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాలని నిర్ణయించుకున్నప్పుడు చాలా మంది మిత్రులు నాకు ఫోన్ చేసి ఈ శాఖ నీకు అవసరమా.. ఇండస్ట్రీస్, పవర్ లేదా ఎనర్జీ శాఖలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. అనేక సంఘాలు, మధ్యాహ్న భోజనం, ఫీజు రీయింబ ర్స్‌మెంట్ వంటి ఎన్నో సమస్యలు ఉంటాయని చెప్పారు. అందుకే ఈ శాఖను కోరి తీసుకుంటున్నానని చెప్పా. విద్యాశాఖలో సమస్య లు పరిష్కరించాల్సిన బాధ్యత మాపై ఉంది. పిల్లల భవిష్యత్తు విద్యాశాఖతో ముడిపడి ఉంది. ఇప్పుడు మనం తెచ్చే సంస్కరణలు రాబోయే దశాబ్దాలకు పనికొస్తాయనే లక్ష్యంతో నేను విద్యాశాఖను తీసుకున్నా.

## డ్రాప్ బాక్సును దుర్వినియోగం చేశారు

యువగళం పాదయాత్ర నాలో ఎంతో మార్పు తెచ్చింది. ప్రజ లకు దగ్గర చేసింది, ప్రజల సమస్యలు అర్థం చేసుకునే అవకాశం కల్పించింది. 2019-24 నడుమ అన్నిరంగాల్లో మాదిరి విద్యా శాఖలో కూడా విధ్వంసం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. ప్రభుత్వ లేదా ప్రైవేటు పాఠశాలల్లో చదివే పిల్లల ట్రాన్సిట్ పిరి యడ్‌ను తెలుసుకునేందుకు ఉద్దేశించిన డ్రాప్‌బాక్స్‌ను దుర్వినియో గం చేశారు. సుమారు 3 లక్షల మంది పిల్లలను డ్రాప్ బాక్స్‌లో పెట్టారు. మధ్యాహ్న భోజనం, స్టూడెంట్ కిట్స్‌కు సంబంధించి వారికి కావాల్సిన అన్ని ఎన్ టైటిల్‌మెంట్స్ డ్రా చేశారు. నెంబర్లు మేనేజ్ చేయడానికి గత పాలకులు ఎలా వ్యవహరించారో దీనిని బట్టి స్పష్టమవుతోంది. సంస్కరణలు తీసుకువచ్చినపుడు ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు స్టేక్ హోల్డర్లందరితో మాట్లాడా ల్సి ఉంది. ప్రజాప్రతినిధులతో కూడా చర్చించి ఒక నిర్ణయం తీసుకోవాలి. గత ప్రభుత్వంలో ఏకపక్షంగా జీవో 117 తీసుకు వచ్చారు. ఆనాడు ఉపాధ్యాయులు నన్ను కలిసి దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలు తీవ్రంగా నష్టపోతాయి, వ్యవస్థ కుప్పకూలుతుందని చెప్పారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంఘాలంద రితో చర్చించి జీవో 117 రద్దుచేస్తానని ఇచ్చిన హామీ మేరకు జీవో 117 రద్దుచేసి ప్రత్యామ్నాయం తేవడం జరిగింది. జీవో 117 ద్వారా సింగిల్ టీచర్ పాఠశాలలు 12,512కు పెరిగా యి. దీనివల్ల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు (లెర్నింగ్ అవుట్ కమ్స్) దారుణంగా దెబ్బతిన్నాయి. 5వ తరగతి పిల్లలు గ్రేడ్ -2 తెలుగును 2018లో 57 శాతం అర్థం చేసుకోగలిగితే, గత ప్రభుత్వంలో 37 శాతానికి పడిపోయింది. 8వ తరగతి పిల్లలు సెకండ్ గ్రేడ్ తెలుగును చదవగలుగుతున్నారా అని పరిశీలించి నప్పుడు 2018లో 78 శాతం ఉంటే, గత ప్రభుత్వంలో 53 శాతానికి పడిపోయింది. నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వేలో 3వ తరగతి లాంగ్వేజ్‌లో ఫస్ట్ ర్యాంకు నుంచి 27వ ర్యాంకుకు పడిపోయాం. 5వ తరగతి మ్యాథ్స్‌లో 5వ ర్యాంకు నుంచి 21వ ర్యాంకుకు పడిపోయాం. క్లాస్-7 సైన్స్‌లో 8వ ర్యాంకు నుంచి 32వ ర్యాంకుకు పడిపోయాం.

## టీచర్లను మందుషాపుల వద్ద కాపలాపెట్టారు

గతంలో ఉపాధ్యాయులను వారు ఎలా అవమానించారో మనందరం చూశాం. టీచర్లను వైన్ షాపుల ముందు కాపలా పెట్టారు. గత ఐదేళ్లలో ఒక్క పోస్టు కూడా భర్తీచేయలేదు. స్కూళ్లలో మౌలిక సదుపాయాల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. మేం వచ్చాక ప్రభుత్వ స్కూళ్లకు స్టార్ రేటింగ్ తెచ్చాం. వన్ స్టార్‌లో 1725, 2 స్టార్‌లో 16,199 పాఠశాలలు ఉన్నాయి. వీటిని అప్‌గ్రేడ్ చేయడానికి సుమారు రూ.7,800 కోట్లు అవసరం. ఈ సంవత్సరంలో రూ.1,200 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగింది. పిల్లలకు ఇచ్చే బెల్టు, బ్యాగుపై మాజీ ముఖ్యమంత్రి పేర్లు వేసుకున్నారు. టెక్స్ట్ బుక్‌లో ముఖ్యమంత్రి, మంత్రి, ఉన్నతాధికారుల మెసేజ్ లు ముద్రించారు. వాటి వల్లే సుమారు ఏటా ప్రభుత్వానికి సుమారు రూ.10 కోట్ల నష్టం కలిగింది. వాటన్నింటినీ మేం వచ్చాక తొలగించడం జరిగింది. జీవో 117కి ప్రత్యామ్నాయం తీసుకొచ్చాం. గతంలో వన్ క్లాస్ వన్ టీచర్ పాఠశాలలు 3 శాతం ఉంటే, వాటిని ఇప్పుడు 33 శాతానికి తీసుకువచ్చాం. 9,600 ప్రాథమిక పాఠశాలలను వన్‌క్లాస్ వన్‌టీచర్ విధానం లోకి తెచ్చాం. ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా చేయా లనే ఉద్దేశంతో టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ తీసుకువచ్చాం. 200 కేసులు వేసినా మెగా డీఎస్సీని కేవలం 150 రోజుల్లో విజయ వంతంగా నిర్వహించి 16 వేల పోస్టులు భర్తీచేశాం. త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తున్నాం. అందులో కూడా టీచర్ పోస్టు లు ఉంటాయి. గతంలో టీచర్లకు ప్రమోషన్ రావాలంటే ఇబ్బం ది ఉండేది. ఇప్పుడు సీనియారిటీ లిస్టు ఖరారు చేశాం. ఆటోమే టిక్‌గా టీచర్లకు ప్రమోషన్లు ఇస్తున్నాం.

## లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై ప్రత్యేక దృష్టి

అభ్యసన ఫలితాలపై (లెర్నింగ్ అవుట్ కమ్స్) ప్రధానంగా దృష్టిసారించాం. ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ)పై ఎక్కువ శ్రద్ధ పెడుతు న్నాం. నూరుశాతం అక్షరా స్యత సాధించేందుకు ఒక ప్రాజెక్టును తీసుకువచ్చాం. రాబోయే మూడేళ్లలో ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తాం. పాఠశాలల్లో పిల్లలందరినీ ప్యాసివ్ లెర్నింగ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్‌కు మార్చేం దుకు క్లిక్కర్ టెక్నాలజీ తీసుకువస్తున్నాం. పాఠశాలల్లో ఉపాధ్యాయుడు పాఠం చెప్పిన తర్వాత గేమిఫికేషన్ ద్వారా విద్యార్థుల నుంచి సమాధానం రాబట్టే టెక్నాల జీ ఇది. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని, ప్రతిరోజూ సాయంత్రంవారి తల్లిదండ్రుల ఫోన్‌కి సమాచారం చేరవేస్తాం. రాష్ట్రంలోని 300 పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని ప్రారంభించాం. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని 46 వేల పాఠశాలల్లో దీనిని అమలుచేస్తాం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలను అనుసంధానం చేస్తూ లీప్ యాప్ తీసుకు వచ్చాం. పిల్లలు గైర్హాజరైతే గంటలో తల్లిదండ్రులకు మెసేజ్ వెళ్లే విధంగా ఈ యాప్ తయారు చేశాం. ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించాం. టాప్ పెర్ఫార్మెన్స్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు జిల్లా యూనిట్‌గా తీసుకొని షైనింగ్ స్టార్స్ పేరిట అవార్డు లు ఇస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను ప్రోత్స హించడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. ఆస్పైరింగ్ స్టార్స్ కార్యక్రమాన్ని కూడా త్వరలో చేపడతాం.

## రూ.1,000 కోట్లు ఆదా చేస్తున్నాం

ఆటిజం పిల్లల కోసం భారతదేశంలో ఏ రాష్ట్రానికి లేని విధంగా ఏపీకి కేంద్రం 125 భవిత సెంటర్లు కేటాయించింది. వీటి ఏర్పాటుపై ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ నేతృత్వంలో ఒక కమిటీ వేశాం. వారే ఫీల్డ్‌కి వెళ్లి కంటెంట్ డిజైన్ చేస్తున్నారు. ప్రజాప్రభుత్వం 5 ఏళ్లలో స్కూల్ కిట్స్, చిక్కీ, గుడ్ల సరఫరాలో సుమారు రూ.1,000 కోట్లు ప్రభుత్వ ఖజానాకు ఆదా చేయబోతున్నాం. స్కూలు కిట్స్‌లో రూ.300 కోట్లు, చిక్కీలో రూ.240 కోట్లు, గుడ్ల సరఫరాలో రూ.144 కోట్లు ఆదా చేస్తు న్నాం. మధ్యాహ్న భోజనం, స్కూల్ కిట్లకు ఆదర్శనీయుల పేర్లు పెడుతున్నాం. స్కూలు కిట్లకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు, మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ గారి పేరు పెట్టాం. స్పీకర్ అయ్యన్న పాత్రుడి గారితో పోరాడి స్టూడెంట్స్ మాక్ అసెం బ్లీ నిర్వహించడం జరిగింది. దీనిని ప్రతిసంవత్సరం నిర్వహించా లని ప్రభుత్వం భావిస్తోంది. కేవలం హక్కులే కాదు, బాధ్యతలు కూడా తెలుసుకోవాలన్న ఉద్దేశంతో విద్యార్థులకు బాల భారత రాజ్యాంగం పుస్తకాలను అందించాం. రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువ ల సలహాదారు చాగంటి కోటేశ్వరరావుని సభాముఖంగా అభినం దిస్తున్నాం. చాగంటి కనీసం ఫోన్ కూడా తీసుకోకుండా పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించడం బాధ్యతగా ఆ పదవిని స్వీకరిం చారు. ఆయన రూపొందించిన పుస్తకాలను ప్రింట్ చేసి పిల్లలకు అందించాం. తల్లికి చెప్పలేని ఏ నిర్ణయం తీసుకోకూడదని చాగం టి చెప్పిన మాట నా మనసును హత్తుకుంది.

## సభ్యులందరిపైనా సమాజంలో మార్పు బాధ్యత

సమాజంలో మార్పు తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. డ్రగ్స్ వద్దు బ్రో, సెల్ఫ్ డిఫెన్స్, యోగా క్లాసులు, ఎక్స్ పోజర్ విజిట్స్, సైన్స్ ఫెయిర్‌లు నిర్వహిస్తున్నాం. పాఠశాలల్లో

### అనాలోచిత చర్యలతో అధఃపాతాళానికి..

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినప్పుడు భారతదేశంలోనే అతితక్కువ అక్షరాస్యత శాతం కలిగిన రాష్ట్రం ఆంధ్రపదేశ్ అని చెప్పారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు అడల్ట్ లిటరసీపై న, డ్రాప్ అవుట్స్ పెరిగిపోయి బీహార్ కన్నా తక్కువ లిటరసీకి పడిపోయాం. మూడేళ్లలో ఏపీని లిటరసీలో టాప్-5కి తీసుకు వచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చాను. మాజీ ముఖ్యమంత్రి  ఎప్పుడు ప్రెస్ మీట్ పెట్టినా సీబీఎస్ఈ, టోఫెల్, ఐబీ అంటా రు. ఉపాధ్యాయులకు స్కిల్ అప్‌గ్రేడేషన్, ట్రైనింగ్, కావాల్సిన ల్యాబ్స్ లేకుండా వెయ్యి ప్రభుత్వ పాఠశాలలను వారి హయాం లో సీబీఎస్ఈకి మార్చేశారు. విద్యార్థి జీవితంలో పదోతరగతి చాలా కీలకమైంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాక్ ఎగ్జామ్ పెడితే అత్యధిక విద్యార్థులు ఫెయిలయ్యారు. టోఫెల్‌పై రూ.58.84 కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ఎగ్జామ్ కూడా నిర్వహించలేదు. ఐబీ పాఠశాలల రిపోర్టు కోసం రూ.5 కోట్లు ఖర్చుపెట్టారు. ఒక్క పాఠశాలను కూడా ఇందుకు సిద్ధం చేయ లేదు. కేవలం ప్రకటనలు చేసి తప్పించుకుని ఇప్పుడు ఆరోపణ లు చేస్తున్నారు. నిజంగా టీమ్ -11 ఈరోజు ఇక్కడ ఉంటే ఈ అంశాలపై వారిని సూటిగా ప్రశ్నించేవాడినని వ్యాఖ్యానించారు.

- (మిగతా వివరాలు 5లో)

## వర్సిటీల్లో అధ్యాపక పోస్టులు

# మూడు నెలల్లో భర్తీ చేస్తాం

- న్యాయపరమైన కేసుల పరిష్కారానికి చర్యలు
- నూతన నోటిఫికేషన్‌కు ప్రభుత్వం నిర్ణయం
- మండలిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వచ్చే మూడు నెలల్లో యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల సంఖ్య, ఆయా ఖాళీలను ఎప్పటిలోగా పూర్తిచేస్తారని శాసనమం డలిలో సభ్యుడు బొర్రా గోపిమూర్తి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో 3,371 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్నత న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించి 3 నెలల్లో అవసరమున్న ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటాం. ఖాళీల భర్తీకి 2018, 2023 లో నోటిఫికేషన్ ఇచ్చారు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ పాటించకపోవడంతో 2023 నోటిఫికేషన్‌ను కోర్టు తప్పుబట్టింది. దీంతో సదరు ప్రక్రియ నిలిచిపోయింది. ఇప్పటికే మేం ఏఏజీతో మూడుసార్లు సమావేశం కావడం జరిగింది. పూర్తిస్థాయిలో చర్చిం చాం. నూతన నోటిఫికేషన్ ఇవ్వాలని మేం నిర్ణయం తీసుకున్నాం. యుద్ధప్రాతిపదికన పెండింగ్ పోస్టులను వచ్చే మూడు నెలల్లో భర్తీ చేయాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. గత ప్రభుత్వంలో రాజకీయ కోణంలో కొన్ని అపాయింట్ మెంట్లు జరిగాయి. దీనివల్ల యూనివర్సిటీల్లో ఎంతమంది సిబ్బంది అవసరం, ఎవరు ఏ పనిచేస్తున్నారో మ్యాన్ పవర్ ఆడిట్ చేయాల్సిన అవసరం ఉంది. ఆడిట్ పూర్తి అయిన తర్వాత స్పష్టత వస్తుంది. కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెయిటేజ్ విషయంలో లీగల్ ఒపీనియన్ తీసుకుం టున్నాం. చేయాలనే తపన మాకు ఉంది. లీగల్‌గా ఇబ్బంది పడ కూడదు. చరిత్రలో ఎక్కడా జరగని విధంగా 150 రోజుల్లో డీఎస్సీ పూర్తిచేశాం. 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం. దానికి కారణం గత నోటిఫికేషన్లలో తప్పులు సరిదిద్దడమే. కమిటీ వేసి కచ్చితంగా అమలుచేశాం. ఇంకా మెరుగుపర్చుకోవాల్సిన అవస రం ఉంది. కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో కూడా ప్రభుత్వం సుముఖంగా ఉంది. వయస్సు విషయానికి వస్తే ఇప్పటికే జీవోఎం ఏర్పాటు చేయడం జరిగింది. చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం ఉంది. ఉన్నత విద్యలో పలు సంస్కరణలు తీసుకువచ్చాం. కమిషనరేట్లను కూడా బలోపేతం చేస్తాం. ఆ బిల్లు కూడా వస్తుంది. అన్ని సమస్యలపై నేను వ్యక్తిగతంగా సమీక్షిస్తున్నాను. నియామకాలను చాలా సీరియ స్‌గా తీసుకుంటున్నాం. తప్పనిసరిగా యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. వచ్చే మూడు నెలల్లో న్యాయ సమస్యలను పరిష్కరించి నోటిఫికేషన్‌పై ముందుకు వెళతామని తెలిపారు.

## వారిని దేవుడు వదిలిపెట్టడు

- లడ్డూ కల్తీ జరిగిందని ఛార్జిషీట్‌లో స్పష్టం
- జరగలేదని చెప్పడానికి సిగ్గుండాలి
- మాకు దేవుడిపై అపారమైన నమ్మకం ఉంది
- జగన్‌రెడ్డి కనీసం డిక్లరేషన్‌పై సంతకం పెట్టడు
- మండలిలో వైసీపీ సభ్యులపై మంత్రి లోకేష్ నిప్పులు

అమరావతి (చైతన్యరథం): తిరుమల లడ్డూలో నెయ్యి కల్తీ అంశంపై మండలిలో వైసీపీ నేతల తీరుపై మంత్రి నారా లోకేష్ నిప్పులు చెరిగారు. కల్తీ లడ్డూ విషయంలో వారిని ఆ దేవుడు వదిలిపెట్టడని ధ్వజమెత్తారు. దేవుడంటే మా కుటుంబానికి అపారమైన గౌరవం ఉంది..గత పదేళ్లుగా దేవాన్ష్ పుట్టినరోజున తిరుమలలో అన్నదానం చేస్తున్నాం..అలాంటి మాపై ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. నెయ్యి కల్తీ అంశంపై శాసనమండలిలో చర్చ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు హెరిటేజ్ డెయిరీపై ఆరోపణలు చేశారు. వైసీపీ సభ్యుల ఆరోపణలపై లోకేష్ తీవ్రంగా స్పందించారు. ఆరోపణలు చేయాలంటే ఆధారాలతో సభకు రావాలి.. టెండర్‌లో ఎల్-3 వస్తే రాదు.. ఎల్-1 వారికి మాత్రమే వస్తుంది. కామన్ సెన్స్ ఉండాలి. లడ్డూలో కల్తీ అంశం తప్ప వైసీపీ సభ్యులు అన్నీ మాట్లాడతారు. సీబీఐ ఇచ్చిన రిపోర్ట్‌లో కల్తీ జరిగిందని చాలా స్పష్టంగా చెప్పింది. వైవీ సుబ్బారెడ్డి కల్తీ జరిగిందని స్వయంగా ఒప్పుకున్నారు. ఇప్పుడు నెయ్యి మార్కెట్ ధర పెరిగింది. కల్తీ చేసి రూ.300కి నెయ్యి సప్లై చేయమంటారా? వైసీపీ కల్తీ చేసినట్లు చేయమంటారా? అని ప్రశ్నించారు. మార్కెట్ ప్రైస్ ఎంతుందో ఈ రోజు గూగుల్‌లో చెక్ చేసుకోవచ్చు. కావాలని ఆరోపణలు చేస్తున్నా రు. దేవుడంటే మా కుటుంబానికి అపారమైన గౌరవం. మాకు రైట్ ఉన్నా తిరుమలలో ఏనాడూ ముఖద్వారం నుంచి వెళ్లలేదు.. క్యూ కాంప్లెక్స్ నుంచే వెళ్లాం. మీ నాయకుడు జగన్‌రెడ్డి డిక్లరేషన్‌పై కనీసం సంతకం కూడా పెట్టలేదు.. మీరా మాట్లాడేది అంటూ నిలదీ శారు. కల్తీ జరగలేదని చెప్పడానికి సిగ్గుండాలి.. దేవుడు మిమ్మల్ని వదిలిపెట్టడని మండిపడ్డారు.

# విద్యావిధానంలో ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్

(4వ పేజీ తరువాయి)

మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యాన్ని ప్రభుత్వం అందజేస్తోంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తు న్నాం. మెగా పేరెంట్-టీచర్ మీటింగ్స్ నిర్వహించి తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నాం. ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేం దుకు వారానికోసారి ఉపాధ్యాయ సంఘాలతో కమిషనర్ సమావేశం నిర్వహించేలా చర్యలుచేపట్టాం. బాగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఈ ఏప్రిల్‌లో సింగపూర్, ఫిన్‌ల్యాండ్‌కు పంపిస్తున్నాం.అక్కడ ఉత్తమ విధా నాలను తెలుసుకుని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠ శాలల్లో అమలుచేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. పాఠశాలల్లో మౌలికసదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఏప్రిల్ నుంచి వేగంగా పనులు నిర్వ హిస్తాం. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు జెడ్పీ హైస్కూలును ఇంటర్నేషనల్ స్కూలుగా తీర్చిదిద్దుతు న్నాం.టీచర్ ట్రైనింగ్‌ప్రోగ్రామ్ పెట్టికరిక్యులమ్ కూడా మెరు గుపరుస్తున్నాం. గౌరవసభ్యులంతా ఆ స్కూలుని సందర్శించాలి. చినకాకానిలో తొలి ఆటిజం సెంటర్‌ను ప్రారంభించాం.మంగళగిరిలో లోకల్ ఫండ్ మొబిలైజేషన్ ద్వారా మోడల్ పబ్లిక్ లైబ్రరీగా తీర్చిదిద్దాం.

### ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు తెచ్చాం

రాష్ట్రంలో 2019-24నడుమ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 9శాతం విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానిని కూడా సరిచేశాం.పాస్ పర్సంటేజి 2019లో 42శాతం ఉండగా 30శాతానికి పడిపోయింది. సెకండియర్ పాస్ పర్సంటేజి 58 నుంచి 39 శాతానికి తగ్గిపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు గతంలో టెక్స్ట్ బుక్స్ ఇవ్వలేదు. మధ్యాహ్నం భోజనం ఆపేశారు.స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ మెటీరియల్ ఇచ్చే కార్యక్రమాలను రద్దుచేశారు. హైస్కూల్ ప్లస్ పేరుతో 504 స్కూళ్లు అప్ గ్రేడ్ చేశారు కానీ, అక్కడ అవసరమైన మెటీరియల్, ల్యాబ్స్, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్‌ను నియమించలేదు.దీనివల్ల ఇంటర్మీడియట్‌లో ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రజాప్రభుత్వం వచ్చాక మధ్యాహ్న భోజన పథకానికి రూ.115 కోట్లు, స్కూల్ కిట్స్‌కు రూ.32 కోట్లు కేటాయించాం. ప్రభుత్వ జూనియర్ కళాశాలల వర్కింగ్ అవర్స్ 9 నుంచి 5గంటల వరకు పనిచేసేలా చర్యలు తీసుకున్నాం. అందరితో మాట్లాడి దశాబ్దం తర్వాత కరిక్యులమ్ కూడా రివైజ్ చేశాం. రెగ్యులర్‌గా ఇంటర్నల్ ఎగ్జామ్స్, మోడల్ క్వెచ్చన్ పేపర్స్‌పై ప్రాక్టీస్ చేయిస్తున్నాం. కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కోచింగ్ స్టడీ మెటీరియల్ కూడా పిల్లలకు అందజేస్తున్నాం. దివ్యాంగ విద్యార్థులు 5 సబ్జెక్టుల పరీక్షలు రాస్తే, 6వ సబ్జెక్టుకు యావరేజి మార్కులు అందించేలా చర్యలు తీసుకున్నాం. గత ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడం వల్ల జేఈఈ, నీట్ వంటి పరీక్షల్లో పోటీపడే పరిస్థితి లేకపోయింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6వ సబ్జెక్టుపై ప్రత్యేక జీవో తెచ్చి, చట్ట బద్ధత కల్పించాం. దీనివల్ల 91 మంది దివ్యాంగ పిల్లలు ఐఐటీ, ఎన్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించారు. ఈ విష యంలో ఒక్క ఫోన్ మెసేజ్‌తో స్పందించి జఠిల సమస్యకు పరిష్కారం చూపడం మా చిత్తశుద్ధికి నిదర్శనం.

### బంధుగణంతో వర్సిటీలను భ్రష్టుపట్టించారు

ఉన్నత విద్యకు వచ్చేసరికి గతంలో వైస్ ఛాన్సలర్లను రాజకీయ కోణంతో నియమించారు. ఏయూ వీసీగా నియమించిన ప్రసాదరె డ్డి మాజీ ముఖ్యమంత్రి విశాఖ వచ్చినపుడల్లా విద్యార్థులను రోడ్లపై నిలబెట్టి చప్పట్లు కొట్టించారు. యూనివర్సిటీలో ఏకంగా వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేశారు. అధ్యాపక పోస్టుల భర్తీ, మౌలిక సదుపాయాలు, ల్యాబ్‌ల ఏర్పాటును గాలికొదిలేశారు. అస్మదీయులకు అక్రమంగా ప్రమోషన్లు ఇచ్చారు. ఎలాంటి అర్హత లేకపోయినా గత సీఎం బంధువు సుందరవల్లిని ఎస్వీయూ రెక్టార్‌గా నియమిం చారు. ఆమెనే మళ్లీ విక్రమ సింహపురి యూనివర్సిటీకి వీసీగా నియమించారు. కనీసం పదేళ్లు ప్రొఫెసర్‌గా ఉండాలన్న నిబంధ నను పట్టించుకోకుండా శ్రీకాంత్‌రెడ్డిని ఎస్వీయూ వీసీగా నియ మించారు. మరో బంధువు రామకృష్ణారెడ్డిని ఎస్కేడీ యూనివర్సిటీ వీసీగా నియమించారు. మాజీ ముఖ్యమంత్రి బామ్మర్ది సురేంద్రనా థ్‌రెడ్డిని ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా నియమించారు. ఏఎన్‌యూ వీసీ రాజశేఖర్ యూనివర్సిటీలో రాజశేఖర్‌రెడ్డి విగ్ర హం పెట్టారు. మాజీ ముఖ్యమంత్రి పుట్టిన రోజుకు వర్సిటీలో ఫ్లెక్సీలు పెట్టారు. రాజకీయ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఇవి వైస్ ఛాన్సలర్లు చేయాల్సిన పనులేనా? కుటుంబసభ్యులు, బంధు గణాన్ని వీసీలుగా నియమిస్తే ఫలితాలు ఎలా వస్తాయి? అని ప్రశ్నించారు.

### రూ.4 వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిపోయారు

గత ఐదేళ్లలో ఎక్కడా ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ జరగలేదు. రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి వెళ్లిపోయారు. వీటన్నింటినీ ప్రక్షాళన చేస్తున్నాం. 90 రోజుల్లో న్యాయపరమైన చిక్కులు తొలగించి ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిభ ఆధారంగా వైస్ ఛాన్సలర్లను నియమించాం. హయ్యర్ ఎడ్యుకేష న్, స్కిల్ డెవలప్‌మెంట్ కమిషనరేట్లను రీ స్ట్రక్చర్ చేసి బాధ్యతలు అప్పగించాం. ఐఎస్‌బీ, న్యాయవిద్య వంటి ప్రతిష్టాత్మక సంస్థలను తీసుకువచ్చేందుకు ప్రైవేటు విశ్వవిద్యాలయాల యాక్ట్‌లో సవరణలు తెచ్చాం. గవర్నర్ నేతృత్వంలో వైస్ ఛాన్సలర్ల సమావేశం నిర్వహించి ప్రతి యూనివర్సిటీకి పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఇచ్చాం. వారికి ఇచ్చిన లక్ష్యాలను అధిగమించేలా ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నాం. పాలిటెక్నిక్‌లను బలోపేతం చేస్తున్నాం. ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీలను జోడించి కొత్త కరిక్యులమ్ రూపొందించాం.

### స్కిల్ సిబ్బందితో సొంత పనులు చేయించుకున్నారు

స్కిల్ డెవలప్‌మెంట్ ఉద్యోగులను పార్టీ సోషల్ మీడియా కోసం, గత ప్రభుత్వ పెద్దల ఇళ్లలో పనిచేసేందుకు వాడుకున్నారని మా వద్ద సమాచారం ఉంది. ఇందుకు సంబంధించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజాప్రభుత్వం వచ్చాక స్కిల్ డెవలప్‌మెంట్ విభాగాన్ని ప్రక్షాళన చేశాం. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఒకవైపున ప్రైవేటు పారిశ్రామిక పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొస్తున్నాం. ఈ నెలాఖరుకు నైపుణ్యం పోర్టల్ ప్రారంభించబోతున్నాం. ఇందులో ఏఐ టూల్ ద్వారా యువత స్కిల్ ఎసెస్ మెంట్ చేస్తాం. ప్రతి నియోజకవర్గంలో మూడునెలలకోసారి జాబ్‌మేళా నిర్వహిస్తున్నాం. ఇప్పటివరకు 1,587 జాబ్ మేళాలను నిర్వహించి లక్ష మందికి పైగా యువతకు ఉద్యోగాలు కల్పించాం. జాబ్‌మేళాలను మరింత బలోపేతం చేస్తాం. మరోవైపు ఫారిన్ ప్లేస్‌మెంట్స్‌పై దృష్టిసారించాం. హెల్త్ కేర్ వర్కర్స్, టీచర్లకు విదేశాల్లో ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఓంక్యాప్ ద్వారా జర్మనీ, జపనీస్ లాంగ్వేజ్‌లో శిక్షణ ఇస్తున్నాం. క్వాంటమ్ కంప్యూటింగ్‌లో 50 వేల మంది విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నాం. విద్యారంగంలో గతంలో జరిగిన విధ్వంసం - ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో చేపట్టిన సంస్కరణలు- భవిష్యత్ కార్యాచరణపై ప్రత్యేక పుస్తకాన్ని ముద్రించి శాసనసభ్యులదరికీ అందిస్తున్నాం. ఇందులో పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య, ఐటీఐ, పాలిటెక్నిక్, పబ్లిక్ లైబ్రరీస్, స్కిల్ డెవలప్‌మెంట్, తెలుగు అకాడమీలలో ఏం చేయబోతున్నామో స్పష్టంగా పొందుపర్చాం.

### లైబ్రరీల బలోపేతానికి ప్రత్యేక చర్యలు

పుస్తక పఠనం వల్ల క్రియేటివిటీ పెరుగుతుంది. ప్రభుత్వ లైబ్రరీలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం. మంగళ గిరిలో మోడల్ లైబ్రరీ ఏర్పాటు చేశాం. ప్రతి నియోజకవర్గం, మండల స్థాయిలో లైబ్రరీలను అభివృద్ధి చేద్దాం. లైబ్రరీల్లో కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు అవసరమైన పుస్తకాలను ప్రభుత్వమే సమకూరుస్తుంది. అమరావతిలో ప్రపంచస్థాయి సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి ఒక కాంపిటీషన్ నిర్వహించి డిజైన్ ఫైనలైజ్ చేశాం. ఇందుకోసం శోభా రియాలిటీ అనే సంస్థ రూ.100 కోట్లు విరాళంగా ప్రకటించారు. వారికి ఏపీలో ఎలాంటి ప్రాజెక్టులు లేవు. కేవలం ముఖ్యమంత్రిపై ఉన్న గౌరవంతో వారు ఇందుకోసం ముందుకొచ్చారు. సభ తరపున వారికి అభినందనలు తెలియజేస్తున్నాం. పరిశ్రమల మంత్రి భరత్ ఇందుకోసం ప్రత్యేక శ్రద్ధచూపారు. లైబ్రరీలకు గతంలో మున్సిపల్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల నుంచి రావాల్సిన బకాయిలను రాబట్టి బలోపేతానికి చర్యలు చేపడుతున్నాం. లైబ్రరీ సెస్సును గ్రంథాలయాల అభివృద్ధికే ఖర్చుచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. ఒక ప్రత్యేక యాప్ ద్వారా ఏ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయో తెలుసుకునే విధానం తెస్తామని చెప్పారు.

# ఐటీ గ్లోబల్ మ్యాప్‌లో విశాఖపట్నం

- 5 లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం
- మంత్రులందరం బాధ్యతగా పనిచేస్తున్నాం
- 99 పైసలకే భూమిపై టీమ్ 11 రాద్ధాంతం
- గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్, ఆసిప్
- అవన్నీ అడ్రస్ లేని కంపెనీలా?
- లిఫ్ట్ పాలసీతో పెద్దఎత్తున పెట్టుబడులు
- శాసనసభలో మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): ఐటీ రంగంలో విశాఖపట్నాన్ని గ్లోబల్ మ్యాప్‌లో పెట్టబోతున్నాం. ఐదేళ్లలో ఒక్క ఐటీ రంగం లోనే విశాఖ కేంద్రంగా 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ముఖ్యమంత్రి నాకు లక్ష్యాన్ని నిర్దేశించారు. దీనిని ఒక బాధ్యత గా చేపట్టి మంత్రులందరం కలిసికట్టుగా పనిచేస్తూ విశాఖ పట్నాన్ని ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొ న్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ బడ్జెట్ డిమాండ్స్‌పై అసెంబ్లీలో లోకేష్ ప్రసంగించారు. హైదరా బాద్, బెంగళూరుల్లో ఐటీ అభివృద్ధికి 30 ఏళ్లు పట్టింది..దానిని ఆంధ్రప్రదేశ్‌లో పదేళ్లలో చేసి చూపిస్తాం. ప్రజాప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక పెద్దఎత్తున ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఒక్క ఐటీ/ఎలక్ట్రానిక్స్ రంగాల్లో రూ.1.50 లక్షల కోట్ల విలువైన 52 ఒప్పందాలు కుదుర్చుకున్నాం. వీటి ద్వారా 2.3 లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.క్వాంటంలో కూడా పెద్దఎత్తున ఒప్పందాలు కుదుర్చుకున్నాం. పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి, ఇందుకు సభ్యులందరి సహకారం అవసరం. టీమ్ -11కి కూడా ఆఫర్ ఇస్తున్నా. మీకు తెలిసిన కంపెనీలు ఉన్నా చెప్పండి.. కలిసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం. రాజకీయాలు రాష్ట్రం లోపల చేద్దాం. బయటకు వెళ్లినప్పుడు కలిసికట్టుగా రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడదాం. సభ్యులకు తెలిసిన ఐటీ కంపెనీలు ఉంటే వివరాలు మాకు పెట్టండి. పర్సనల్‌గా ఫాలో అప్ చేసి గ్రౌండ్ చేసేందుకు కృషిచేస్తాం.

## వైసీపీ విధ్వంస పాలనకు అదొక ఉదాహరణ

గత ప్రభుత్వం రెన్యువబుల్ ఎనర్జీ పరిశ్రమలపైన, ఐట/ ఎలక్ట్రానిక్స్ సంస్థలపై ఒక యుద్ధమే చేసింది. వారి చర్యల వల్ల రాష్ట్ర యువత తీవ్రంగా నష్ట పోయింది. 2014-19 నడుమ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫైనాన్సియల్ సర్వీసెస్‌లో వరల్డ్ బెస్ట్ అయిన ఒక ఫార్చ్యూన్- 500 కంపెనీతో మాట్లాడి ఒప్పించ డంతో ఆ కంపెనీ సీఈవో వచ్చి విశాఖలో కార్యాలయం ప్రారంభించారు.ఆతర్వాత చంద్రబాబుపై కక్షతో ప్రభుత్వానికి డబ్బులిచ్చి భూకేటాయింపులు చేసుకున్నారని ఆ కంపెనీపై పార్లమెంటులో వైసీపీ నాయకులు ఆరోపణలు చేశారు. వారి ఆరోపణల వల్ల ఆ గ్లోబల్ కంపెనీ సీఈవో.. చైర్మన్ అయ్యే ప్రక్రియ ఆరునెలలు ఆలస్యమైంది. వైసీపీ విధ్వంస పాలనకు ఇదొక ఉదాహరణ మాత్రమే. భారీ పరిశ్రమలు, ఎనర్జీ శాఖల్లో ఇలాంటివి మరెన్నో జరిగాయి. ఆనాటి ప్రభుత్వ టెర్రరిజానికి ఇదొక ఉదాహరణ. 2019-24 నడుమ ఒక్క ఐటీ కంపెనీకి కూడా ఇన్సెంటివ్స్ విడుదల చేయలేదు.

## ఐటీ/ఎలక్ట్రానిక్స్ శాఖలో 8 పాలసీలు

2024 ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కంపెనీలతో మాట్లాడినపుడు వారు భయాన్ని వ్యక్తం చేశారు. మీరు ఐదేళ్లు అధికారంలో ఉండి పాలసీలు తయారుచేస్తారు, గత పాలకులు మళ్లీ అధి కారంలోకి వస్తే మా భవిష్యత్తు ఏమిటి, గతంలోనూ వారివల్ల నష్టపోయాం,అలాంటి పరిస్థితులు రాకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటారని పరిశ్రమదారులు మమ్మల్ని ప్రశ్నించారు. తెలంగాణకు హైదరాబాద్ ఉండొచ్చు, తమిళనాడుకు చెన్నై ఉండొచ్చు, కర్ణాటకకు బెంగుళూరు ఉండొచ్చు.. ఆంధ్ర రాష్ట్రానికి బ్రాండ్ చంద్రబాబు ఉన్నారని చెప్పాను. చంద్రబాబు పరిపాలన అనుభవంతో మాకు డైరెక్షన్ ఇవ్వగా, ఐటీ/ఎలక్ట్రానిక్స్ శాఖలో 8 పాలసీలు తీసుకువచ్చాం. ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ, డేటా సెంటర్ పాలసీ, సెమీ కండక్టర్, ఫ్యాబ్ పాలసీ, ఐటీ/గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ పాలసీ, ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ మ్యాను ఫ్యాక్చరింగ్ పాలసీ, ల్యాండ్ ఇన్సెంటివ్స్ ఫర్ టెకప్స్ (లిఫ్ట్) పాలసీ, నైబర్ హుడ్ వర్క్ స్పేస్ పాలసీ, భారతదేశంలోనే తొలిసారిగా క్వాంటం కంప్యూ టింగ్ పాలసీలను మా శాఖ ద్వారా తీసుకువచ్చామని తెలిపారు.

## మోదీ స్ఫూర్తితో పాలసీ

ప్రధాని నరేంద్ర మోదీజీ గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు టాటా మోటార్స్ నానో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు పశ్చిమబెంగాల్ వెళ్లారు. అక్కడ ఆ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా కొంద రు ఉద్యమం చేస్తే.. నరేంద్రమోదీ టాటా చైర్మన్‌కు ఒక ఎస్ఎంఎస్ పంపి ఒక రూపాయికి భూమి కేటాయిస్తే గుజరా త్‌లో పెట్టుబడి పెట్టాలని కోరారు. ఆ ఒక్క ఎస్ఎంఎస్‌తో నానో ఫ్యాక్టరీ గుజరాత్‌కు వెళ్లింది. దానికి అనుబంధంగా 60 యాక్సి లరీ యూనిట్లు కూడా అక్కడకు వచ్చాయి. టాటా నానో ప్రొడక్షన్ ఆగిపోయినా ఈ రోజు టాటా ఈవీ కార్లు ఆ ఫ్యాక్టరీలో తయారవు తున్నాయి. అక్కడ ఒక ఎనకమిక్ ఎకో సిస్టమ్ క్రియేట్ అయింది. దానిని స్ఫూర్తిగా తీసుకుని ముఖ్యమంత్రి, సహచర మంత్రులతో క్యాబినెట్‌లో చర్చించి గ్లోబల్ స్థాయిలో వరల్డ్ క్లాస్ జాబ్‌లు క్రియేట్ చేసే టాప్-500 ఐటీ కంపెనీలు రాష్ట్రానికి వచ్చి యువత కు ఉద్యోగాలు కల్పిస్తే ఎకరా రూపాయికి భూమిని కేటాయిస్తా మని చెప్పి లిఫ్ట్ పాలసీ తెచ్చాం.

## రూపాయికి ల్యాండ్ ఇస్తామంటే నమ్మలేదు

టీమ్-11 ఈరోజు బయట నాపై ఆరోపణలు చేస్తున్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత నేను మొదటిసారి దావోస్‌కు వెళ్లినపుడు కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌ను కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరాను. ఎకరానికి 500 ఉద్యోగాలు మా బెంచ్ మార్కు..మీరు ఎన్ని ఉద్యోగాలు కల్పిస్తారో చెప్పాలని సీఈవోను అడిగాను. ఆ మేరకు ఎంత ల్యాండ్ కావాలన్నా ఎకరా రూపాయికి ఇస్తామని చెబితే ఆయన నమ్మలేదు. మాకు చిత్తశుద్ధి ఉంది..చేసి చూపించే సత్తా మా ముఖ్యమంత్రికి ఉందని చెప్పాను. ఆ ఒక్క నిర్ణయంతో ఈరోజు కాగ్నిజెంట్ విశాఖకు వచ్చి శంకు స్థాపన కూడా పూర్తిచేసింది. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు. దీనివల్ల విశాఖ ఎకనమిక్ రీజియన్‌లో 1.8 బిలియన్ల నుంచి 2.2 బిలియ న్ డాలర్ల వరకు ఎనకమిక్ ఇంపాక్ట్ ఉంటుంది. ఇదొక ఉదాహ రణ మాత్రమే.

## గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్ వెనుక కథ

గూగుల్ ఇన్ ఫ్రా హెడ్ విశాఖకు వస్తే నేను రహస్యంగా కారు లో తీసుకెళ్లి వారికి ఇస్తున్న భూమి చూపించి ఇన్సెంటివ్స్‌పై కమిట్ అయ్యాం. ఆ తర్వాత వారు కొన్ని మినహాయింపులు కోరారు. అందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. డేటా సెంటర్ ట్యాక్స్ ఎగ్జంప్షన్ పాలసీ తీసుకురావాల్సి ఉంటుంది. పర్మినెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌కు సవరణ తేవాల్సి ఉందని చెబితే ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రధాని మోదీతో మాట్లాడారు. ఆ తర్వాత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌తో మాట్లాడాం. కేంద్రప్రభుత్వం అద్భుతమైన ఇన్సెంటివ్స్ ఇవ్వడంతో భారతదేశ చరిత్రలో అతిపెద్ద ఎఫ్‌డీఐ 15 బిలియన్ డాలర్లు విశాఖకు వచ్చింది. ఫలితంగా విశాఖలో గూగుల్ మెగా డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. దీనివల్ల ఏడాదికి 3 బిలియన్ డాలర్ల ఎకనమిక్ ఇంపాక్ట్ ఉంటుంది. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌ని చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే అధికారికంగా ఆహ్వానించారు. ఎకనమిక్ అడ్వ యిజర్ కౌన్సిల్ చైర్మన్‌గా ఉండాలని కోరారు. విశాఖలో టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని నేను విజ్ఞప్తి చేయగా, ముఖ్యమంత్రిపై ఉన్న గౌరవంతో తప్పనిసరిగా ఏర్పాటుచేస్తానని చెప్పారు. వారికి భూమి కేటాయించాం, టెంపరరీ సెంటర్ ఇప్పటి కే ఏర్పాటైంది..త్వరలో రిబ్బన్ కటింగ్ చేయబోతున్నామని తెలిపారు.

## వారు చేయకపోగా చేసే వాళ్లను అడ్డుకుంటున్నారు

సౌత్ ఇండియాలో అతిపెద్ద సెమీ కండక్టర్ ఇండస్ట్రీ ఆసిప్ ప్యాకేజింగ్ యూనిట్, ఓసాట్ ఏటీఎంపీ ఫెసిలిటీ విశాఖలో ఏర్పాటు చేశారు. వారికి ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద పీఎల్ఐ స్కీమ్ వచ్చింది. పొరుగు రాష్ట్రానికి వెళ్తామంటే మేం పోటీపడి ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చాం. ఆ కంపెనీకి చౌకగా భూమి ఇస్తామని ఐటీ సెక్రటరీ కమిట్ కావడంతో మేం బాధ్యత తీసుకున్నాం. దీనివల్ల వేలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తారన్న ఆలోచనతో వారికి కూడా ఎకరా రూపాయి చొప్పున భూమి కేటాయించాం. అడ్రస్ లేని కంపెనీలకు మేం చౌకగా భూములిస్తున్నామని టీమ్ 11 మాపై ఆరోప ణలు చేస్తున్నారు. కాగ్నిజెంట్, టీసీఎస్, గూగుల్, ఆసిప్ అడ్రస్ లేని కంపెనీలా? వారు చేయకపోగా చేసే వాళ్లను అడ్డుకుంటున్నారు. దీనిపై వారు కోర్టుకు కూడా వెళ్లారు, ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఉద్యోగాలు ఇచ్చే సంస్థలకు భూములిస్తే తప్పేంటని చీఫ్ జస్టిస్ ప్రశ్నించి పిల్‌ను కొట్టేశారు. పరిశ్రమలను రప్పించేందుకు మేం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం. ఈ రోజు డిజిటల్ ఎకో సిస్టమ్ ప్రారంభమైంది. త్వరలో విశాఖ కేంద్రంగా అనేక ఐటీ కంపెనీల నుంచి ఎనౌన్స్‌మెంట్లు రాబోతున్నాయి. 99 పైసలకే భూములు కేటాయించే లిఫ్ట్ పాలసీ వల్ల పెద్దఎత్తున పెట్టుబడులు విశాఖకి వస్తున్నాయని వివరించారు.

## వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యం

వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యసాధనకు ముఖ్యమంత్రి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తీసుకువచ్చారు. ఇప్పటికే 13 వేల మంది విద్యార్థులు ముందుకురాగా 772 స్టార్టప్ ఐడియాలకు సహకారం అందించాం. రైజప్ ఎంఎస్ఎంఈలకు కూడా మద్దతు ఇస్తున్నాం. ప్రత్యేకించి మహిళల కోసం ప్రత్యేక ఇన్సెంటివ్స్ ఇస్తున్నాం. ఎన్ఆర్ఐలకు సన్‌రైజ్ కనెక్ట్ పేరుతో తెలుగు డయాస్పోరాను ప్రోత్సహిస్తూ ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరుతున్నాం. 2014లో రాష్ట్ర విభజన వల్ల మనం నష్టపోయాం. 2019-24 నడుమ గత ప్రభుత్వ విధానాల వల్ల మరికొంత నష్టపోయాం. కలిసికట్టుగా అందరం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి, పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చి, మన బిడ్డలకు ఉద్యోగాలు కల్పించేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# క్షేత్రస్థాయి పరిస్థితులపై ఫీడ్ బ్యాక్ కమిటీ

**నేరుగా కార్యకర్తల నుంచి సూచనలకు వ్యవస్థ - మంత్రి నారా లోకేష్ సూచనలతో ఏర్పాటు**

అమరావతి(చైతన్యరథం): పరిపాలనలోనే కాదు.. పార్టీలో సంస్కరణలకు పెద్దపీట వేస్తోంది టీడీపీ. పార్టీని బలోపేతం చేసే దిశగా ఇప్పటికే వివిధ సంస్కరణలు తెచ్చిన టీడీపీ అధినా యకత్వం.. మరో సరికొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. పార్టీ కార్యకర్తల బలమే పునాదిగా కొనసాగుతున్న టీడీపీలో ఇప్పుడు కార్యకర్తల మనోభావాలకు మరింత పెద్దపీట వేస్తూ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఫీడ్ బ్యాక్ కమిటీని ఏర్పాటు చేసింది టీడీపీ అధిష్ఠానం. క్షేత్రస్థాయిలో పరిస్థితులను నేరుగా తెలుసుకునేందుకు... కార్యకర్తల నుంచే నేరుగా సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఈ కమిటీ పనిచేయనుంది. మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు నేతృత్వంలో త్రిసభ్య కమిటీ కేడర్ ఫీలింగ్స్ లీడర్‌కు చేర్చేలా ఈ ఫీడ్ బ్యాక్ కమిటీ వ్యవహారం చనుంది. ఇటీవల కాలంలో పార్టీలో జరుగుతున్న పరిణామా లను కొందరు నేరుగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. పార్టీని ఓ కుటుంబంగా భావించి.. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావిస్తోన్న టీడీపీ అధినాయకత్వం క్షేత్ర స్థాయిలోని వివిధ అంశాలను బహిరంగంగా కాకుండా నేరుగా పార్టీ దృష్టికి తెచ్చేందుకు లోకేష్ ఆదేశాలతో ఈ ఫీడ్ బ్యాక్ కమిటీ ఏర్పాటైం ది. దీంట్లో భాగంగా పామర్రుకు చెందిన సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే టీడీపీ కార్యకర్తతో ఈ ఫీడ్ బ్యాక్ కమిటీ భేటీ అయింది. ఆ కార్యకర్త అభిప్రాయాలను, సలహాలను స్వీకరిం చింది. పార్టీ అధిష్ఠానం దృష్టికి ఏమైనా అంశాలు తెలియ చేయాలనుకుంటే ఈ ఫీడ్ బ్యాక్ కమిటీ దృష్టికి తీసుకురావచ్చని కమిటీ సభ్యుడు సత్యనారాయణరాజు సదరు కార్యకర్తలకు సూచించారు.

తెలుగుదేశం పార్టీ

ఈ తరహాలో ఫీడ్ బ్యాక్ కమిటీ ఏర్పాటు చేయ డం మంచి పరిణామమని ఫీడ్ బ్యాక్ కమిటీతో భేటీ అయిన కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియాలో పోస్టింగుల ద్వారా తమ అభిప్రాయాలు తెలియచేస్తే ప్రత్యర్థి పార్టీకి అవకా శం ఇచ్చినట్టు అవుతుందని చెప్పారు. ఇప్పుడు కార్యకర్తల అభిప్రాయాలను నేరుగా స్వీకరించేలా ఫీడ్ బ్యాక్ కమిటీని ఏర్పాటు చేయడంతో ఆ పరిస్థితి ఇకపై ఉత్పన్నం కాదని సదరు కార్యకర్తలు వివరించారు. అలాగే వివిధ అంశాలపై పార్టీ అధిష్ఠానానికి ఉండే ఆలోచనలు కూడా తమకు అర్థమవుతున్నాయని కార్యకర్తలు సంతృప్తి వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# ఆనందాల ఆత్మీయ సమ్మేళనం

## విశాఖ, అరకు పార్లమెంట్ ప్రజాప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ విందు సమావేశం



అమరావతి(చైతన్యరథం): ఉత్తరాంధ్రలోని విశాఖపట్టణం, అరకు పార్లమెంట్ సెగ్మెంట్ల ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులతో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతమూ ఉల్లాసం.. ఉత్సాహం నెలకొంది. ఉండవల్లి నివాసంలో బుధవారం ఇచ్చిన విందుకు రెండు పార్లమెంటు నియోజకవర్గాల నుంచి కుటుంబ సభ్యులతో కలిసి ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఒక్కో కుటుం బానికి సాదర స్వాగతం పలికిన మంత్రి లోకేష్ యోగక్షేమాలు తెలుసుకున్నారు. పిల్లలతో సరదాగా మాటలు కలిపి బాగా చదు వుకోవాలని హితవు పలికారు. సరదా సంభాషణలతో నవ్వులు విరిశాయి. అతిథులకు మంత్రి లోకేష్ స్వయంగా భోజనం ప్లేట్లు అందించారు. రాజకీయాలు ప్రస్తావన లేకుండా.. కుటుంబంలో శుభకార్యంలా సందడిగా ఆత్మీయ సమ్మేళనం సాగింది. విశాఖకు గూగుల్ తీసుకురావడంలో కృషి చేసిన లోకేష్‌ను అభినంది స్తూ..తాము అందించిన ఫొటో ఫ్రేమ్స్‌లో వైజాగ్‌లో జీ అక్షరాన్ని గూగుల్ లోగోతో డిజైన్ చేసి నేతలు అందించారు. నియోజక వర్గ అభివృద్ధి, సమస్యలపై ఆయా ప్రజాప్రతినిధులు తనకు ఇచ్చిన గ్రీవెన్స్ స్టేటస్ రిపోర్టు వారికి అందజేశారు. సోదరీ మణులకు తన నియోజకవర్గం చేనేత కళాకారులు నేసిన మంగళగిరి పట్టుచీరలు చిరుకానుకగా అందజేశారు. విశాఖ పట్టణం పార్లమెంటు సభ్యుడు ముతుకుమిల్లి భరత్, ఎమ్మెల్యేలు పీజీవీ ఆర్ నాయుడు (గణబాబు విశాఖ వెస్ట్), గంటా శ్రీనివాసరావు (భీమిలి), వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖ ఈస్ట్), వంశీకృష్ణ శ్రీనివాస్ (విశాఖ సౌత్), విష్ణుకుమార్‌రాజు (విశాఖ నార్త్), పల్లా శ్రీనివాసరావు (గాజువా క), కోళ్ల లలితకుమారి (శృంగవరపు కోట), ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, అరకు పార్లమెంటు నుంచి మంత్రి గుమ్మడి సంధ్యారాణి (సాలూరు), తోయక జగదీశ్వరి (కురుపాం), బోనెల విజయచంద్ర (పార్వతీపురం), నిమ్మక జయకృష్ణ (పాలకొండ), ఎం.శిరీషాదేవి (రంపచోడవ రం) కుటుంబసభ్యులతో కలిసి ఆత్మీయ విందు సమావేశానికి హాజరయ్యారు.

























చైతన్యరథం

# ఫ్యాక్షన్ రాజకీయాలను పోషించింది జగనే

- చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేసేందుకే బిల్లు
- ఏ కుటుంబానికీ అన్యాయం జరగకూడదనే నిర్ణయం
- శాసనసభలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
- నియామకాల సవరణ బిల్లుకు ప్రతిపాదన

అమరావతి(చైతన్యరథం): పల్నాడులో బీసీ నాయకుడు తోట చంద్రయ్యను అతి కిరాతకంగా హతమార్చిన ఆనాటి విజువల్స్ ఏపీనే కాదు..దేశమే చూసింది..వీడియో రికార్డు కూడా ఉంది. అటువంటి చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని మేము నిర్ణయించాం..ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టేందుకే ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లును తెస్తున్నామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లును మంత్రి లోకేష్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బిల్లుపై కేవలం టీడీపీ లోనే కాకుండా కూటమిలో ఉన్న జనసేన, బీజేపీ నాయకులతో కూడా చర్చించాం. క్యాబినెట్‌లో కూడా పవనన్నతో మాట్లాడితే మంచి నిర్ణయమని చెప్పారు. ఫ్యాక్షన్‌లో చనిపోయిన వారి కుటుం బాల్లో ఒకరికి ఉద్యోగం కల్పిస్తే వారి జోలికి రావడానికి ప్రత్యర్థులు భయపడతారని భావించి క్యాబినెట్‌లో చర్చించి ఈ బిల్లు తీసుకువచ్చాం. క్యాబినెట్ ఆమోదం కూడా తెలిపింది. శాసనసభకు తీసుకు వచ్చాం. 2025 సెప్టెంబరులో ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. బీసీ బిడ్డకు ఉద్యోగం ఇవ్వాలని మేం కౌన్సిల్ కు బిల్లు పంపిస్తే..అక్కడ కావాలని ముందుకు వెళ్లకుండా అడ్డుకు న్నారు. బిల్లును వారు మండలిలో తిరస్కరించినా నిబంధనలకు లోబడి మేం అసెంబ్లీలో పాస్ చేస్తామని చెప్పాం. కానీ, బిల్లుపై ఏ నిర్ణయం తీసుకోకుండా అక్కడ తొక్కిపట్టారు. దీంతో ఒక బాధ్యత గా భావించి మళ్లీ ఈ బిల్లు శాసనసభకు తీసుకొచ్చాం.. దీనిని ఎవరూ ఆపలేరు. దీనిపై ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధం గా ఉందని తెలిపారు. ఒక్క తోట చంద్రయ్య కుటుంబానికే కాదు, ఏపీలో ఏ కుటుంబానికి ఈ విధంగా అన్యాయం జరగకూడదన్నదే మా లక్ష్యం. ఇది ఒక ఫేవర్, చారిటీ కాదు..ఇది మనందరి బాధ్య త. ఫ్యాక్షన్‌కి ఫుల్ స్టాప్ పెట్టాలి. ఇలాంటి కుటుంబాలను ఆదు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అందుకే ఈ బిల్లును శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించాల్సిందిగా ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు.



### కుటుంబాలను రోడ్డుపైకి తేవడమే ఫ్యాక్షనిస్టుల లక్ష్యం

ఏ పార్టీకి చెందిన వారైనా ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. ఫ్యాక్షన్ అంటే రాజకీయ హత్యలు. ఒక కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీసి పెద్దదిక్కు లేకుండా చేసి యావత్ కుటుంబా లను రోడ్డుపైకి తేవడమే ఫ్యాక్షనిస్టుల ప్రధాన లక్ష్యం. 2019–24 నడుమ కూడా ఫ్యాక్షన్ దాడులు పెద్దఎత్తున కొనసాగాయి. బలహీనవర్గాలకు చెందిన బీసీ నాయకుడు, నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడిన తోట చంద్రయ్యను 2022 జనవరి 12న నడివీధి లో మెడపై కత్తితో నరికి దారుణంగా హతమార్చారు. హత్య చేసే సమయంలో వారి నాయకుడికి జై కొడితే వదిలేస్తామని ఒత్తిడి తెస్తే.. నేను చచ్చిపోయినా ఫర్వాలేదు, పసుపుజెండా వదలనని చెప్పిన వ్యక్తి తోట చంద్రయ్య. ఆనాడు జై చంద్రబాబు, జై తెలుగు దేశం అన్నందుకు అతి కిరాతకం చంపేశారని ఆవేదన వ్యక్తంచేశారు.

### వైఎస్ హయాం నుంచే ఫ్యాక్షన్

అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక నేను 1983లో జన్మించా. నాకు ఊహ వచ్చినప్పటి నుంచి నేను రాజకీయాలను క్లోజ్‌గా గమనిస్తూ వచ్చా. అంతకుముందు ఫ్యాక్షన్ రాజకీయాలకు ఏపీ కేరాఫ్ అడ్రస్‌గా ఉండేది. 1995లో చంద్రబాబు ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఏ పార్టీ అని చూడ కుండా ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలనే లక్ష్యంతో ఆనాడు యుద్ధం ప్రకటించారు. ఒక పక్క ఫ్యాక్షనిజం, మరోపక్క నక్సలి జంపై పోరాడారు. 2004లో వైఎస్ ముఖ్యమంత్రి అయ్యాక మొదటి రెండు సంవత్సరాల్లో 164మంది టీడీపీ కార్యకర్తలను అతిదారుణంగా, కిరాతకంగా చంపేశారు. ప్రత్యేకంగా ఉమ్మడి అనంతపురంలో ఈ మారణకాండ ఎక్కువగా జరిగింది. మా నాయకులు ఒకరువెళ్లి హత్య జరిగిన కుటుంబాన్ని పరామర్శించే లోపు మరో కుటుంబంలో హత్య జరిగిందని కబురు వచ్చేది.. అలా ఆనాడు హత్యల పరంపర కొనసాగింది. ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలు మళ్లీ ఆ మార్గంలో వెళ్లకూడదనే ఉద్దేశం తో వారి పిల్లల కోసం చంద్రబాబు హైదరాబాద్‌లో ఎన్టీఆర్ మోడల్ స్కూలు ఏర్పాటుచేశారు. ఆ పిల్లలను సొంత పిల్లల మాదిరి ప్రత్యేక శ్రద్ధతో చదివించారు, మాకు కూడా అంత సమయం ఇవ్వలేదు. ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన వారి పిల్లలను పరామర్శించేందుకు నెలకు ఒకసారి స్కూలుకు వెళ్లి వారి బాగోగులు చూసుకునే వారు. వారికి కౌన్సిలింగ్ చేసి మీరు ఫ్యాక్షన్‌లోకి వెళ్లవద్దని హితవు పలికారు. ఇటువంటి ప్రయత్నం భారతదేశం లో ఏ రాజకీయ పార్టీ చేయలేదు..కేవలం ఒక తెలుగుదేశం మాత్రమే బాధ్యతగా ముందుకు తీసుకెళ్లిందని చెప్పారు.

# కౌమార గర్భధారణను ఐదు శాతానికి తగ్గించడమే లక్ష్యం




- ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక వ్యూహం
- గ్రామస్థాయి నుంచే నివారణకు చర్యలు
- వృత్తి విద్యా కోర్సులతో బాలికలకు భరోసా
- ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

విజయవాడ (చైతన్యరథం): కౌమార (టీనేజ్) గర్భధారణను గణనీయంగా తగ్గించే లక్ష్యంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. నగరంలోని ఫార్చ్యూన్ మురళి హోటల్లో బుధవారం రాష్ట్రంలో టీనేజ్ (కౌమార) దశలో గర్భం దాల్చడాన్ని నివారించేందుకు మహిళాభివృద్ధి, స్త్రీ–శిశు సంక్షేమం, పోలీసు, గిరిజన, వైద్య–ఆరోగ్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శైలజ మాట్లాడుతూ కేవలం ఒకే శాఖపై ఆధారపడకుండా, వివిధ శాఖలు కలిసి పనిచేయడం వల్ల సమస్యను వేగంగా పరిష్కరించవచ్చన్నారు. బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణలను అరికట్టేందుకు కేవలం పిల్లలకే కాకుండా, వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించడం చాలా అవసరమన్నారు. వృత్తి విద్యా కోర్సుల ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడంపై దృష్టి పెట్టాలని, తద్వారా వారు ఉపాధి పొందేలా చూడాలన్నారు. గ్రామ, మండల స్థాయి కమిటీల్లో సర్పంచ్‌లను, స్థానిక నాయకులను భాగస్వామ్యం చేసి వారికి బాధ్యతలు అప్పగించాలని సూచించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై 'హెల్త్ మాడ్యూల్స్' ద్వారా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో చర్చించిన అన్ని అంశాలను ఒక నివేదికగా రూపొందించి పాల్గొన్న వారందరికీ పంపిణీ చేయాలన్నారు. భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించిన జిల్లాల పద్ధతులను మార్చుకుంటూ సమన్వయంతో పనిచేయా లని సూచించారు.

అనంతరం డాక్టర్ శైల మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.... టీనేజ్ గర్భధారణలు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా నమోదవుతున్నాయని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతమైన పాడేరు, తర్వాత కర్నూలు జిల్లాల్లో సమస్య కొంత ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామన్నారు. అవగాహన సదస్సులో తీసుకున్న నిర్ణయాలు, వ్యూహాలను అమలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాల స్థాయిలో పిల్లలకు హక్కులు, వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించడం. పాఠశాల మధ్యలో మానేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించడం వల్ల సమస్య పరిష్కరించవచ్చన్నారు. 15 నుంచి 16 ఏళ్ల పైబడిన బాలికలకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇప్పించడం, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం, వారి సమయాన్ని ఉత్పాదక కార్యకలాపాల వైపు మళ్లించడంపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించామన్నారు. ఆరోగ్య శాఖ ద్వారా రీప్రొడక్టివ్ హెల్త్, మెన్‌స్ట్రువల్ హైజీన్‌పై ప్రత్యేక ఆరోగ్య మాడ్యూల్స్ రూపొందించి పంపిణీ చేశామని చెప్పారు.

అభద్రతా స్థితిలో ఉన్న బాలికలను గుర్తించి మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేర్పించి వారికి రక్షణ కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. గ్రామ స్థాయిలో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను గుర్తించి సమర్థవంతంగా అరికట్టాలని సూచించామన్నారు. టీనేజ్ గర్భధారణలను పూర్తిస్థాయిలో అరికట్టడంలో భాగంగా కనీసం ఐదు శాతం లోపు తగ్గించడమే లక్ష్యంగా అన్ని శాఖల సమన్వయంతో ఒక సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తున్నామని శైలజ తెలిపారు.

సదస్సులో రాష్ట్ర విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ పార్వతి, రాష్ట్ర మహిళా కమిషన్ అడ్వైజర్ రావూరి సూయజ్, చైల్డ్‌రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ (సీఆర్ఏఎఫ్) ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పి.ఫ్రాన్సిస్ తంబి, అసోసియేషన్ ఫర్ వలంటరీ యాక్షన్ స్టేట్ కో–ఆర్డినేటర్ తిరుపతిరావు, అన్ని జిల్లాలల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.



# అసైన్డ్ భూముల చట్టం సవరణకు శాసనమండలిలోనూ ఆమోదం

- క్లీన్ ఎనర్జీ కంపెనీలకు లీజు ద్వారా అసైన్డ్ భూముల కేటాయింపు: మంత్రి అనగాని
- ఏడాదికి రూ. 31 వేల లీజు, ప్రతి రెండేళ్లకు 5 శాతం పెంపు
- చట్ట సవరణ ద్వారా 7.5 లక్షల మంది యువతకు ఉపాధి



అమరావతి: రాష్ట్రాభివృద్ధి, యువతకు ఉపాధి తోపాటు అసైనీదారులకు స్థిరమైన, అదనపు ఆదాయం కల్పించడం కోసం అసైనీ చట్టానికి సవరణ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత గురువారం ఆయన చట్ట సవరణను శాసనసభ ఆమోదించగా బుధవారం శాసనమండలి కూడా ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు, విశాఖలో డేటా సెంటర్ల ఏర్పాటుకు పునరుత్పాదక విద్యుత్ పరిశ్రమలు (గ్రీన్ ఎనర్జీ) ఏర్పాటు చాలా కీలకమన్నారు. దేశంలోనే మొదటిసారిగా అనకాపల్లిలో గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీని, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంటును ప్రారంభించామని చెప్పారు. పునరుత్పాదక విద్యుత్ (క్లీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల ఏర్పాటుకు రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. ఈ పెట్టుబడులన్నీ గ్రౌండ్ అయితే దాదాపు 7.5 లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని.. దీంతో మొత్తం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలంటే కొన్నిచోట్ల అసైన్డ్ భూములు అవసరమని, అందకే లీజు ప్రాతిపదికన ఆ భూములు తీసుకునేందుకు చట్ట సవరణ చేస్తున్నట్టు చెప్పారు. 20 లక్షల మంది ఉపాధి కల్పించాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలో ఈ చట్ట సవరణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలపై ఉన్న విద్యుత్ ఛార్జీల భారాన్ని మరింత తగ్గించడానికి కూడా ఈ చట్ట సవరణ ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే యూనిట్‌పై 13 పైసలు తగ్గించాం. భవిష్యత్తులో మరింత తగ్గిస్తామన్నారు. క్లీన్ ఎనర్జీ ఉత్పాదన ఎంత ఎక్కువ పెరిగితే విద్యుత్ ఉత్పత్తిపై పెట్టే ఖర్చు అంత తక్కువ అవుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా నెట్ జీరో కార్బన్ స్థాయికి చేరుకోవాలన్న లక్ష్య సాధనకి ఈ చట్ట సవరణ దోహదపడుతుందన్నారు. అసైనీదారుల పూర్తి సమ్మతితో వారి అంగీకరించిన తర్వాతే వారి వద్ద నుంచి భూములను లీజుకు తీసుకుంటామన్నారు. ఈ భూములు లీజుకు ఇవ్వడం ద్వారా ఎకరానికి రూ.31వేలు నికర ఆదాయం అసైనీదారులకు లభిస్తుందని.. ప్రతి రెండేళ్ల ఒకసారి ఐదు శాతం లీజు పెంచుతామన్నారు. అసైన్డ్ భూముల్లో చాలాచోట్ల బంజరు భూములు ఉన్నాయని, వీటిని లీజుకు ఇవ్వడం ద్వారా అసైనీలకు అదనపు ఆదాయం వస్తుందని మంత్రి వివరించారు.

# 30 రోజుల్లో భవన నిర్మాణ అనుమతులు

## నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్: హోం శాఖ మంత్రి అనిత



అమరావతి (చైతన్యరథం): హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ... అగ్నిప్రమాదాల నివారణ చర్యలకు సంబంధించిన చట్టంలో మార్పులు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఆధునిక భవనాల నిర్మాణం, బహుళ అంతస్తుల భవనాలు రావడంతో మార్పులు అవసరమైనట్లు చెప్పారు. ఈ సవరణ ద్వారా భవన నిర్మాణ అనుమతులను జాతీయ నిబంధనల మేరకు సవరించాలని నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. అగ్నిమాపక పరికరాలు లేని భవనాలపై జరిమానాలను భారీగా పెంచుతున్నామన్నారు. నిర్దేశిత కాలపరిమితి ప్రకారం అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, అగ్నిమాపక పరికరాల ఆధునీకరణకు ప్రాధాన్యం ఇచ్చేలా చట్టంలో సవరణ చేసినట్టు తెలిపారు. వాణిజ్య, పారిశ్రామిక, నివాస భవనాలకు ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరి చేస్తున్నామన్నారు. బహుళ అంతస్తుల భవనాల్లో అత్యవసర మార్గాలు, అగ్నిమాపక పరికరాలతో పాటు తగిన సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. సిబ్బందికి నిరంతర శిక్షణ ఇవ్వడం, ఆధునిక రక్షణ విధానాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. భవన నిర్మాణ అనుమతులను 21 నుంచి 30 రోజుల్లో మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే భవన ప్రాంగణాన్ని సీజ్ చేసే చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత హెచ్చరించారు. ఈ సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.

# శ్రీవారి విశ్వాసాలపై రాజకీయాలు మంచి పద్ధతి కాదు

- కల్తీ అంశం నుంచి వైసీపీ తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది
- హిందువులను బాధపెడుతున్న జగన్, వైసీపీ సభ్యులు క్షమాపణ చెప్పాలి
- కల్తీ నెయ్యి అంశంపై మండలిలో ఎన్ని రోజులైనా చర్చకు రెడీ
- బహిరంగ సవాల్ విసిరిన మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి విశ్వాసాలపై వైసీపీ రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండలిలో మండిపడ్డారు. కల్తీ నెయ్యి అంశం నుంచి తప్పించుకునేందుకే ఆ పార్టీ పాకులాడుతోందని ఆరోపించారు. గతంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై సీఎం నారా చంద్రబాబునాయుడు ఎన్‌డీడీబీ రిపోర్టులో ఉన్న అంశాలనే సభలో చదివారని స్పష్టం చేశారు. దీనిని వక్రీకరించి ఆరోపణలు చేయడం వైసీపీకి అలవాటైందని మండిపడిన ఆయన, ఇండిపెండెంట్ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి చేసిన విమర్శలను ఖండిస్తూ, ప్రజలు ఛీ కొడతారని అసలు అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే హెరిటేజ్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. బట్ట కాల్చి మీద వేయడం వైసీపీ నేతలకు కొత్త కాదు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మండలిలో వైసీపీ సభ్యుల ప్రసంగానికి అడ్డుపడుతున్నారన్న తోట త్రిమూర్తులు వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. చర్చను ఇందాపూర్ ప్రస్తావనతో డైవర్ట్ చేస్తున్నది వైసీపీయేనని తెలిపారు. శ్రీవారి భక్తుడిగా తనకు తీవ్ర వేదన కలుగుతోందని పేర్కొంటూ, జగన్‌కు వేంకటేశ్వరస్వామిపై నమ్మకం లేదని, కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇంత కక్ష ఎందుకో వైసీపీ సభ్యులు చెప్పాలని ప్రశ్నించారు. అయితే తన వ్యాఖ్యలపై మండలి చైర్మన్ మోషేన్‌రాజు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వాటిని ఉపసంహరించుకుని సభకు క్షమాపణ తెలిపారు. తన వివరణతో చైర్మన్ సంతృప్తి చెందారన్నారు. ఎవరి మత విశ్వాసాలు వారివి. నా వ్యాఖ్యల్లో ఏమైనా తప్పుంటే చెప్పండి అని స్పష్టం చేశారు. అదే సమయంలో 'జగన్ క్రిస్టియన్ అనేందుకు నా వద్ద ఆధారాలు ఉన్నాయి, నా వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నాను అని స్పష్టం చేశారు. హిందువులను బాధపెడుతున్న జగన్ తరపున వైసీపీ సభ్యులే క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు. వాయిదా తర్వాత కూడా వైసీపీ సభ్యులు నినాదాలతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించారని విమర్శించిన మంత్రి... ఎన్ని రోజులైనా తాను చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

# ఎక్సైజ్ వ్యవస్థను పారదర్శకతకు కేంద్రంగా మార్చాం

- జగన్‌రెడ్డి తన దోపిడీ కోసం ఎక్సైజ్ శాఖను భ్రష్టు పట్టించారు
- సొంత బ్రాండ్లను ప్రజల నెత్తిన రుద్ది జేబులు నింపుకున్నారు
- మద్యం షాపులు, బార్ల కేటాయింపుతో ప్రభుత్వానికి రూ.1,800 కోట్ల ఆదాయం
- అసెంబ్లీలో ఎక్సైజ్ శాఖపై చర్చ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్సైజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు పారదర్శకతకు కేంద్రంగా మార్చామని అసెంబ్లీలో ఎక్సైజ్ శాఖపై చర్చ సందర్భంగా రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని జగన్‌రెడ్డి దోపిడీకి వాడుకున్నాడని ధ్వజమెత్తారు. ఆయన అధికారంలోకి రాగానే మద్యం వ్యాపారం మొత్తాన్ని చెప్పుచేతల్లో పెట్టుకున్నారు. 'ఎక్సైజ్ శాఖను 'సెబ్' పేరుతో విడగొట్టాడు. నాసిరకమైన, కల్తీ మద్యం బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన బలవంతంగా రుద్దాడు. ధరలు పెంచడం, నాణ్యమైన మద్యం అందుబాటులో లేకపోవడంతో సరిహద్దుల్లో అక్రమ రవాణా తీవ్రతరమైంది. బీరు అమ్మకాలు పూర్తిగా పడిపోయాయి. డ్రగ్స్, గంజాయి, నాటుసారా అమ్మకాలను వైసీపీ నేతలే దగ్గరుండి చేయించారు. ఐఏఎస్ అధికారిని నియమించాల్సిన చోట అర్హత లేని వ్యక్తిని తీసుకొచ్చి అందలమెక్కించారు. ఐదేళ్లలో సుమారు రూ.98 వేల కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే డిజిటల్ పేమెంట్లు 0.6 శాతం మాత్రమే. ఆటోమేటెడ్ ఆర్డర్స్ విధానాన్ని రద్దుచేసి మాన్యువల్ విధానంతో తమ బ్రాండ్లకు ఆయాచిత లబ్ధి చేకూరేలా చేశారు' అని మంత్రి చెప్పారు.

'కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వంలో జరిగిన మద్యం అక్రమాలపై సిట్ ఏర్పాటు చేసింది. గత ఐదేళ్లలో సుమారు రూ.3200 కోట్ల స్కాం జరిగినట్లు నిరూపించాం. మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి మద్యం విధానాన్ని రూపొందించాం.

నూతన మద్యం పాలసీ ప్రకటనతో సుమారు 89వేల దరఖాస్తులు రాగా రూ.1,800 కోట్ల ఆదాయం వచ్చింది. గీత కులాలకు 10శాతం మద్యం షాపులు కేటాయించాం. లైసెన్సు ఫీజులో 50శాతం సబ్సిడీ ఇచ్చాం. దేశవ్యాప్తంగా అందుబాటులో ఉండే అన్ని బ్రాండ్లను అందుబాటులో ఉంచాం. ఫలితంగా పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ రవాణా నిలిచిపోవడంతో పాటుగా ఏపీలోని మద్యం బ్రాండ్లు, ధరల కారణంగా సరిహద్దు జిల్లాల్లో అమ్మకాలు



పెరిగాయి' అని వివరించారు.

'ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనలో భాగంగా ట్రాక్ అండ్ ట్రేస్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చాం. డిస్టిలరీ నుంచి వచ్చే ప్రతి మద్యం బాటిల్‌ను ట్రాక్ చేశాం. ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా ప్రజలకు కూడా మద్యం గురించిన వివరాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించాం. ప్రతి బ్యాచ్ మద్యాన్ని 9 రకాలుగా పరీక్షించిన తర్వాతనే మార్కెట్లో అందుబాటు లోకి తీసుకొస్తున్నాం. నవోదయం 2.0 ప్రారంభించి రాష్ట్రంలో నాటుసారాను పూర్తిగా నిర్మూలించాం. ఈగిల్ టీమ్స్ ద్వారా గంజాయిని నిర్మూలించాం. గత ఐదు సంవత్సరాల పాటు మద్యం డిజిటల్ పేమెంట్స్ కేవలం 0.6 శాతం ఉండగా.. ప్రస్తుతం 40 శాతానికి పెంచాం. రాష్ట్రంలో జరుగుతున్న పారదర్శకమైన పాలనపై బురద జల్లడమే లక్ష్యంగా వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారు. అందుకు మొలకలచెరువు, ఇబ్రహీంపట్నం ఘటనలు నిదర్శనం. ప్రభుత్వంపై నింద మోపేందుకు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేలా కల్తీ మద్యం తయారు చేశారు. ఈ దుర్మార్గంలో మాజీ మంత్రులు భాగస్వాములుగా ఉండడం అత్యంత జుగుప్సాకరం. రాష్ట్రంలో ఎక్సైజ్ వ్యవస్థను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాల ఎక్సైజ్ అధికారులు వచ్చి ఇక్కడి మద్యం పాలసీని అధ్యయనం చేయడం అందుకు నిదర్శనం. మద్యం అక్రమాలకు పాల్పడి.. కూటమి ప్రభుత్వంపై నిందలేస్తామని ప్రయత్నిస్తే సహించేది లేదు. ఎంతటివారున్నా అందరిపైనా చర్యలు తప్పకుండా తీసుకుంటాం' అని మంత్రి రవీంద్ర హెచ్చరించారు.

అనంతరం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... మద్యం కుంభకోణం రూ.3,200 కోట్లుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కానీ వాస్తవంలో రూ.10 వేల కోట్లకు పైగా ఉండే అవకాశం లేకపోలేదని, విచారణను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

### క్రాప్ డైవర్షన్‌కు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ

# రైతుల ఆదాయవృద్ధే లక్ష్యం

- **హార్టికల్చర్ హబ్ దిశగా 15 లక్షల హెక్టార్లలో క్రాప్ డైవర్షన్ ప్రణాళిక**
- **భూగర్భ జలాల పరిరక్షణ, ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం**
- **విపత్తుల బారిన పడకుండా ఖరీఫ్ రెండు నెలల ముందుకు... రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు**
- **క్రాప్ డైవర్షన్, మద్దతు ధరలు, సేంద్రియ వ్యవసాయం, కౌలు రైతుల రుణాలపై అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమగ్ర వివరణ**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వరి పంట సాగు విస్తీర్ణాన్ని సమతుల్యం చేస్తూ రైతులను లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల వైపు దారితీసే స్పష్టమైన విధానాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అసెంబ్లీలో తెలిపారు. క్రాప్ డైవర్షన్, మద్దతు ధరలు, సేంద్రియ వ్యవసాయం, కౌలు రైతుల రుణాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. 2025-26 క్రాప్ ఇయర్‌కు రాష్ట్రంలో వరి సాగు చేస్తున్న రైతులు మొత్తం 38.97 లక్షల మంది ఉన్నారని... అందులో ఖరీఫ్ 26.94 లక్షలు, రబీ 12.03 లక్షల మంది ఉన్నారని వెల్లడించారు. అధిక వరి సాగు ప్రాంతాల్లో భూగర్భ జలాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనె గింజల వంటి పంటలను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు, నాణ్యమైన విత్తనాల సరఫరా, సాంకేతిక మార్గదర్శకాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు.

2025-26 సంవత్సరానికి సర్టిఫైడ్ సీడ్ ఉత్పత్తి ప్రణాళిక అమలు చేస్తున్నామని, ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల ద్వారా ఆధునిక విత్తనాలను రైతులకు అందిస్తున్నామని తెలిపారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, మార్కెట్ అవసరాలు, నీటి లభ్యత నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణ అత్యవసరమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తయ్యాయని, సాగునీటి లభ్యత పెరిగినప్పటికీ వరిపై అధిక ఆధారపడటం రైతులకు గిట్టుబాటు కాదని తెలిపారు. వరిని పూర్తిగా మానేయాలని ప్రభుత్వం చెప్పట్లేదని, అయితే పాత వంగడాలకు బదులు నాణ్యమైన, ఎగుమతులకు



అనుకూలమైన కొత్త వంగడాలను ప్రోత్సహిస్తున్నామని స్పష్టం చేశారు. మొదటి దశలో రాయలసీమ జిల్లాల నుంచి ప్రకాశం జిల్లా వరకు 15 లక్షల హెక్టార్లలో క్రాప్ డైవర్షన్ చేపట్టి హార్టికల్చర్ హబ్‌లుగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా 30,000 కోట్లు, ప్రైవేట్ రంగం ద్వారా 70,000 కోట్లు సమీకరించి హార్టికల్చర్ అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తున్నామని వెల్లడించారు. సంవత్సర కాలంలో రైతులకు వరి పంటలో ఎకరాకు సుమారు రూ.6వేలు మాత్రమే వస్తుండగా... కంది పంటకు రూ.26వేలు, మినుము పంటకు రూ.21వేలు, జొన్న పంటకు రూ.16వేలు, పామాయిల్ పంటకు రూ.1.50 లక్షలు లాభం వస్తుందని వివరించారు. డైవర్షన్‌కు ముందుకొచ్చే రైతులకు పామాయిలు ఉచిత మొక్కలు, సాంకేతిక సలహాలు, డ్రిప్, స్ప్రింక్లర్ సదుపాయాలు కల్పించి, పండించిన పంటలను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. మొక్కజొన్నకు రూ.2,400 మద్దతు ధర ప్రకటించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో 90శాతం నీటి నిల్వలు ఉన్నందున ఖరీఫ్ సాగును రెండు నెలలు ముందుకు తీసుకురావాలని, మే నెలలో ఖరీఫ్ ప్రారంభమయ్యేలా ప్రతి గ్రామంలో ప్రత్యేక క్యాంపెయిన్లు నిర్వహిస్తున్నామని, ఎమ్మెల్యేలు రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి పిలుపునిచ్చారు. కౌలు రైతుల విషయానికొస్తే... 9.13 లక్షల మందికి సీసీఆర్‌సీ కార్డులు జారీ చేసి రూ.4,474 కోట్లు రుణాలుగా మంజూరు చేశామని వెల్లడించారు. రైతుల ఆదాయ వృద్ధి, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీలో స్పష్టం చేశారు.

### స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా

## ప్రజలకు మెరుగైన సేవలు

**- ఉద్యోగులందరికీ ప్రమోషన్లు కల్పిస్తాం**

**- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**



అమరావతి (చైతన్యరథం): స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తున్నామని ఆ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలుగా పేరు మార్పు బిల్లు ఆమోదం సందర్భంగా శాసనమండలిలో మంత్రి మాట్లాడారు. ఈ కార్యాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. వీటిల్లో పని చేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పిస్తామన్నారు. స్వర్ణ గ్రామం, వార్డు కార్యాలయాల పర్యవేక్షణకు మూడంచెల వ్యవస్థ తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో లోప భూయిష్టంగా ఉన్న వ్యవస్థను కూటమి ప్రభుత్వంలో పటిష్టంగా తీర్చిదిద్దుతున్నాం. పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు ఇచ్చామని మంత్రి చెప్పారు.

### పెండింగులో 32,970 రెవెన్యూ కేసులు

## పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ

- **కుమ్మక్కయిన అధికారులపై చర్యలు**
- **శాసనసభలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఫిబ్రవరి 10వ తేదీ నాటికి 32,970 రెవెన్యూ కేసులు పెండింగులో ఉన్నాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. 2005 వరకు 4 కేసులు మాత్రమే పెండింగులో ఉండగా... 2006 నుంచి 2010 వరకు 204 కేసులు, 2011 నుంచి 2015 వరకు 1809 కేసులు, 2016 నుంచి 2020 వరకు 17,291 కేసులు, 2021 నుంచి 2025 వరకు 12,434 కేసులు, 2026 నుంచి ఇప్పటివరకు 1228 కేసులు పెండింగుల్లో ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న వివిధ



చర్యల కారణంగా నమోదవుతున్న కేసుల సంఖ్య చాలా తక్కువగా ఉందని తెలిపారు. హైకోర్టులో నమోదైన కేసుల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో లైజనింగ్ ఆఫీసర్లను నియమించామని చెప్పారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ నాయకత్వంలో లీగ్ సెల్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ లీగల్ సెల్ జిల్లాకు సంబంధించిన కోర్టు కేసులను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తోందన్నారు. కోర్టు కేసుల నిర్వహణ కోసం రెవెన్యూ శాఖ ఆంధ్రప్రదేశ్ ఆన్‌లైన్ లిటిగేషన్ కేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ పోర్టల్‌ను సమర్థవంతంగా ఉపయోగిస్తోందన్నారు. ఈ వ్యవస్థ వల్ల జిల్లా అధికారులకు, ప్రభుత్వ ప్లీడర్లకు మధ్య సమన్వయం పెరిగిందని, దీనివల్ల చాలా కేసులు ప్రారంభ దశలోనే పరిష్కారం అవుతున్నాయని చెప్పారు. అయితే భూ వివాద కేసుల పరిష్కారంలో ఎవరైనా అధికారులు తప్పు చేస్తే సహించేది లేదన్నారు. లైజనింగ్ ఆఫీసర్లు కుమ్మక్కయినట్టు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భూ వివాదాల్లో రికార్డులను తారుమారు చేసిన కొందరు అధికారులపై ఇప్పటికే చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. కోర్టు కేసులను మరింత సమర్థవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## నేతన్నలకు నిరంతర ఉపాధే లక్ష్యం

- **రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత**
- **సచివాలయంలో చేనేత స్టాళ్లు ప్రారంభం**
- **50 శాతం డిస్కౌంట్లపై చేనేత ఉత్పత్తుల అమ్మకాలు**

అమరావతి (చైతన్యరథం): జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ఆప్కో ప్రత్యేక చేనేత స్టాళ్లను ప్రారంభించామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రంలో తయారై ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పట్టు చీరలు, ఇతర చేనేత చీరలు, రెడీమేడ్ వస్త్రాలను 50శాతం డిస్కౌంట్‌పై విక్రయిస్తామన్నారు. నిరంతరం ఉపాధి కల్పించాలన్న లక్ష్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్ర సచివాలయంలోని నాలుగు బ్లాక్ వద్ద మూడు చేనేత స్టాళ్లను మంత్రి సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాళ్లలో ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర సచివాలయ మహిళా ఉద్యోగుల వినతి మేరకు ప్రత్యేక చేనేత స్టాళ్లను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని చేనేత ఉత్పత్తులను 50శాతం రాయితీపై విక్రయిస్తామన్నారు. ఈ నెల పదో తేదీ వరకు స్టాల్స్‌ను కొనసాగిస్తామన్నారు. ఇందులో ప్రఖ్యాతిగాంచిన వెంకటగిరి, గద్వాల్, మదనపల్లె, ఉప్పాడ, ధర్మవరం, మంగళగిరి పట్టు, కాటన్ చీరలు, షర్టులు, ఇతర రెడీమేడ్ చేనేత వస్త్రాలను విక్రయిస్తామన్నారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ అమలు చేస్తామన్నారు. నేతన్నల వ్యక్తిగత అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లు, చేనేత బజార్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో వారం పాటు ఏర్పాటు చేనేత స్టాళ్లకు విశేష స్పందన లభించిందన్నారు. మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వారి అనుచరులు, ఉద్యోగులు చేనేత వస్త్రాల కొనుగోలుకు ముందుకొచ్చారన్నారు. సచివాలయంలో ఏర్పాటుచేసిన స్టాళ్లకు ఉద్యోగుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచి, నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా,



ఇతర అధికారులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, పేరెపి ఈశ్వర్, ఎం.ఈశ్వర్, రాష్ట్ర సచివాలయ మహిళా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు దుర్గ, సత్యవతి, సునీత, కవిత, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్రీడా రంగానికి మహర్దశ

**బడ్జెట్‌లో కేటాయింపులపై మంత్రి మండిపల్లి హర్షం**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో క్రీడా రంగాన్ని పునరుద్ధరించి, క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. క్రీడా రంగంలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ సంకల్పమని, క్రీడాకారుల సంక్షేమం, శిక్షణకు మొదటి ప్రాధాన్యమిస్తామన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో క్రీడలకు ప్రాధాన్యతమిస్తూ నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రిజర్వేషన్ల పెంపు: క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న రిజర్వేషన్లను 2% నుంచి 3%కి పెంచుతూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది.

డీఎస్సీలో క్రీడా కోటా: రానున్న డీఎస్సీ నియామకాల్లో క్రీడా కోటా కింద 420 పోస్టులను కేటాయించినట్టు మంత్రి వెల్లడించారు.

ఖేలో ఇండియా నిధులు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషితో కేంద్రం నుండి రూ.76 కోట్ల ఖేలో ఇండియా నిధులను సమీకరించినట్టు తెలిపారు.

మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా క్రీడల అభివృద్ధికి రూ.24 కోట్లు కేటాయింపు.

9 క్రీడా వికాస కేంద్రాల నిర్మాణం కొనసాగింపు. కొత్త కేవీకేల నిర్మాణం కోసం మరో రూ.29 కోట్ల ప్రతిపాదనలు.

అమరావతి స్పోర్ట్స్ సిటీ: రాజధాని అమరావతిలో ప్రపంచస్థాయి 'స్పోర్ట్స్ సిటీ' నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జాతీయ క్రీడల నిర్వహణకు కార్యచరణ ప్రారంభమైందని మంత్రి స్పష్టం చేశారు.

మూడు జోన్లుగా విభజన: క్రీడల అభివృద్ధి కోసం రాష్ట్రాన్ని తిరుపతి, అమరావతి, విశాఖపట్నం కేంద్రాలుగా మూడు జోన్లుగా విభజించి ప్రణాళికలు సిద్ధం చేశారు.

ఉద్యోగ అవకాశాలు: గ్రూప్-1, గ్రూప్-2 వంటి ఉన్నత స్థాయి ఉద్యోగాల్లోనూ క్రీడాకారులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.

గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని పూర్తిగా విస్మరించిందని, క్రీడాకారుల భవిష్యత్తును మరుగున పడేసిందని మంత్రి విమర్శించారు. దానికి భిన్నంగా, ఇప్పుడు గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి, వారికి నగదు ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అన్ని నియోజకవర్గాల్లో సీఎస్ఆర్ నిధులతో క్రీడల్లో పెట్టుబడులు పెంచుతామని వివరించారు.

## మార్చిలోనే ముదురుతున్న ఎండలు

***ఏప్రిల్, మే నెలల్లో మరింత తీవ్రత..***

***అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక***

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. మార్చి ఆరంభంలోనే మధ్యాహ్నం వేళ బయట అడుగుపెట్టాలంటేనే జనం భయపడుతున్నారు. సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రాణనష్టం జరగకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

భారత వాతావరణ శాఖ బులిటెన్ ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచి మే వరకు ఎండల తీవ్రతతో పాటు వడగాల్పుల ప్రభావం కూడా అధికంగా ఉండనుంది.

మార్చిలో అధిక ఉష్ణోగ్రతలు: శ్రీకాకుళం, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, కడప జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వేడి నమోదయ్యే అవకాశం ఉంది.

వడగాల్పుల ప్రభావం: గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

ప్రభుత్వ ముందస్తు చర్యలు: ప్రాణనష్టం జరగకుండా విపత్తుల నిర్వహణ సంస్థ అన్ని జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది.

నిరంతర పర్యవేక్షణ: స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ ద్వారా ఉష్ణోగ్రతలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

ముందస్తు సమాచారం: రెండు రోజుల ముందే మండల స్థాయి అధికారులకు, ప్రజలకు వడగాల్పుల హెచ్చరికలు జారీ చేయనున్నారు.

ఎండలు, వడగాల్పుల సమాచారం కోసం టోల్‌ఫ్రీ నంబరు: 112, 1070, 18004250101 నెంబర్లను సంప్రదించవచ్చు.

ఎండ దెబ్బ నుంచి రక్షణ పొందడానికి ప్రఖర్‌జైన్ కింది జాగ్రత్తలు సూచించారు.

బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా గొడుగులు వెంట తీసుకెళ్లాలి. తెల్లని, వదులైన కాటన్ వస్త్రాలు ధరించాలి. టోపీలు, కర్చీఫ్, నాణ్యమైన సన్ గ్లాసెస్ వాడాలి.

డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి సరిపడా మంచినీరు, ఓఆర్ఎస్, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం తీసుకోవాలి.

గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు, వృద్ధులు మధ్యాహ్నం వేళ ఇళ్లలోనే ఉండాలి.

ఇంటిపై కప్పులకు వైట్ పెయింట్ వేయడం, ఇంట్లో మొక్కలు పెంచడం ద్వారా వేడిని తగ్గించుకోవచ్చు. వంటగదిలో గాలి ఆడేలా కిటికీలు తెరిచి ఉంచాలి.

కుములోనింబస్ మేఘాల వల్ల అకస్మాత్తుగా వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున, అటువంటి సమయంలో చెట్ల కింద ఉండరాదు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**బడ్జెట్‌లో కేటాయింపులపై మంత్రి వాసంశెట్టి సుభాష్ హర్షం**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. 2026-27 వార్షిక బడ్జెట్‌లో కార్మిక శాఖకు రూ.735 కోట్లు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల కోసం అమలు చేయబోయే పలు కీలక సంక్షేమ పథకాలు, భద్రతా చర్యలను ఆయన వెల్లడించారు.

రికార్డు స్థాయిలో కేటాయింపులు: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను కార్మిక సంక్షేమం కోసం ప్రభుత్వం రూ. 735 కోట్లను కేటాయించింది.

ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా నమోదు: రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికులందరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా 'ఈ-శ్రమ్' పోర్టల్‌లో వారి నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు.

చంద్రన్న బీమా పునరుద్ధరణ: కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రమాద



బీమా, వైద్య సదుపాయాలను మెరుగుపరుస్తామని, గతంలో నిలిచిపోయిన సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.

మహిళా కార్మికులకు ప్రాధాన్యం: మహిళా కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, పని ప్రదేశాల్లో వారికి రక్షణ, సమాన వేతనం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

నైపుణ్యాభివృద్ధి: కార్మికులకు అత్యాధునిక రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు.

వైద్య సౌకర్యాలు: రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల కోసం ఉచిత ఆరోగ్య పరీక్షలు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు ఈఎస్ఐ ఆసుపత్రుల ఆధునికీకరణకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

కార్మికుల భద్రత: ప్రమాదకర పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేస్తామని, నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములైన కార్మికుల హక్కులను కాపాడేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. కార్మిక శాఖ సేవలను డిజిటల్ విధానంలోకి తెచ్చి పారదర్శకతను పెంచుతాం." అని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి కుటుంబాలకు అండగా నిలవడమే ఈ బడ్జెట్ ప్రధాన ఉద్దేశ్యమని మంత్రి పేర్కొన్నారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న దేవదాయ శాఖ మంత్రి ఆనం

***మహాకుంభాభిషేక ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష***

విజయవాడ (చైతన్యరథం): పవిత్ర పుణ్యక్షేత్రమైన విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మను రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.



**మహాకుంభాభిషేక ఏర్పాట్ల పరిశీలన**

ఈ నెల 6, 7, 8 తేదీల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న మహాకుంభాభిషేక మహోత్సవ ఏర్పాట్లను మంత్రి స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వేడుకను వైభవంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తుల సౌకర్యం, ఆలయ అభివృద్ధి. మహాకుంభాభిషేకం విజయవంతమే లక్ష్యంగా పనులను వేగవంతం చేయాలని అధికారులను గట్టిగా ఆదేశించారు.

**మాస్టర్ ప్లాన్ అమలుపై ప్రత్యేక సమీక్ష**

అనంతరం ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆలయ అభివృద్ధి పనులపై సమీక్షించారు. దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో చేపట్టాల్సిన ఇంజనీరింగ్ పనులు, మాస్టర్ ప్లాన్ అమలుపై సుదీర్ఘంగా చర్చించారు. గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తక్షణమే అమలు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. మాస్టర్ ప్లాన్‌ను వేగంగా పూర్తిచేసి, భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎమ్మెల్యే సుజనాచౌదరి, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్‌లాల్, దేవదాయ శాఖ కమిషనరు రామచంద్రమోహన్, చీఫ్ ఇంజనీర్ శేఖర్, ఆలయ కమిటీ చైర్మన్ బొర్రా గాంధీ, ఈవో రామారావు (శీనా నాయక్), ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిది

**రామాయపట్నం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ప్రారంభోత్సవంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

రామాయపట్నం (చైతన్యరథం): "మీ సొంత ఇళ్లను, గ్రామాలను వదులుకుని రామాయపట్నం పోర్టు నిర్మాణానికి సహకరించిన నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిది. మీ త్యాగాల పునాదులపైనే ఈ పోర్టు నిర్మాణం జరుగుతోంది" అని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే అంటూరు నాగేశ్వరరావుతో కలిసి పునరావాస కాలనీని ప్రారంభించి నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరాలను తలపించేలా నిర్వాసితుల కోసం ప్రభుత్వం నిర్మించిన ఈ కాలనీలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించినట్టు మంత్రి తెలిపారు.

మెరుగైన వసతులు: వెడల్పాటి సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, నిరంతర విద్యుత్ సరఫరా, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, ఆర్వో ప్లాంట్ల ద్వారా రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించారు.

సామాజిక భవనాలు: కాలనీలోనే కమ్యూనిటీ హాలు, పాఠశాల, అంగన్వాడీ సెంటర్, ఆరోగ్య ఉప కేంద్రం, దేవాలయాల నిర్మాణం.

ఇళ్ల స్థలాలు: ప్యాకేజీలో భాగంగా ప్రతి కుటుంబానికీ ఇల్లు నిర్మించుకోవడానికి 5 సెంట్ల స్థలాన్ని కేటాయించారు.

రామాయపట్నం పోర్టును సుమారు రూ.5వేల కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ పోర్టుగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వివరించారు.

నిధుల వ్యయం: ఇప్పటికే పోర్టు కోసం రూ.1,800 కోట్లు ఖర్చు చేయగా 77శాతం పనులు పూర్తయ్యాయి.

ఉపాధి కల్పన: పోర్టు పూర్తయితే ఆరువేల మందికి ప్రత్యక్షంగా,



60వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. స్థానిక యువత కోసం ప్రత్యేక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

'మత్స్యకారులకు జీవనోపాధి దెబ్బతినకుండా రాముడు పాలెం, మూర్తిపాలెం వద్ద ఫిషింగ్ జెట్టీలను అభివృద్ధి చేస్తున్నాం. గత ప్రభుత్వం పోర్టు పనులను నిర్లక్ష్యం చేసింది. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మళ్లీ పాత కంపెనీలతో మాట్లాడి పనులను పట్టాలెక్కించారు. ఎమ్మెల్యే అంటూరు నాగేశ్వరరావు కోరినట్టుగా మూడు మండలాలను కలిపే ఉలవపాడు-రావులపాడు రోడ్డును త్వరలోనే అభివృద్ధి చేస్తాం. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుం డా ఇచ్చిన మాట ప్రకారం అన్ని వసతులతో ఈ కాలనీని నిర్మించాం. బీపీసీఎల్ వంటి దిగ్గజ సంస్థలు ఇక్కడకు రావడం వల్ల ఈ ప్రాంతం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుంది." అని మంత్రి జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు.

చైతన్యరథం

## ఏపీ పర్యాటక రంగం ఇక

# 'రాష్ట్ర ఆర్థిక వృద్ధి యంత్రం'



- శాసనసభలో మంత్రి కందుల దుర్గేష్
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదాతో నూతనోత్తేజం
- సినిమా షూటింగ్‌లకు ఏపీలో ఉచిత అనుమతులు
- చిన్న చిత్రాలకు భారీ రాయితీలు
- తిరుపతిని గ్లోబల్ డెస్టినేషన్ హబ్‌గా, విశాఖను, అమరావతిని మెగా టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటన

అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్ల విధ్వంసం నుంచి పర్యాటక, సాంస్కృతిక రంగాలను గట్టెక్కించి ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బుధవారం శాసనసభలో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలపై జరిగిన చర్చకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఏపీ పర్యాటక రంగాన్ని ఇకపై 'రాష్ట్ర ఆర్థిక వృద్ధి యంత్రం'గా అభివర్ణించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టితో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించారని, ఈ క్రమంలో 20 నెలల కాలంలో 117 అవగాహన ఒప్పందాల ద్వారా రూ.19,693 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. అందులో 27 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ అనుమతులు లభించాయని తద్వారా 1,22,637 మంది యువతకు ఉద్యోగ అవకాశాలకు మార్గం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం రూ.6681 కోట్లు విలువైన ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.

థీమాటిక్ సర్క్యూట్లు: రాష్ట్రవ్యాప్తంగా 25కి పైగా థీమాటిక్ సర్క్యూట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రధానంగా తొట్లకొండ, బావికొండ, నాగార్జునకొండ, ఘంటసాల వంటి ప్రాంతాలను బుద్ధిస్ట్ సర్క్యూట్‌లుగా చేయాలని నిర్ణయించామన్నారు. శ్రీశైలం నుంచి హెలికాప్టర్ పర్యాటక సేవలను ప్రారంభించబోతున్నామన్నారు. ఇప్పటివరకు కేంద్రం నుంచి రూ.428 కోట్ల గ్రాంట్లు సాధించి సాస్కీ, ప్రసాద్, స్వదేశీ దర్శన్, సీబీడీడీ తదితర పథకాల ద్వారా అఖండ గోదావరి, గండికోట, సూర్యలంక బీచ్, అహోబిలం, అన్నవరం, సింహాచలం, బొర్రాగుహలు వంటి 8 పర్యాటక ప్రాజెక్టులు చేపట్టి ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. తిరుపతిని గ్లోబల్ డెస్టినేషన్ హబ్‌గా, విశాఖ, అమరావతిలను మెగా టూరిజం హబ్‌లుగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. పాలసీ, పార్ట్‌నర్‌షిప్, ప్రాసెస్ వంటి 3పీ పాలసీతో ముందుకు వెళ్తున్నామన్నారు.

### జాతీయ, అంతర్జాతీయ వేదికపై పర్యాటక వాణి

రాష్ట్రంలోని తిరుపతి, విశాఖ, విజయవాడ, దేశంలోని ఢిల్లీ, ముంబయిల్లో అంతర్జాతీయ స్థాయిలో ఏపీ పర్యాటక గొప్పతనాన్ని తెలిపేలా రీజినల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లు నిర్వహించి ఏపీ పర్యాటక ప్రదేశాల గొప్పతనాన్ని వినిపించామన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ ద్వారా అరసవిల్లి సూర్యనారాయణ స్వామి, మంగళగిరి పానకాల నరసింహస్వామి ఆలయాలకు నిధులు కోరామన్నారు.

### ఏపీకి క్యూ కట్టిన ప్రఖ్యాత సంస్థలు

తాజ్, మేఫెర్, మారియట్, అట్మోస్పియర్ కోర్ తదితర అంతర్జాతీయ సంస్థలు సైతం పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు. ప్రైవేట్ ఇన్వెస్టర్లను ప్రోత్సహించి పెట్టుబడులు ఆయా ప్రాంతాల్లో పెట్టేలా ఎమ్మెల్యేలు సహకరించాలన్నారు.

కేంద్రానికి పలు ప్రతిపాదనలు.. సానుకూల నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాం

విశాఖపట్నంలో లలిత కళా అకాడమీ ప్రాంతీయ కేంద్రం, విజయవాడలోని జీవీఆర్ మ్యూజిక్, డ్యాన్స్ కాలేజీలో కళాక్షేత్ర ఆడిటోరియం నిర్మాణం, ఏపీలో సాహిత్య అకాడమీ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా కోరామన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సూచన మేరకు సూర్యరాయ ఆంధ్ర నిఘంటువును పునర్ముద్రించాలని, భవిష్యత్ తరాలకు అందజేయాల్సిన అవసరాన్ని వివరించామన్నారు. దీనికి కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందన్నారు.

నంది అవార్డుల పునరుద్ధరణకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కసరత్తు చేస్తున్నారని... సీఎం చంద్రబాబు ఆమోదంతో త్వరలోనే తుది ప్రకటన ఉంటుందన్నారు.

### నూతన ఫిల్మ్ పాలసీ - ఫిల్మ్ టూరిజం:

రాష్ట్రంలో సినిమా షూటింగ్‌లకు ఉచిత అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. ఏపీలో రిజిస్టర్ అయిన చిన్న చిత్రాలకు 9% జీఎస్టీ మినహాయింపు, ఏటా 15 లోబడ్జెట్ చిత్రాలకు రూ.10 లక్షల చొప్పున నగదు సబ్సిడీ ఇస్తున్నామన్నారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో జరిగిన చర్చల అనంతరం నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ప్రాంతీయ కేంద్రాన్ని ఏపీలో ఏర్పాటు చేసేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందన్నారు. రాష్ట్రంలో ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

### సభ్యుల సూచనలకు మంత్రి దుర్గేష్ స్పందన

ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మండలి బుద్ధ ప్రసాద్, విష్ణుకుమార్‌రాజు, అయితాబత్తుల ఆనందరావు సూచనలపై మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందించారు. నెల్లూరులోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రానికి పక్కా భవనం, హైదరాబాద్ నుంచి ఏపీకి రావాల్సిన పురావస్తు సంపద సేకరణ, విశాఖ ఫిల్మ్ నగర్ సొసైటీ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ బీచ్ హోదా ఉందని, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రతిపాదన మేరకు ఎస్.యానాం బీచ్‌లాంటి మరికొన్ని బీచ్‌ల్లో శుభ్రత, భద్రత, పర్యావరణం వంటి అంశాలకు పెద్దపీట వేసి బ్లూఫ్లాగ్ బీచ్ గుర్తింపు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

# ఎంపీ అవినాష్‌రెడ్డి అండతో భూమి కబ్జా యత్నం

- రీ-సర్వేలో రికార్డుల తారుమారు
- వారసత్వ భూమిపై వీఆర్వో కన్ను
- ఆన్‌లైన్ రికార్డుల్లో అక్రమ ఎంట్రీలు
- ప్రజావినతుల్లో బాధితుల గోడు





మంగళగిరి(చైతన్యరథం): ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రోద్బలంతో కడపకు చెందిన అశోక్‌రెడ్డి, మహబూబ్ బాషా అనే వ్యక్తులు స్థానిక రెవెన్యూ అధికారులకు భారీగా డబ్బులు ఇచ్చి రికార్డులను తారుమారు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితుడు బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. కడపకు చెందిన బాబు సాహెబ్ తన సమస్యను వివరిస్తూ పులివెందుల పరిధిలోని సర్వే నంబర్ 988-1బీలో 5 ఎకరాల భూమిపై తనకు పూర్తి హక్కులు ఉన్నాయి. అయితే తన సమ్మతి లేకుండానే ఈ భూమిని అక్రమ మార్గాల్లో ఇతరులకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోంది. ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రోద్బ లంతో కడపకు చెందిన అశోక్‌రెడ్డి, మహబూబ్ బాషా అనే వ్యక్తులు స్థానిక రెవెన్యూ అధికారులకు భారీగా డబ్బులు ఇచ్చి రికార్డులను తారుమారు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఏపీటీపీసీ చైర్మన్ వజ్జా బాబూరావు అర్జీలు స్వీకరిం చారు.

### సర్వేయర్ అక్రమాలు

అనకాపల్లి జిల్లా రోలుగుంట గ్రామానికి చెందిన రమణారావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నంబర్ 166/1 తమకు మొత్తం 3.74 ఎకరాల భూమి ఉంది. పాసుపుస్తకం ప్రకారం 1.84 ఎకరాలు ఉండగా అందులో 1.49 ఎకరాలు ఆన్‌లైన్ అయింది. మిగిలిన 0.35 సెంట్లు భూమి ఆన్‌లైన్ కావాల్సి ఉంది. రీ-సర్వే సమయంలో సచివాలయ సర్వేయర్ లక్ష్మణరావు తమ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తప్పుడు లెక్కలతో సర్వే చేశారు. తమకు చెందాల్సిన 35 సెంట్ల భూమిని పక్క వాటాదా రులైన మద్దు వెంకటరమణ, మద్దు లక్ష్మి పేర్ల మీద అక్రమంగా ఆన్‌లైన్ చేశారు. మద్దు వెంకటరమణ, లక్ష్మిలకు డాక్యుమెంట్ల ప్రకారం కేవలం 0.80 సెంట్లు మాత్రమే భూమి కలదని గతంలోనే మండల తహసీల్దార్ గారు ఎండార్స్‌మెంట్ ద్వారా స్పష్టం చేశారు. అయినప్పటికీ రీ-సర్వేలో వారికి అదనంగా భూమిని కట్టబెట్టారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమిని మరొకరి పేరుపై ఆన్‌లైన్ చేశారు

మార్కాపురానికి చెందిన లక్ష్మీనారాయణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ప్రకాశం జిల్లా దొనకొండ మండలం లక్ష్మీనారాయ ణపురంలో సర్వే నంబర్ 193/2లో తమ తాత రామయ్య పేరు మీద ఉన్న 3 ఎకరాల 30 సెంట్ల భూమిని ప్రస్తుతం ఉన్న వీఆర్వో ఆళ్ల శివ అనే వ్యక్తికి అక్రమంగా ఆన్‌లైన్ చేయిస్తున్నారు. తాము అభ్యంతరం తెలిపినా పట్టించుకోవడం లేదు. సర్వే నంబర్ 193/4లో తమ తండ్రి లక్ష్మయ్య పేరు మీద ఉన్న 1 ఎకరా 18 సెంట్ల భూమిని కూడా ఆన్‌లైన్ చేయడంలో జాప్యం చేస్తున్నారు. సర్వే నంబర్ 168లో 76 సెంట్ల బీడు భూమి విషయంలో రికార్డు లలో 'ఇతరులు' అని నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### లంచం అడుగుతున్నారయ్యా

గుంటూరు జిల్లా నల్లపాడుకు చెందిన చిట్టెమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పేరిచర్ల పరిధిలో తమకు 4 ఎకరాల 95 సెంట్ల భూమి ఉంది. ఈ భూమి ప్రస్తుతం ఇతరుల ఆధీనంలో ఉన్నప్పటికీ రికార్డుల ప్రకారం అది తమకే చెందాలి. ఈ భూమిని తమకు అప్పగించాలని కోరగా స్థానిక తహసీల్దారు, వీఆర్వో భారీగా లంచం డిమాండ్ చేస్తున్నారు. తమని భయపెడుతూ భూమిని ఇతరులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### దౌర్జన్యంగా భూమిలో పంట వేశారు

సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం బంగారు చిన్నేపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నంబరు 81లో ఉన్న 14.20 ఎకరాల భూమిపై గత 30 ఏళ్లుగా పెనుకొండ సబ్ కోర్టు, హైదరాబాద్ కోర్టు, అమరావతి హైకోర్టులలో విచారణ జరిగింది. చివరకు ఈ భూమి తమ కుటుంబానికే చెందు తుంది.. తాము దీనిని అమ్ముకోవచ్చు అని ఉన్నత న్యాయస్థానాలు స్పష్టమైన తీర్పునిచ్చాయి. కోర్టు తీర్పును ధిక్కరిస్తూ అదే గ్రామానికి చెందిన నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్యంగా సదరు భూమిలో ఉలవలు వేశారు. నారా యణరెడ్డి కుమారులు మనోహర్, వినోద్ రెడ్డిలు తమ కుటుం బంలోని మహిళలను అసభ్య పదజాలంతో దూషిస్తూ భయాందో ళనలకు గురిచేస్తున్నారు. గతంలో కొత్తచెరువు పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ ఇచ్చినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# అచ్చెన్న సంకల్పానికి సాకారం.. టెక్కలి అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**●రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వాన పల్లె ప్రజల కలలకు సాకారం సార్థకత**

**●ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల నెరవేర్పునకు కృషి**

**●సుమారు ఏడు వందల కోట్ల రూపాయలతో రహదారి పనులు**

**●రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా టెక్కలిని తీర్చిదిద్దేందుకు మహత్తర.. బృహత్తర..ప్రయత్నం**

**●ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయ, సహకారాలతో నిధులు.. శరవేగంగా.. పనులు..**



టెక్కలి (శ్రీకాకుళం) : టెక్కలి నియోజకవర్గంలో రహదారి పనులకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ... కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తనవంతు కృషితో పాటూ వ్యక్తిగతంగా ఎంతో శ్రద్ధ వహించి మారుమూల పల్లెలకు సైతం రహదారులు వేయడంలో సఫలీకృతం అవుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే అనేక పల్లెలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయ, సహకారాలు అందుకుని, పాలన సంబంధం అయిన అనుమతులతో పాటూ నిధుల విడుదలలో మంత్రి అచ్చెన్న కృషి అద్వితీయంగా ఉందని నియోజకవర్గ కూటమి నాయకులు కొనియాడుతున్నారు.

**పల్లెల వాకిట అడుగడుగునా అభివృద్ధి... చిత్తశుద్ధికి నిదర్శనంగా రహదారి పనులు**

గత ప్రభుత్వంలో కేవలం కాలక్షేపంలో భాగంగా మాటలు చెప్పి మారుమూల పల్లెలకు ఏమీ చేయలేదని, కానీ ఇప్పుడు మంత్రి అచ్చెన్న చొరవతో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా టెక్కలిని తీర్చిదిద్దడమే సంకల్పంగా.. అధికారులతో పాటే మిగిలిన వర్గాలూ ఎంతో బాగా పనిచేస్తున్నాయని ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా..సుమారు ఏడు వందల కోట్ల రూపాయలతో గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు పనులు గడిచిన 18 నెలల కాలంలోనే చేపట్టడంతో మంత్రి అచ్చెన్నకు ఉన్న నిర్దుష్ట సంకల్పం ఏంటన్నది నిరూపణ అవుతోంది. అధికారం అందుకున్న అనతి కాలంలోనే అన్ని గ్రామాలకూ రహదారుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్న వైనం అబ్బుర పరుస్తోంది. ఇప్పటికే ఆయన తీసుకున్న శ్రద్ధ కారణంగా సత్ఫలితాలు వస్తున్నాయి.

**ఆదర్శనీయం.. ఆచరణీయం.. సఫలీకృతం కానున్న కృషికి సంకేతం...**

అచ్చెన్న ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి నియోజకవర్గంలో నాలుగు మండలా పరిధిలో 136 పంచాయతీలు, 514 గ్రామాలలో శరవేగంగా పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని పనులు పూర్తై సంబంధిత గ్రామాల ప్రజలలో ఆనందోత్సాహాలు నింపాయి. ఆ..రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న అచ్చెన్నకు నియోజక అభివృద్ధే ప్రథమ ప్రాధాన్యం అని ప్రతిరోజూ నిరూపణలో ఉన్న విషయం. ఇది ఒక శుభపరిణామం. రాష్ట్ర రాజధానిలో వ్యవసాయ శాఖామాత్యులుగా..ఎంత బిజీగా ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధిని ఆయన విస్మరించక పోవడం ఆయన నిబద్ధతకూ, పల్లె ప్రాంతాల అభివృద్ధిపై ఆయనకు ఉన్న శ్రద్ధాసక్తులకూ తార్కాణం. మారుమూల గ్రామాలకు అభివృద్ధి వెలుగులు ఇవ్వడమే లక్ష్యంగా దివంగత నేత ఎర్రన్న స్ఫూర్తితో పనిచేస్తున్న అచ్చెన్న ఇతర నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయంగా ఉన్నారు. నిలుస్తున్నారు.

**దేవాలయాల రహదారులకూ మోక్షం టెంపుల్ బేస్డ్ టూరిజంకు అధిక ప్రాధాన్యం**

ఇదే సమయంలో ప్రధాన దేవాలయాల అభివృద్ధికి అక్కడి చేరుకునేందుకు వీలుగా రహదారుల ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ చర్యలు సఫలీకృతం చేస్తూ ఉన్నారు. ఒకప్పుడు అంటే 2019 - 24 మధ్య కాలంలో గ్రామాల అభివృద్ధిని అస్సలు వైఎస్సార్ కాంగ్రెస్ పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు ఇందుకు విరుద్ధంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను అందుకుని, అందుకు అనుగుణంగా నిధులు తెప్పించి, క్షేత్ర స్థాయిలో అధికారులను పరుగులు తీయిస్తున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి విరుగుడు మందుగా అచ్చెన్న చేస్తున్న కృషి.. పల్లెలకు అభివృద్ధి వెలుగులను ప్రసాదిస్తోంది.

**పల్లె పల్లెకూ రహదారి**

గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు మార్గం..సుగమం.. గత ప్రభుత్వాల నిర్లక్ష్యాల కారణంగా చాలా మంది విద్యార్థులు సైతం సరైన రోడ్డు మార్గం లేక అవస్థపడ్డారు. అలానే గ్రామాలు ఎటువంటి రహదారి సౌకర్యం లేక, ఆరోజు అధికారులను అడిగినా సరైన సమాధానం రాక అభివృద్ధి వెలుగు కానరాక చీకట్లోనే ఉండిపోయాయి. మగ్గిపోయాయి. ఆరోజు విపక్షంలో ఉండి ఎమ్మెల్యే హోదాలో, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో.. అచ్చెన్నాయుడు పోరాటం చేసినా కూడా అధికారులు నిధులు లేవని చేతులెత్తేసేవారు. సంబంధిత అధికారులు వైసీపీ పాలకుల మౌఖిక ఆదేశాలకు అనుగుణంగా..విపక్ష పార్టీలపై వివక్ష చూపేవారు. నిధులు విడుదల చేసేవారు కారు. కానీ ఇవాళ కూటమి ప్రభుత్వం ఇందుకు భిన్నంగా గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి అని భావిస్తూ చర్యలు తీసుకుంటూ నిధులు కేటాయిస్తూ ముందుకు దూసుకువెళ్తుంది. దీంతో మారుమూల గ్రామాల మధ్య రహదారి అనుసంధానత అన్నది పెరిగి, జీవన ప్రమాణాల మెరుగుదల అన్నది ఎంతో సుసాధ్యం అవుతోంది.



# రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పూసపాటిరేగ జామియా మసీదులో బుధవారం ఉదయం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ముస్లిం పెద్దలు షేక్ రామ్ సాహెబ్, షేక్ ఖాసీం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అల్లా దయ, కృప ప్రజలందరిపైనా ఉండాలని ప్రార్థించినట్లు కలిశెట్టి చెప్పారు. ముస్లింల సమస్యలు తెలుసుకొని, అర్జీలు స్వీకరించి, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా ముస్లిం జేఏసీ కన్వీనర్ సలీం, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# ఆనంద్ మహింద్రాను కదిలించిన గుంటూరు మిర్చి వీడియో

**● మంత్రి నారా లోకేష్ వీడియోకు స్పందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త**



గుంటూరు మిర్చి సాగు అద్భుత దృశ్యాలపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ మధ్య సోషల్ మీడియా వేదికగా జరిగిన ఆసక్తికర చర్చ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. గుంటూరు జిల్లాలో మిరపకాయలను ఆరబోసిన దృశ్యాలను డ్రోన్ ద్వారా చిత్రీకరించిన వీడియోను ఆనంద్ మహీంద్రా షేర్ చేశారు. పైనుంచి చూస్తుంటే ఎర్రటి తివాచీ పరిచినట్లున్న ఈ దృశ్యం ప్రకృతి సిద్ధమైన హోలీ రంగుల పండుగను తలపిస్తోందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ అద్భుతమైన దృశ్యాన్ని కేవలం వ్యవసాయానికే పరిమితం చేయకుండా, ఏపీ ప్రభుత్వం దీనిని ఒక పర్యాటక ఆకర్షణగా మార్చాలని ఆనంద్ మహీంద్రా సూచించారు. శీతాకాలంలో జరిగే ఈ పంట కోత సమయాన్ని పర్యాటక సీజన్‌గా మార్చవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. నేల మీద నుంచి చూస్తే ఈ అందం కనిపించకపోవచ్చని, అందుకే పర్యాటకుల కోసం హాట్ ఎయిర్ బెలూన్ రైడ్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని, అలాగే స్థానిక సంగీత, నృత్య ప్రదర్శనలతో ఒక ఫెస్టివల్‌లా దీనిని నిర్వహించవచ్చని అద్భుతమైన ఐడియాలను ఇచ్చారు.

ఆనంద్ మహీంద్రా సూచనలపై మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందిస్తూ సానుకూలంగా సమాధానమిచ్చారు. గుంటూరు మిర్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, వేల మంది రైతుల కష్టానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఈ రంగుల దృశ్యాన్ని పర్యాటక పరంగా ఎలా అభివృద్ధి చేయవచ్చో పరిశీలించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు లోకేష్ విజ్ఞప్తి చేశారు. మహీంద్రా ఇచ్చిన సలహాలు స్థానిక రైతుల ఆదాయాన్ని పెంచేందుకు దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అదే సమయంలో మంత్రి లోకేష్ చమత్కారంగా మరో ప్రతిపాదన కూడా చేశారు. భవిష్యత్తులో ఏపీపై డ్రోన్ విజువల్స్ తీసినప్పుడు కేవలం వ్యవసాయ క్షేత్రాలే కాకుండా.. రాష్ట్రంలో రాబోయే మహీంద్రా ఆటో ఫ్యాక్టరీ, డిఫెన్స్ ఎస్టాబ్లిష్‌మెంట్స్, ఏరోస్పేస్ పార్కులు కూడా ఆ డ్రోన్ కెమెరాల్లో కనిపించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పారిశ్రామికంగా కూడా ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి చెందుతోందో ప్రపంచానికి చూపించాలనే తన ఆకాంక్షను ఆయన వెల్లడించారు.

# విజయవాడ నుంచి కర్నూలుకు ప్రయాణం రెండు గంటలే... రైల్వేశాఖ ప్రతిపాదనలు

**● విజయవాడ-విశాఖ మధ్య బుల్లెట్ ట్రైన్ ప్రతిపాదన సిద్ధమవుతోంది... విజయవాడ నుంచి కర్నూలుకు రెండు గంటల్లోనే చేరుకోవచ్చు**

ఆంధ్రప్రదేశ్ ప్రయాణ ముఖ చిత్రం పూర్తిగా మారిపోబోతోంది. రాష్ట్రంలోని ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించడమే కాకుండా, మారుమూల ప్రాంతాలకు, పుణ్య క్షేత్రాలకు రైలు సౌకర్యం కల్పించేలా రైల్వే శాఖ ఒక భారీ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసింది. ముఖ్యంగా బులెట్ రైళ్లు, సమీ హైస్పీడ్ రైళ్లు, కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన ఫైనల్ లొకేషన్ సర్వే కోసం రైల్వే అధికారులు బోర్డుకు ప్రతిపాదనలు పంపారు. అక్కడి నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే పనులు ప్రారంభంకానున్నాయి.

**విజయవాడ - విశాఖ మధ్య హైస్పీడ్ ప్రయాణం**

రాష్ట్రంలో అత్యంత రద్దీగా ఉండే విజయవాడ, విశాఖ మధ్య ప్రయాణం ఇకపై మరింత వేగంగా సాగనుంది. ఈ రెండు నగరాల మధ్య బుల్లెట్ రైలు నడిపేందుకు హైస్పీడ్ రైల్ కారిడార్‌ను రైల్వే శాఖ ప్రతిపాదించింది. సుమారు 350 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ కారిడార్ ఏలూరు, రాజమండ్రి, కాకినాడ మీదుగా వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు.

ఈ రైలు అందుబాటులోకి వస్తే గరిష్టంగా గంటకు 320 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఇది కేవలం ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా, అమరావతి- విజయవాడ- విశాఖ ప్రాంతాలను కలుపుతూ, భవిష్యత్తులో హైదరాబాద్- అమరావతి- చెన్నై కారిడార్‌కు అనుసంధానంకానుంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ కారిడార్లను కేంద్రం ప్రకటించగా అందులో ఏపీ మీదుగా వెళ్లే హైదరాబాద్ - చెన్నై, హైదరాబాద్- బెంగళూరు, చెన్నై - బెంగళూరు కారిడార్లతో ఇప్పుడు నాలుగో కారిడార్ కూడా చేరనుంది.

**విజయవాడ నుంచి కర్నూలు రెండు గంటల్లోనే...**

రాయలసీమ, కోస్తా ఆంధ్రను కలిపే కీలక మార్గంలో కూడా భారీ మార్పులు రానున్నాయి. ప్రస్తుతం విజయవాడ నుంచి కర్నూలుకు నేరుగా వెళ్లే రైలు సౌకర్యం లేదు. ప్రయాణికులు డోన్ లేదా నంద్యాల వద్ద రైలు దిగి మరో రైలు ఎక్కాల్సి వస్తోంది. ఈ ఇబ్బందులు తొలగిస్తూ విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్ రైలు కారిడార్‌ను ప్రతిపాదించారు. ఈ కొత్త లైన్ గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, కంభం, నంద్యాల మీదుగా సుమారు 350 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. సెమీ హైస్పీడ్ రైళ్లు గంటకు 220 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. కాబట్టి భవిష్యత్‌లో విజయవాడ నుంచి కర్నూలుకు కేవలం 2 గంటల్లోనే చేరుకునే అవకాశం ఉంటుంది. ఇది వ్యాపారవేత్తలకు, విద్యార్థులకు, సాధారణ ప్రయాణికులకు ఒక గొప్ప వరంగా మారనుంది.

# ఆదర్శప్రాయంగా ఏపీ విద్యావ్యవస్థ

**● అసెంబ్లీ చర్చలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెల్లడి**




వినుకొండ (చైతన్యరథం): దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలు చేస్తున్న విద్యావిధానం ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శాసన సభ సమావేశాల్లో బుధవారం మానవవనరుల అభివృద్ధి, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖలపై జరిగిన చర్చలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల ద్వారా విద్యాప్రమాణాలు గణనీయంగా పెరిగాయని జీవీ వెల్లడించారు. విద్యారంగ నాణ్యతా ప్రమాణాల్లో వైసీపీ హయాంలో 19వ స్థానంలో ఉన్న రాష్ట్రంలో నేడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కృషితో 3వ స్థానంలో నిలిచామన్నారు. దేశంలో నెం.1స్థానం సాధించటమే లక్ష్యంగా రాష్ట్రంలో విద్యాశాఖ ముందుకెళుతుందని జీవీ స్పష్టం చేశారు. రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికివందనం పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాలకు విద్యనందించేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందని, డ్రాపౌట్స్ తగ్గించటంలో గొప్ప ప్రభావం చూపిందన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పేరుతో ఇంటికి ఒకరికి కూడా ఇవ్వలేకపోతే కూటమి ప్రభుత్వం ఇంటిలో ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు ఒక్కొక్కరికి రూ. 15వేలు తల్లికి వందనం నగదు అందించి ఆకుటుంబాల్లో విద్యాజ్యోతులు వెలిగించేందుకు కారణమైందన్నారు. తల్లికి వందనం మొదటి విడతలో అందని వారికి గ్రామ సచివాలయాల ద్వారా వారికి తిరిగి అందించి శభాష్ అనిపించుకున్నామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షాఫలితాలు గణనీయంగా పెరిగాయన్నారు. గతంలో 69.76 శాతంగా ఉన్న ఉత్తీర్ణతను ప్రభుత్వ కృషితో 81.14 శాతంకు పెరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం జీవో.117 ద్వారా రాష్ట్రంలో 4,234 పాఠశాలలు మూసివేస్తే, సుమారు 12లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు దూరమయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జీవో. 117జీవోను రద్దు చేశామని, పాఠశాలలను పునరుద్ధరించటమేకాక, పాఠశాలలను కళాశాలలుగా అప్డేడ్చేశామని జీవీ వివరించారు. విదేశీ విద్య వైసీపీ హయాంలో నామమాత్రంగా కేవలం 113 మందికే అందించగా, కూటమి ప్రభుత్వం ఐదేళ్ళపాటు 4,923 మందికి విదేశీవిద్య అవకాశం కల్పించిందని, ఇది బీసీ, ఎస్సీ, ఎస్టీలకు గొప్పవరమన్నారు. జూనియర్ లెక్చరర్లకు గతంలో 1 గంటలకు రూ.150లుగా ఉన్న వేతనం రూ.375లకు పెంచి కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. గతంలో యూనివర్సిటీ వీసీల నియామకం గతంలో ఇష్టారాజ్యంగా ఉండగా, నేడు ఉత్తమ ప్రొఫెసర్లకు వీసీలుగా అవకాశాలు లభించాయన్నారు. గత ప్రభుత్వంలో పాఠశాలలు, కాలేజీలు అసాంఘిక కార్యక్రమాలు, డ్రగ్స్కు కేంద్రంగా మారితే కూటమి ప్రభుత్వం డ్రగ్స్ ఈగల్ టీం ద్వారా సమూల మార్పులు తెచ్చిందన్నారు. మెగా పేరంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించి నాణ్యతా ప్రమాణాలు పెంపుకు దోహదం చేశారని, సుమారు 53.40 లక్షల మంది పేరంట్స్ ఒకే రోజు సమావేశమవటం, విద్యార్థుల భవిష్యతు బాటలు వేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేషను చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అభినందించారు. ప్రతి శనివారం నో బ్యాగ్ ద్వారా పిల్లలకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తిని పెంపొందించేందకు, వ్యక్తిత్వ వికాశానికి దోహదం చేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం రద్దు చేయగా, మధ్యాహ్నం భోజనం కావాలని వినుకొండ విద్యార్థులు మంత్రి లోకేషు వాట్సప్ చేయగానే వెంటనే స్పందించి మధ్యాహ్న భోజనం పథకంను పునరుద్ధరించటం లోకేష్ పాలనకు అద్దం పడుతుందన్నారు జీవీ. టీచర్లకు ఓరియంటేషన్ కార్యక్రమం ద్వారా శిక్షణ ఇచ్చి ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ట్రైన్ ది ట్రైనర్ కార్యక్రమం నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహదపడుతుందని, బ్రిడ్జి కోర్సులు ఏర్పాటు ద్వారా ఎంతో వెసులుబాటు కలుగుతుందని అన్నారు జీవీ. విద్యారంగం సమూల మార్పుతో ఉన్నత విలువలతో ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా మంత్రి నారాలోకేష్కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వేట్లపాలెంలో పేలుడు ఘటనలో 25కి చేరిన మృతుల సంఖ్య

వేట్లపాలెం బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ప్రమాద ఘటనలో మరొకరు మరణించారు. బుధవారం కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ వీర శ్రీను (39) కన్నుమూశారు. దీంతో ఈ ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 25కు చేరింది. మంగళవారం ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లోవరాజు మరణించిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మిగిలిన ఐదుగురు క్షతగాత్రులకు వైద్య సేవలు కొనసాగుతున్నాయి. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని పోలాల మధ్య ఏర్పాటు చేసిన కేంద్రంలో బాణసంచాను కార్మికులు తయారు చేస్తున్నారు. ఫిబ్రవరి 28వ తేదీన బాణసంచా కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి చికిత్స పొందుతూ ఇద్దరు లోవరాజు, వీర శ్రీను.. మంగళ, బుధవారాల్లో మరణించారు. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మార్చి నుంచే సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు

**● వెల్లడించిన ఏపీఎస్డీఎంఏ సంస్థ**




ష్ట్రంలో రోజు రోజుకూ ఎండలు మండిపోతున్నాయి. ఉదయం నుంచే భానుడు పొగలు కక్కుతున్నాడు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ఈ ఏడాది వేసవి తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశముందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ(ఏపీఎస్డీఎంఏ) అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గతేడాది కంటే ఈసారి కొత్త రికార్డులు సృష్టించే అవకాశముందని ఏపీఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఏపీఎస్డీఎంఏ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచే సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముంది. మార్చి నెలలో శ్రీకాకుళం, ప్రకాశం, మార్కాపురం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, కడప జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉంది. అలాగే కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం జిల్లాల్లో ఎక్కువ రోజులు వడగాలులు వీచవచ్చని అంచనా వేసింది.

మార్చి నుంచి మే నెల వరకు శ్రీకాకుళం, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే ఎక్కువ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముంది. ఇక.. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే వీలుందని చెప్పింది.


ఈ నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఏపీఎస్డీఎంఏ చర్యలు చేపడుతోందని ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. విపత్తుల నిర్వహణ సంస్థ తగు చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు ఎండ తీవ్రతపై ముందస్తుగా హెచ్చరికలు జారీ చేస్తుందని ఆయన అన్నారు. జిల్లా యంత్రాంగం సమన్వయ చర్యలతో ప్రాణనష్టాన్ని తగ్గించగలుగుతుందని చెప్పారు. ఎండలపై మరింత సమాచారం కోసం విపత్తుల సంస్థ టోల్ ఫ్రీ నంబర్లు: 112, 1070, 18004250101లను సంప్రదించాలని సూచించారు.

# భవిష్యత్ తరాలకు ఆద్యుడు సీఎం చంద్రబాబునాయుడు



లభవిష్యత్ తరాలు వారికి అభివృద్ధి ఫలాలు అందించే ఆద్యుడు సీఎం చంద్రబాబు అని, దూర దృష్టితో పాలన సాగిస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాలలో రూ.1కోటి 50లక్షలతో చేపట్టనున్న మడుగు పోలవరం ఆర్అండ్బీ రోడ్డు నిర్మాణ పనులకు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణతో కలిసి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పాలకొల్లు మండల నాగరాజుపేటలో రూ.4.30 కోట్లతో వెంకటాపురం ఆర్అండ్బీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌తో కలిసి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొమ్ముచిక్కాలలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, కూటమి రాగానే రోడ్లపై దృష్టి పెట్టామన్నారు. సభలో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధి జరిగితేనే ప్రజలకు మనుగడ ఉంటుందన్నారు. టీడీపీ నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, పాలకొల్లు డీసీ ఛైర్మన్ పెన్మెత్స రామభద్రరాజు, తదితరులు ఉన్నారు. నాగరాజు పేటలో పాలకొల్లు ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్, జనసేన జిల్లా నాయకుడు బోనం చినబాబు తదితరులు ఉన్నారు.

# అమరావతికి మరో ప్రతిష్టాత్మక విద్యాసంస్థ




అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి మరో ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఏర్పాటవుతోంది. దేశంలో టాప్ 10 సీబీఎస్ఈలో స్కూల్స్‌లో ఒకటిగా ఉన్న డీఏవీ.. అమరావతికి వచ్చింది. ఈ డీఏవీ స్కూల్‌ను చెన్నైకు చెందిన ప్రముఖ వేదృత గ్రూప్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అమరావతిలో రైతుల భాగస్వామ్యంతో డీఏవీ విద్యాసంస్థ ఏర్పాటైంది. డీఏవీ అమరావతి రైతు విద్యాలయం పేరుతో 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు మొదలవుతున్నాయి. ఈ స్కూల్‌లో నర్సరీ, ఎల్‌కేజీ నుంచి ఐదో తరగతి వరకు ప్రవేశాలు ఉంటాయి. డీఏవీ అమరావతి విద్యాలయంలో దయానంద్ ఆంగ్లో- వేదిక్ విద్యావిధానంలో నిర్వహిస్తారు. అమరావతిలో డీఏవీ విద్యా సంస్థ ప్రతినిధులు తుళ్లూరులో పర్యటించారు. అక్కడ అమరావతి ఎడ్యుకేషనల్, కల్చరల్ అకాడమీ సభ్యులతో సమావేశం అయ్యారు.. పలు కీలక అంశాలపై చర్చించారు.

ఏపీ ప్రభుత్వం డీఏవీ అమరావతి రైతు విద్యాలయం కోసం నెక్కల్లు సమీపంలో 3 ఎకరాలు కేటాయించిందని ప్రతినిధులు తెలిపారు. మంత్రినారాయణ, తాడికొండ ఎమ్మెల్యే ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌లు ఈ స్కూల్ ఏర్పాటు కోసం సహకారం అందించారని గుర్తు చేశారు. అమరావతి రైతు విద్యాలయాన్ని ప్రస్తుతానికి తుళ్లూరులో ఉన్న తాత్కాలిక భవనంలో నిర్వహిస్తామని తెలిపారు. కొత్త భవనాలను 25 వేల మంది విద్యార్థులు చదువుకునేలా నిర్మిస్తామని చెబుతున్నారు. అమరావతిలో ఏర్పాటుచేయబోతున్న స్కూల్‌లో అత్యుత్తమైన విద్యను అందిస్తామంటున్నారు. అమరావతిలోని స్కూల్ అడ్మిషన్లలో ముందుగా రైతులు, రైతు కూలీల పిల్లలకు ప్రాధాన్యం ఇస్తారు. ఆ తర్వాత సీట్లు మిగిలితే ఇతరులకు కేటాయిస్తారు.

డీఏవీ అమరావతి రైతు విద్యాలయంలో తక్కువ ఫీజులతో, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉన్నత విద్యను అందిస్తామంటున్నారు. నైతిక విలువలు, ఆధ్యాత్మికతతో కూడిన విద్యను అందించడమే లక్ష్యం అంటున్నారు. ఈ స్కూల్‌లో విద్యార్థులతో ప్రతిరోజూ వేదపారాయణం, హోమాలతో పాటు భగవద్గీతకూడా చదివిస్తామని చెబుతున్నారు. డీఏవీ స్కూల్స్ 1970లో ప్రారంభించగా.. దేశవ్యాప్తంగా 53 వేల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ఇప్పుడు అమరావతిలో కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. మొత్తం మీద అమరావతిలో డీఏవీ అమరావతి రైతు విద్యాలయం తక్కువ ఫీజులతో చదువుకునే అవకాశం కల్పిస్తున్నారు. 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలకు అవకాశం ఇస్తున్నారు.. ఈ ఏడాది డీఏవీ స్కూల్ ఫీజుల విషయానికివస్తే.. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీకి రూ.30,000గా నిర్ణయించారు. ఒకటో తరగతి నుంచి మూడో తరగతి వరకు రూ.35,000గా ఫిక్స్ చేశారు. 4, 5 తరగతులకు రూ.40,000 వరకు నిర్ణయించారు. ఈ స్కూల్ రూ.20 కోట్లతో ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఇప్పటికే రూ.10 కోట్ల వరకు చందాలు రాగా.. మరో రూ.10 కోట్లతో నిర్మాణం చేపట్టనున్నారు.

# మంగళగిరి క్రికెట్ స్టేడియాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

**●ఆంధ్ర ప్రీమియర్ లీగ్-5 తొలి మ్యాచ్ మంగళగిరి స్టేడియంలోనే ప్రారంభం**

**●రెండు నెలలలో స్టేడియంను పూర్తిగా ఆధునికరిస్తాం : ఎంపీ కేశినేని శివనాథ్**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి క్రికెట్ స్టేడియాన్ని స్పోర్ట్స్ తీర్చిదిద్దనున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని), కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు. మంగళగిరి స్టేడియాన్ని బుధవారం కేశినేని శివనాథ్, సానా సతీష్ బాబు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ.... మంగళగిరి క్రికెట్ స్టేడియాన్ని అధునాతన స్టేడియంగా తీర్చిదిద్దే పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అమరావతిలో త్వరలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం రానుందన్నారు. మంగళగిరి స్టేడియాన్ని లీగ్ మ్యాచ్లు, డొమెస్టిక్ మ్యాచులు ఆడే విధంగా ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2026 ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్-5 త్వరలో రాష్ట్రంలో ప్రారంభం కానుందనీ, విశాఖపట్నం, మంగళగిరి, కడప స్టేడియాలలో మ్యాచ్లు జరగనున్నాయన్నారు. ఏపీఎల్ తొలిమ్యాచ్ జూన్ మూడో తేదీన మంగళగిరిలో జరగనుందన్నారు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) తొలి మ్యాచ్ ప్రారంభం నాటికి మంగళగిరి స్టేడియం ను ఆధునికరించేందుకు ఈరోజు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. విశాఖపట్నం స్టేడియాన్ని 45 రోజుల్లో పూర్తిగా ఆధునికరించామని, అదేవిధంగా రానున్న రెండు నెలలలో ... మే నెల నాటికి మంగళగిరి స్టేడియం ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామన్నారు. ఆధునికరించిన స్టేడియాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక శాసనసభ్యులుగా ఉన్న మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. స్టేడియంలో అత్యంత సౌకర్యవంతంగా మ్యాచులను వీక్షించేందుకు ప్రేక్షకులకు వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. రూ.5 కోట్ల వ్యయంతో APL సీజన్ నిమిత్తం లైట్లు, స్టాండ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంగళగిరి స్టేడియం అభివృద్ధికి ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందుతుందన్నారు. మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో స్టేడియం దగ్గర రైల్వే ట్రాక్‌పై ఆర్ఓబి సమకూరుతోందన్నారు. ఆధునికరించిన స్టేడియం ప్రారంభం నాటికి స్టేడియం దగ్గర రోడ్డు మరమ్మతులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పక్షాన మంత్రి నారా లోకేష్‌ను కోరనున్నట్లు వివరించారు.

# ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య రక్షణ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**●గన్నవరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ట్రామా సెంటర్ ఏర్పాటు చేయండి**



గన్నవరం (చైతన్యరథం): ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య రక్షణ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆరోగ్యశాఖపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్‌ను సమర్థించారు. కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల వరకు ఆరోగ్యరక్షణ కల్పించాలనే యూనివర్సల్ హెల్త్ కవరేజ్ నిర్ణయం చారిత్రాత్మకమని ఆయన కొనియాడారు. కేవలం ఇన్సూరెన్స్ పథకాలే కాకుండా, నాణ్యమైన వైద్యులు, అత్యాధునిక ఆసుపత్రులు, సమర్థవంతమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉన్నప్పుడే ప్రజలకు నిజమైన భరోసా లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. 2019-24 మధ్య కాలంలో 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేశామని గొప్పలు చెప్పుకున్న వైసీపీ, కేవలం పేపర్ మీద ప్రకటనలకే పరిమితమైందని ధ్వజమెత్తారు. కాలేజీల నిర్మాణం కోసం 8,480 కోట్లు అవసరమని అంచనా వేసి, కేవలం 1550 కోట్లు మాత్రమే ఖర్చు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మిగిలిన 6,152 కోట్లు ఖర్చు చేయకుండా కాలేజీలను గాలికొదిలేసి, మరోవైపు సలహాదారులకు 650 కోట్ల రూపాయలు, రిషికొండ ప్యాలస్ నిర్మాణానికి వందల కోట్లు ఖర్చు చేయడం వారి ప్రాధాన్యతలను తెలియజేస్తోందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన మెడికల్ కాలేజీల అభివృద్ధి కోసం 787 కోట్లు విడుదల చేసిందని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిబద్ధతకు నిదర్శనమని వెంకట్రావ్ పేర్కొన్నారు. పీపీపీ మోడల్ అనేది కొత్తదేమీ కాదని, మణిపాల్ కస్తూరిభాయ్ మెడికల్ కాలేజ్, రామచంద్ర మెడికల్ కాలేజ్, అమృత ఇన్స్టిట్యూట్ వంటి ప్రముఖ సంస్థలు దశాబ్దాలుగా ఇదే పద్ధతిలో నడుస్తున్నాయని తెలిపారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి ఎన్నో రాష్ట్రాలు ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాయని, అవగాహన లేకుండా వైసీపీ నేతలు సంతకాల సేకరణ చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. తన నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాల బారినపడి అనేక మంది మరణిస్తున్నారని వారిని ఆదుకోవడానికి ఒక ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పథకాల ప్రచారాంశాల్లో అనుబంధ సంఘాలు కీలక పాత్ర పోషించాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం ప్రకటించారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతి విభాగం సమర్థవంతంగా పని చేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు. అంగన్వాడీ విభాగం - అధ్యక్షురాలు: నంది సరస్వతి, ప్రధాన కార్యదర్శి: గుమ్మడి పద్మావతి, క్రిస్టియన్ సెల్ -అధ్యక్షుడు: జొన్నలగడ్డ ఉదయ్ భాను, ప్రధాన కార్యదర్శి: పెరికల ఆరోగ్యరావు, టీడీపీ - అధ్యక్షుడు: పిన్నబోయిన శివ, ప్రధాన కార్యదర్శి: షేక్ ఇమ్రాన్, ఎస్సీ సెల్ - అధ్యక్షుడు: దర్శనపు యాకోబు, ప్రధాన కార్యదర్శి: బెజ్జం అనిల్, ఎస్టీ సెల్ -అధ్యక్షుడు: శ్రావణ్ నాయక్ జటావత్, ప్రధాన కార్యదర్శి: పేరం శ్రీను, టి.యన్.యస్.ఎఫ్ - అధ్యక్షుడు: దంతా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి: కేసాని స్మైలీ, టి.యన్.టి.యు.సి - అధ్యక్షుడు: షేక్ మీరావలి (బుడే), ప్రధాన కార్యదర్శి: కోలా మల్లికార్జున, విభిన్న ప్రతిభావంతుల విభాగం - అధ్యక్షుడు: వెలుగు శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి: బెజవాడ కొండయ్య, డాక్టర్ సెల్ - అధ్యక్షురాలు: డా. కల్పనా, ప్రధాన కార్యదర్శి: డా. దేవరశెట్టి పద్మజ, సాంస్కృతిక విభాగం - అధ్యక్షుడు: బండారు ప్రసాద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... నియమితులైన నేతలు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల ప్రచారం వంటి అంశాల్లో అనుబంధ సంఘాలు కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, యువత, మహిళలు, కార్మికులు, విద్యార్థులు, విభిన్న ప్రతిభావంతులు సహా అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని, నియమితులైన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు సమన్వయంతో పని చేసి గుంటూరు పశ్చిమలో తెలుగుదేశంపార్టీకి మరింత బలం తీసుకురావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు.

# వారసత్వ పారంపర్య కొనసాగింపే పర్యాటకరంగాభివృద్ధి ప్రధాన లక్ష్యం

**◆ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక టూరిజం పాలసీ పర్యాటకాభివృద్ధికి దోహదపడుతుంది : ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్ర పర్యాటక రంగాన్ని 2027 నాటికి దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలపాలన్న గొప్ప ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని, దానిలో భాగంగానే కూటమిప్రభుత్వం పర్యాటక రంగాభివృద్ధికి ప్రత్యేక టూరిజం పాలసీ ప్రకటించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. బుధవారం శాసనసభలో బడ్జెట్లో పర్యాటక రంగానికి కేటాయించిన నిధులు - భవిష్యత్ లక్ష్యాలు అన్న అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ప్రత్తిపాటి మాట్లాడారు.

**రాష్ట్ర పర్యాటక రంగాభివృద్ధికి సమగ్ర టూరిజం పాలసీ**

రాష్ట్రాభివృద్ధిలో పర్యాటకానిది కీలక పాత్ర అని, పర్యాటకం అంటే కేవలం టూరిస్టులను ఆకర్షించడమే కాదని, స్థానిక యువతకు ఉపాధి, సాంస్కృతిక, చారిత్రక, వారసత్వ వైభవ పారంపర్య కొనసాగింపనే ప్రధాన ఆశయం ఇందులో ఇమిడి ఉందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రాష్ట్ర సాంస్కృతిక, చారిత్రక విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేయాలన్న గొప్ప లక్ష్యంకూడా ఇందులో ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పర్యాటక బ్రాండ్ బలోపేతంలో గానీ, సమగ్ర నూతన టూరిజం పాలసీ ప్రకటన, యువతకు విస్తృత ఉపాధి అవకాశాల సృష్టిలో గానీ ప్రభుత్వం ఇప్పటికే తొలి అడుగు వేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేని కూటమి ప్రభుత్వం పర్యాటకాభృద్ధికి సమగ్ర టూరిజం పాలసీ తీసుకొచ్చిందని ప్రత్తిపాటి చెప్పారు.

**పర్యాటక రంగానికి ప్రభుత్వం నిధులు పెంచాలి ..**

పర్యాటక రంగానికి ప్రభుత్వం నిధుల కేటాయింపు పెంచాలని, రూ.439 కోట్ల కేటాయింపులు సరిపోవని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. అలానే ప్రభుత్వ నిర్వహణలోని వివిధ ఉత్సవాలకు 186.27 కోట్లు కేటాయించాలని, ఈ నిధులుకూడా పెంచాలన్నారు.

కూటమిప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ట్రేడ్ ఫెయిర్లు, వివిధ రకాల ఉత్సవాలు, ప్రభుత్వ పండుగలు, తిరునాళ్ల నిర్వహణ గతంలో ఎన్నడూ లేనివిధంగా వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు.

**కొండవీడు వంటి చారిత్రక ప్రదేశం మరోటి లేదు**

2019 ఫిబ్రవరిలో అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలిసారి కొండవీడు ఉత్సవాలు ప్రారంభించారని, అప్పుడు కొండవీడు కోట ఘాట్ రోడ్డుకు అనుసంధానిస్తూ, చౌడవరం నుంచి టన్నెల్ నిర్మించి 5 కి.మీ రోడ్డువేస్తామని చెప్పారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అదే సమయంలో కొండవీడును ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు ప్రకటించారన్నారు. సీఆర్డీఏ పరిధిలో కొండవీడును మించిన గొప్ప పర్యాటక, చారిత్రక ప్రదేశం మరోటి లేదన్న ప్రత్తిపాటి. ఆ ప్రాంత అభివృద్ధికి తాజా బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# తిరుమలలో ఆర్గనైజ్డ్ క్రైంకి తెగబడ్డ జగన్ అండ్ కో

**●కల్తీ నెయ్యి అంశాన్ని కప్పిపుచ్చుకునేందుకే హెరిటేజ్‌పై వైసీపీ ఆరోపణలు**

**● మండిపడ్డ ఏపీ టీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ**

గుంటూరు (చైతన్యరథం): కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విశ్వాసాలపై వైసీపీ రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో తిరుమల కొండపై మాజీ సీఎం జగన్, టీటీడీ మాజీ ఛైర్మన్లు భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఆర్గనైజ్డ్ క్రైమ్ కు తెగబడ్డారని నిప్పులు చెరిగారు. కల్తీ నెయ్యి అంశం నుంచి తప్పించుకునేందుకే వైసీపీ పాకులాడుతోందని, గతంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై సీఎం నారా చంద్రబాబునాయుడు ఎన్.డీ.డీ.బీ రిపోర్ట్‌లో ఉన్న అంశాలనే సభలో చదివారని స్పష్టం చేశారు. దీనిని వక్రీకరించి ఆరోపణలు చేయడం వైసీపీకి అలవాటైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఛీ కొడతారని అసలు అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే శాసనసభ సమావేశాల్లో హెరిటేజ్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. బట్ట కాల్చి మీద వేయడం వైసీపీ నేతలకు కొత్త కాదు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్‌కు వెంకటేశ్వరస్వామిపై నమ్మకం లేదని, కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఇంత కక్ష ఎందుకో వైసీపీ సభ్యులు చెప్పాలని ప్రశ్నించారు. నెయ్యి కొనుగోలు టెండర్ నిబంధనలను సవరించి నాడు వైసీపీ నాయకులు ఇష్టానుసారం వ్యవహరించారని విమర్శించారు. భయంకరమైన రసాయనాలు కలిసి ఉన్నవాటికి ఆవు నెయ్యి అని పేరు పెట్టారు. రోజుకు 4లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సడలించారు. నెయ్యి ఉత్పత్తిలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించేశారు. టర్నోవర్ ఏడాదికి రూ.250 కోట్లు అని ఉన్న నిబంధనను రూ.150 కోట్లకు పరిమితం చేశారు. సాంకేతిక అధ్యయనం, క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా టెండర్లు కట్టబెట్టారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చేశారు. టెండర్ నిబంధనల సడలింపుపై తితిదే అప్పటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సంతకం చేశారు. నెయ్యి కల్తీ జరిగిందని ఎన్డీడీబీ నివేదిక ఇచ్చింది. 2020లో టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న నెయ్యి సరఫరాదారులను బెదిరించి, అంగీకరించని వారిని తనిఖీల పేరుతో లొంగదీసి రూ.4.69 కోట్లు లంచంగా తీసుకున్నట్లు విచారణలో రుజువైందన్నారు.

చైతన్యరథం

# ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రానికి భవనం నిర్మించాలి

## అసెంబ్లీలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విజ్ఞప్తి



అమరావతి (చైతన్యరథం): ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం భవన నిర్మాణానికి తక్షణం నిధులు మంజూరు చేయాలని సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. 2008లో భారత ప్రభుత్వం పార్లమెంటులో తెలుగును ప్రాచీన విశిష్ట భాషగా ప్రకటించిందని ఆయన గుర్తుచేశారు. 2009 మేలో తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించే నిర్ణయానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. 29-09-2011న తెలుగు భాష విశిష్ట అధ్యయన కేంద్రం ప్రారంభానికి ఆర్థిక అనుమతులు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. అనంతరం 2018 నవంబరులో భారతీయ భాషా సంస్థ, మైసూరులో ఈ కేంద్రాన్ని పూర్తి స్థాయిలో ప్రారంభించారని చెప్పారు. 2019లో అప్పటి ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఈ కేంద్రాన్ని నెల్లూరు జిల్లా వెంకటాచలంకు తరలించారని వివరించారు. ప్రస్తుతం 12 మంది ఆచార్యులు సిబ్బంది తెలుగు సాహిత్యంపై విశిష్ట పరిశోధనలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలంలో జాతీయ రహదారి పక్కన 5 ఎకరాల భూమిని ఈ కేంద్రానికి కేటాయించిందని పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వం భవన నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. నిధులు మంజూరు కాకపోవడంతో ప్రస్తుతం స్వర్ణభారత్ ట్రస్టు పరిధిలోని భవనంలో ఈ కేంద్రం కార్యకలాపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. తెలుగు భాషకు ప్రత్యేక గుర్తింపు లభించి ఈ కేంద్రం మన రాష్ట్రానికి రావడం గర్వకారణమని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో తెలుగు భాషా సదస్సులు, సాహిత్య అధ్యయన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇంత ప్రాముఖ్యత కలిగిన ఈ కేంద్రానికి కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. లేదంటే రాష్ట్ర ప్రభుత్వమే ఐదారు కోట్లు కేటాయిస్తే సొంత భవనం నిర్మాణం సాధ్యమవుతుందని సూచించారు.



నెల్లూరు సిటీ నియోజకవర్గం 53వ డివిజన్ గాంధీ గిరిజన కాలనీలో సామాజిక పెన్షన్లు పంపిణీ చేసే క్రమంలో ఓ వృద్ధురాలి కష్టాలు విని మంత్రి నారాయణ చలించిపోయారు. ఆమెకు అండగా నిలబడతానని హామీ ఇచ్చి ఉపశమనం కలిగించారు.





## రామాలయ ప్రవేశం

ఒంటిమిట్ట (చైతన్యరథం): ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో బుధవారం రాత్రి 8 గంటలకు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 9 గంటలకు ఆలయాన్ని మూసివేశారు. గ్రహణం వీడిన అనంతరం ఆలయాన్ని తెరిచి శుద్ధి చేశారు. గర్భగుడిలో సీతారామలక్ష్మణ మూర్తులకు అర్చకులు శాస్త్రోక్తంగా ఏకాంత అభిషేకం నిర్వహించారు. అనంతరం రామయ్య దర్శనం కోసం అనుమతి ఇచ్చారు. ఇష్టదైవం దాశరథిని దర్శించిన భక్తులు ఆధ్యాత్మిక దివ్యానుభూతి పొందారు. జై శ్రీరామ్ నినాదంతో రాములోరి సన్నిధి మార్మోగింది.

# రామాయణం అద్భుతమైన కావ్య కుసుమం

## ప్రవచనకర్త డాక్టర్ శ్రీనివాస్ స్వామి

ఒంటిమిట్ట (చైతన్యరథం): రామాయణం అద్భుతమైన కావ్యం అని ప్రవచనకర్త డాక్టర్ శ్రీనివాస్ స్వామి అన్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయం ప్రాంగణంలో సుందర కాండ సప్తాహ పారాయణం కార్యక్రమాన్ని నిర్వహించారు. రామనామం పవిత్రమైంది. శ్రీరామచంద్రమూర్తి గొప్ప ప్రభువు. అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్టంరెడ్డి ప్రతాప్ రెడ్డి, లక్ష్మీదేవి దంపతులు, డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాలరాజు పాల్గొన్నారు.





వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులకు బంగారు కిరీటాలు కానుకగా అందాయి. రూ. 2.85 కోట్ల విలువైన 2.241 కిలోల బరువు ఉన్నమూడు కిరీటాలను పెన్నా సిమెంట్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్టంరెడ్డి ప్రతాప్ రెడ్డి, లక్ష్మీదేవి దంపతులు ఆలయాధికారులకు అందజేశారు.

# సీఎం చంద్రబాబు స్ఫూర్తితో స్టేడియం నిర్మాణం పూర్తి

## కలెక్టర్ రాజబాబు, దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి (చైతన్యరథం): పట్టణ పరిధిలోని శివరాజ్ నగర్ లో క్రికెట్ స్టేడియం గ్రౌండ్‌ను కలెక్టర్ పి రాజబాబుతో కలిసి బుధవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. వారితోపాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దర్శి మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, దర్శి తహసీల్దార్ శ్రవణ్ కుమార్, దర్శి మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ శ్రీరామ్ మూర్తి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ యువత సమాజ అభివృద్ధికి మూల స్తంభాలని యువ నేత మన అందరి స్ఫూర్తి నేత ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధికి షాప్ చైర్మన్ రవి నాయుడు సహకారాన్ని తీసుకుంటామని డాక్టర్ లక్ష్మి వివరించారు. కలెక్టర్ పి రాజబాబు మాట్లాడుతూ మనసుండాలి మంచి చేయాలన్న ఆలోచన ఉండాలి అన్ని ఆర్థిక నిధులతో సమకూర్చుకోవాలి, అనుకోకూడదు, కొన్ని కొత్తగా ఆలోచిస్తే అనేకం సాధించవచ్చు అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో శివరాజు నగర్ క్రికెట్ స్టేడియం పూర్తి చేయగలిగామన్నారు. ఈ కార్యక్రమం లో దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు బీజేపీ జిల్లా కమిటీ సభ్యులు తిండి నారాయణరెడ్డి, కౌన్సిలర్ విసిరెడ్డి, గుర్రం బాలకృష్ణ, అంబటి గోవిందరెడ్డి, రామాంజి, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మాటిచ్చారు.. ఆపరేషన్లు చేయించారు!

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్‌కు కృతజ్ఞతలు

దర్శి (చైతన్యరథం): టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీన దర్శిలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో చూపించుకున్న దాదాపు 160 మందికి కంటి శుక్లా ఆపరేషన్ అవసరం ఏర్పడగా... వారిలో మొదటి విడతగా 10మందిని దర్శి నుండి నరసరావుపేటకు సొంత వాహనంలో తీసుకు వెళ్లి కంటి ఆపరేషన్ చేపించి తిరిగి దర్శికి చేర్చారు. వారంతా డాక్టర్, లక్ష్మి, కడియాల లలిత్ సాగర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# గరుత్మంతుడిపై ఊరేగిన జ్వాలా నరసింహుడు

## ఎగువ అహోబిలంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



ఆళ్లగడ్డ (చైతన్యరథం): ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గరుడోత్సవం వైభవంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి ఆరంభమైన ఈ ఉత్సవం బుధవారం తెల్లవారుజాము వరకు వైభవోపేతంగా సాగింది. జ్వాలా నరసింహస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి గరుత్మంతుడిపై కొలువు తీర్చి ఆలయ తిరువీధిలో ఊరేగించారు. ఈ సందర్భంగా చెంచుల నృత్యాలు, భక్తుల అగ్గి సేవ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ధ్వజ అవరోహణంతోపాటు సంప్రోక్షణ చేయడంతో ఉత్సవాలు ముగిశాయి. ఆహోబిల మఠం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు.



జమ్మలమడుగు మండలం పొన్నతోట గ్రామంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున, నాయకులు కార్యకర్తలు

# కళ్యాణ వేదికపై కొలువుదీరిన వల్లీ సుబ్రహ్మణ్యేశ్వరులు

## పుట్టాలమ్మ క్షేత్రంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు



ఆళ్లగడ్డ గ్రామీణం: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని కృష్ణాపురం గ్రామంలోని రామతీర్థం పుట్టాలమ్మ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కల్యాణ వేదికపై శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి కొలువు తీర్చారు. భక్తుల సమక్షంలో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు స్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా కల్యాణం జరిపారు. ఈ అపూర్వ ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం నరసింహస్వామి ఆలయ ఆవరణలో దీక్ష హోమం నిర్వహించి పూర్ణాహుతి చేశారు. ఆలయ ఈవో సాయి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి.

# కూటమి ప్రభుత్వంతోనే విభిన్న ప్రతిభావంతులకు మేలు

## టీడీపీ దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి (చైతన్యరథం): విభిన్న ప్రతిభావంతులకు ఉచిత బస్ ప్రయాణం అందజేస్తున్నందుకు బుధవారం గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు, ఐటీ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ బాబు గారికి ప్రతిభావంతులైన విభన్లు చేపట్టిన పాలాభిషేకంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు.ఆంధ్ర రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్న ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అన్నారు. విభిన్న ప్రతిభావంతులు కూడా 3000 రూపాయల పెన్షన్ను 6000 చేయడంతో పాటు పూర్తిగా అంగవైకల్యంతో బాధపడుతూ మంచాన ఉన్నవారికి పదివేల నుండి 15వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తూ కుటుంబానికి అండగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. డాక్టర్ లక్ష్మీతో పాటు మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు ౧, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దర్శి మున్సిపల్ చైర్మన్ పిచ్చయ దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు దర్శి పట్టణం పార్టీ అధ్యక్షులు చిన్న, కౌన్సిలర్లు, ి నాయకులు, శేణులు పాల్గొన్నారు.

# పాతికేళ్ల తర్వాత విపత్తు నిర్వహణ చట్ట సవరణకు స్వాగతం

## అసెంబ్లీలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



అమరావతి (చైతన్యరథం): విపత్తు నిర్వహణ చట్ట సవరణ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. పాతికేళ్ల తర్వాత చట్టాల్లో మార్పులు తీసుకురావడం స్వాగతించదగ్గ పరిణామమని అన్నారు. అగ్నిప్రమాద నివారణ చర్యలకు సంబంధించి చట్టంలో మార్పులు తేవడం చాలా అవసరమైందని పేర్కొన్నారు. 26 ఏళ్ల తర్వాత చట్ట సవరణలు చేయడం సంతోషకరమని, ప్రస్తుత పరిస్థితుల్లో ఇవి అత్యవసర చర్యలని అభిప్రాయపడ్డారు. ఇటీవల చోటుచేసుకున్న పలు అగ్నిప్రమాదాలను ఆయన ప్రస్తావించారు. వేట్లపాళెంలోని టపాసుల తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాదంలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అలాగే నిజామాబాద్లో ఫర్నీచర్ షాపులో జరిగిన ప్రమాదంలో 15 మంది మృతి చెందిన విషయాన్ని ప్రస్తావించారు. కర్నూలులోని బాలాజీ నగర్లో కూలర్ల తయారీ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం, హైదరాబాద్లో ప్రగతినగర్ ఫర్నీచర్ షాపు దగ్ధం కావడం, గుంటూరు బస్టాండ్లో జరిగిన అగ్నిప్రమాదం, అలాగే ఆల్వాల్లో కార్ల షోరూమ్లో చోటుచేసుకున్న ఘటనలను కూడా ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. ఇలాంటి వరుస ప్రమాదాల నేపథ్యంలో చట్ట సవరణలు అత్యవసరమని సోమిరెడ్డి అభిప్రాయపడ్డారు. అమరావతితో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎత్తైన భవంతులు నిర్మితమవుతున్నప్పటికీ, అనుమతుల విషయంలో పాత చట్టాలే అమల్లో ఉండటం సరికాదన్నారు. ఎన్వోసీల జారీ, అనుమతుల మంజూరులో పారదర్శకత, వేగవంతం చేయడం శుభపరిణామమని పేర్కొంటూ, అదే సమయంలో ఫైర్ సేఫ్టీ అనుమతుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని కోరారు. విపత్తు నిర్వహణ చట్ట సవరణపై అసెంబ్లీలో జరిగిన ఈ చర్చ ప్రాధాన్యం సంతరించుకుంది.

# 32 రోజుల ముక్కంటి హుండీ ఆదాయం రూ.2,50,22,246

శ్రీకాళహస్తి (చైతన్యరథం): ముక్కంటి ఆలయంలో బుధవారం స్వామి అమ్మవార్లతో పాటు పరివార దేవతామూర్తుల హుండీల లెక్కింపు చేపట్టారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తయ్యాక ఆలయ ఆవరణలోని రూ.500, అదనపు రాహు కేతు మండపంలో హుండీలను లెక్కించారు. 32 రోజులకు గాను రూ.2,50,22,246 ఆదాయంతోపాటు, రాహు కేతు పూజల కారణంగా 624 కిలోల వెండి కానుకల రూపంలో సమకూరినట్లు ఆలయ ఈవో బాపిరెడ్డి తెలిపారు. వీటితో పాటుగా పలు దేశాలకు సంబంధించిన 147 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయన్నారు. లెక్కింపులో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు గుర్రప్ప శెట్టి, డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



'టాటా మహిళ' ఆధ్వర్యంలో 8న

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




నార్త్ కరోలినా: నార్త్ కరోలినాలోని ట్రయాంగిల్ ఏరియా తెలుగు అసోసియేషన్ (TATA) 35 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పురస్కరించుకుని, 'టాటా మహిళ' విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. Empower Educate Celebrate నినాదంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

తేదీ: మార్చి 8, 2026 (ఆదివారం)

సమయం: మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు.

వేదిక: బాండ్ పార్క్ కమ్యూనిటీ సెంటర్ (మేపుల్ రూమ్), 150 మెట్రో పార్క్ డ్రైవ్, క్యారీ, NC 27513.

ఈ వేడుకల్లో భాగంగా మహిళల ఆరోగ్యం, మానసిక ప్రశాంతత కోసం ప్రత్యేక సెషన్లు ఏర్పాటు చేశారు.

ధ్యానం, ప్రాణాయామం: ఒత్తిడి తగ్గించుకోవడానికి నిపుణుల సమక్షంలో శిక్షణ.

ఆరోగ్య సదస్సు: మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం.

వినోదం: ఉత్సాహభరితమైన ఆటలు, రుచికరమైన అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఈ కింది సభ్యులు బాధ్యతలు వహిస్తున్నారు.

ప్రెసిడెంట్: వినోద్ కుమార్ కట్రగుంట

వైస్ ప్రెసిడెంట్, TLA: నాగ గొంధి

సెక్రటరీ: వెంకట్ కోగంటి

ట్రెజరర్, మహిళా విభాగం: హేమ దాసరి

జాయింట్ సెక్రటరీ, తెలుగు బడి: సాయి మహేష్ గడ్డంశెట్టి

స్పోర్ట్స్: వెంకట నరేష్ మొక్క

మెంబర్‌షిప్: ప్రవీణ్ పెద్ది

ఫుడ్, లాజిస్టిక్స్: సాయి శ్రీకాంత్ ఉప్పలపాటి

లాజిస్టిక్స్, చేయూత: భూమేష్ గండే

కల్చరల్, సాహిత్య వేదిక: శివ బొనగిరి

TATA యువ: గణేష్ మంత్రిప్రగడ

రిజిస్ట్రేషన్ వివరాలు: టాటా మహిళా సభ్యులందరికీ ప్రవేశం ఉచితం. ఆసక్తి గల వారు చిత్రంలోని క్యూఆర్ కోడ్ ద్వారా లేదా రిజిస్ట్రేషన్ లింక్ (https://forms.gle/ mV8gRRn9QYL7GL2E6) ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చు.

ఏప్రిల్ 4న హ్యూస్టన్‌లో

# గోల్డెన్ జూబ్లీ ఉగాది వేడుకలు

హ్యూస్టన్: హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. సంస్థ యాభై వసంతాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది వేడుకలను మరింత ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. ఐదు దశాబ్దాల తెలుగు గమ్యం, భాషా విజ్ఞత సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని రూపొందించారు. టెక్సాస్‌లోని సైప్రస్ పార్క్ హైస్కూల్ వేదికగా ఏప్రిల్ 4వ తేదీ శనివారం మధ్యాహ్నం 1:30 నుంచి రాత్రి 10 గంటల వరకు సంబరాలు కొనసాగుతాయి.




వేడుకల్లో భాగంగా సంగీత విభావరి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ప్రముఖ గాయకులైన... ఇండియన్ ఐడల్ రన్నరప్ సుస్వరం అనిరుధ్, సరిగమప సెమీ ఫైనలిస్ట్ యుతి హర్షవర్ధన తమ గానంతో ప్రేక్షకులను అలరించనున్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు, ఉగాది పచ్చడి పంపిణీ, సంప్రదాయ భోజనాలు అల్పాహారంతో పాటు పిల్లల కోసం ప్రత్యేక ఆకర్షణలు ఉంటాయి. ఎనిమిది ఏళ్ల లోపు పిల్లలకు ఉచిత ప్రవేశం కల్పించగా, సభ్యులకు 10 డాలర్లు, ఇతరులకు 12 డాలర్లుగా ప్రవేశ రుసుము నిర్ణయించారు. సంస్థ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి కుదుముల నాయకత్వంలోని 2026-27 కార్యనిర్వాహక వర్గం కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. 'తెలుగు వారి సంప్రదాయం అందరికీ ఆదర్శం' నినాదంతో నిర్వహిస్తున్న ఈ వేడుకలకు హ్యూస్టన్‌లోని తెలుగు వారందరూ ఆహ్వానితులే.

# గల్ఫ్ టు ఇండియా

- భారతీయుల ప్రయాణానికి విమానాలు సిద్ధం
- టికెట్ ధరలు పెంచకుండా విమానయాన శాఖ నిరంతర పర్యవేక్షణ



గల్ఫ్: పశ్చిమాసియాలో మారుతున్న భద్రతా సమీకరణాల దృష్ట్యా గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయ ప్రయాణికుల కోసం అదనపు విమాన సర్వీసులను నడపనున్నట్లు కేంద్ర విమానయాన శాఖ ప్రకటించింది. ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని విమానయాన సంస్థలు టికెట్ ధరలను పెంచకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు స్పష్టం చేసింది.

**విమాన సర్వీసుల వివరాలు:**

భారతీయులను సురక్షితంగా తీసుకురావడానికి పలు విమానయాన సంస్థలు ముందుకు వచ్చాయి:

ఇండిగో: 30 ప్రత్యేక విమానాలు.

ఎయిర్ ఇండియా: 23 ప్రత్యేక విమానాలు.

**గల్ఫ్ దేశాల్లో ప్రస్తుత విమాన మార్గాల స్థితిగతులు:**

మధ్యప్రాచ్య దేశాలు తమ గగనతలాన్ని పాక్షికంగా లేదా పూర్తిగా మూసివేయడంతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

**సౌదీ అరేబియా:** RUH, JED విమానాశ్రయాలు పని చేస్తున్నాయి. కానీ రాకపోకల్లో ఆలస్యం ఉండవచ్చు.

**యూఏఈ:** మార్చి 4 అర్ధరాత్రి వరకు విమాన మార్గాలు పాక్షికంగా మూసివేత.

**బహ్రెయిన్, కువైట్:** విమాన మార్గాలు తాత్కాలికంగా మూసివేయబడ్డాయి.

**జోర్డాన్:** ప్రతిరోజూ సాయంత్రం ఆరు నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు గగనతలం మూసివేత.

**ఒమన్:** మార్గాలు తెరిచి ఉన్నప్పటికీ విమానాల ఆలస్యం సాధారణం.

**ప్రముఖ విమానయాన సంస్థల అప్‌డేట్స్**

సౌదీ-అమ్మాన్, కువైట్, దుబాయ్, అబుదాబి, దోహా, బహ్రెయిన్, మాస్కో & పెషావర్‌కు విమానాలు మార్చి 4 వరకు రద్దు.

**ఎమిరేట్స్** విమానాలు మార్చి 4 వరకు నిలిపివేత.

**ఎతిహాద్** విమానాలను మార్చి 5 14:00 UAE సమయం వరకు ఆపివేశారు.

**ఖతార్ ఎయిర్‌వేస్** – ఖతార్ విమాన మార్గాలు తెరుచుకునే వరకు కార్యకలాపాలు నిలిపివేయబడ్డాయి.

**టర్కిష్ ఎయిర్‌లైన్స్** – చాలా మధ్యప్రాచ్య విమానాలను మార్చి 5 వరకు రద్దు చేశారు.

**ఎయిర్‌ఫ్రాన్స్/కేఎల్ఎం** – పలు ప్రాంతీయ మార్గాల్లో నిలిపివేత.

**లుఫ్తాన్సా** – పలు మధ్యప్రాచ్య ప్రయాణాలను మార్చి 8 వరకు నిలిపివేశారు.

**కేథా పసిఫిక్** – దుబాయ్, రియాద్ విమానాలు మార్చి 14 వరకు రద్దు.

**శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్** – మధ్యప్రాచ్య విమానాలు మార్చి 4 వరకు రద్దు.

## హెల్ప్‌లైన్ నంబర్లు

గల్ఫ్‌లో ఉన్న భారతీయులకు సహాయం అందించేందుకు విదేశాంగ శాఖ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. అత్యవసర పరిస్థితుల్లో కింది నంబర్లను సంప్రదించవచ్చు:

టోల్ ఫ్రీ: 1800118797

ఫోన్ నంబర్లు: +91 11 2301 2113
+91 11 2301 4104
+91 11 2301 7905

## అప్రమత్తంగా ఉండండి

ఆలస్యాలు, రద్దుల వివరాలను ఎప్పటికప్పుడు గమనించండి. మీ విమానం కన్ఫర్మ్ అయినట్లు సమాచారం ఉంటేనే విమానాశ్రయానికి వెళ్లండి. ప్రయాణానికి ముందు ఎయిర్‌లైన్ వెబ్‌సైట్ లేదా యాప్‌లో స్టేటస్ తనిఖీ చేసుకోండి. పరిస్థితి వేగంగా మారుతోంది. నోటీసు లేకుండా షెడ్యూల్ మారవచ్చు.



**రావి రాధాకృష్ణ,**
**ఎన్ఆర్ఐ టీడీపీ**
**గల్ఫ్ ప్రెసిడెంట్**

ప్రవాసాంధ్రులకు

# పూర్తి రక్షణ

రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయం అందిస్తాం


రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



అమరావతి (చైతన్యరథం): ప్రవాసాంధ్రుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయం అందిస్తున్నామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లో అన్నమయ్య జిల్లాకు చెందిన వారు ఎక్కువగా ఉన్నారని, వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాల్లో యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏపీఎన్ఆర్‌టీఎస్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తాత్కాలిక వసతి, భద్రత, తక్షణ న్యాయ సహాయం అందిస్తామన్నారు. న్యూఢిల్లీలోని ఆంధ్ర భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఏపీలో కూడా 24 గంటల కంట్రోల్ రూమ్ అందుబాటు లో ఉందని మంత్రి చెప్పారు. ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. సమస్యలు ఎదురైతే వెంటనే హెల్ప్‌లైన్: 0863-2340678, వాట్సాప్: +91 85000 27678, ఇ-మెయిల్: helpline@apnrts.com సంప్రదించాలని సూచించారు.

# పశ్చిమాసియా ప్రముఖులతో ప్రధాని మోదీ చర్చలు

## యుద్ధం నేపథ్యంలో వాసభారతీయులు స్థితిగతులపై ఆరా



ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం ఒమన్ అధినేత సుల్తాన్ హైతం బిన్ తారిక్, కువైట్ యువరాజు షేక్ సబా అల్ ఖాలెద్ అల్ హమద్ అల్ ముబారక్ అల్సబా, ఖతార్ పాలకుడు షేక్ తమీమ్ బిన్ హమద్ ఆల్ థానిలతో మాట్లాడారు. ఆయా దేశాలపై దాడులు జరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా దేశాల సార్వభౌమాధికారానికి, ప్రాంతీయ సమగ్రతకు భంగం కలిగించడాన్ని ఆయన ఖండించారు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న భారతీయుల యోగక్షేమాలను గురించి నేతల్ని అడిగి తెలుసుకున్నారు. గడచిన రెండు రోజుల్లో మోదీ మొత్తం ఎనిమిది పశ్చిమాసియా దేశాల అధినేతలతో మాట్లాడారు.

### భారతీయుల శ్రేయస్సే ముఖ్యం

పశ్చిమాసియా వివాదం ముదురుతున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో నివసిస్తున్న కోటి మంది భారతీయుల శ్రేయస్సు తనకు అత్యంత ప్రధానమని భారత్ నొక్కి చెప్పింది. యుద్ధ నేపథ్యంలో ఇంధన సరఫరాకు కలుగుతున్న అంతరాయం భారత ఆర్థికంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్, అమెరికాలు ఇరాన్పై సంయుక్త దాడిని చేపట్టిన నేపథ్యంలో ఇరు పక్షాలూ దౌత్యానికి, సంప్రదింపులకు అవకాశం ఇవ్వాలని మరోసారి ఆకాంక్షించింది.

### పశ్చిమాసియా కోసం ప్రత్యేక బృందం

పశ్చిమాసియా పరిణామాలను నిరంతరం గమనిస్తూ నౌకాయానం, సరకు రవాణా, ఎగుమతులు, కీలక దిగుమతుల రంగాల్లో తలెత్తుతున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల సభ్యులతో కూడుకున్న ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. యుద్ధ నేపథ్యంలో నౌకా మార్గాలకు అంతరాయం కలిగి రవాణా వ్యయం విపరీతంగా పెరిగే అవకాశం ఉందని, బీమా ప్రీమియం కూడా భారీగా పెరుగుతుందని ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ బృందాన్ని ఏర్పాటు చేశారు. బృందం తొలిసారి సమావేశమైందని, అనేక విషయాలపై విస్పష్టమైన సలహాలిచ్చిందని గోయల్ చెప్పారు. మరోవైపు ఎగుమతి, దిగుమతిదారుల కోసం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ కార్యాలయంలో ఒక సహాయ వేదికను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్పోర్ట్ ఆర్గనైజేషన్స్ డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ అన్నారు. అరబ్బు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు ఉద్రిక్తతలు ఎగబాకితే బాబ్,ఎల్, మాండెబ్, ఎర్ర సముద్రం, సూయెజ్ కెనా మీదుగా సరకు రవాణాపై ప్రతికూల ప్రభావం పడుతుందని దిగుమతిదారులు, ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్షియన్ అగాథంలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్లో నివసిస్తున్న తమ పౌరులు అప్రమత్తంగా ఉండాలని, వీలైనంత వరకూ ఇంట్లోనే ఉంటూ అవసరమైతేనే బయటికి రావాలని భారత ప్రభుత్వం హెచ్చరిక జారీ చేసింది.

# పదవి కోసం కాదు.. ప్రజల కోసమే పోరాటం

## సీఎం పదవి మార్పుపై డీసీఎం డీకే స్పష్టీకరణ



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఈ విషయంపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం స్థానం దక్కాలంటే విప్లవం లేవనెత్తాల్సిన అవసరం లేదని.. కాలమే నిర్ణయిస్తుందని అన్నారు. పార్టీ కోసం తాను చేస్తున్న కృషి అందరికీ తెలుసన్నారు. ఏ సమయంలో తనకు ఏ స్థానం ఇవ్వాలనే విషయంపై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సహా పార్టీ కేంద్ర నాయకత్వం కర్ణాటక సీఎం మార్పుపై చర్చలు జరిపినట్లు వస్తోన్న వార్తల గురించి తనకు ఎటువంటి సమాచారం లేదన్నారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై తానెప్పుడూ బహిరంగంగా ప్రకటనలు చేయలేదని శివకుమార్ అన్నారు. ఆ పదవి ఖాళీ అయినప్పుడే మరొకరికి అవకాశం వస్తుందన్నారు. కానీ అలా కావాలని తానెప్పుడూ కోరుకోలేదన్నారు. తాను ప్రజల కోసం పలు పోరాటాలు చేశానని.. కానీ పదవి కోసం ఎప్పుడూ పోరాడలేదని అన్నారు.

### మాది పాలు, తేనె బంధం: సిద్ధరామయ్య

సీఎం స్థానం కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్కు మధ్య విభేదాలు నెలకొన్నట్లు వస్తున్న వార్తలను సిద్ధరామయ్య కొట్టిపడేశారు. అవన్నీ ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ఆరోపణలని అన్నారు.

డీకేశివకుమార్కు మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేల ఫోన్లను తాను ట్యాపింగ్ చేయించినట్లు విపక్ష నేత ఆర్. అశోక్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలు, తేనె వంటి తమ బంధాన్ని ఎలాగైనా నాశనం చేయాలనే ఉద్దేశంతోనే వారు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు.

# వాట్సాప్ మెసేజ్‌లు విడాకులకు ప్రామాణికం కాదు



## బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు

ఓ జంట విడాకుల కేసులో బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేవలం వాట్సప్ చాట్ ల ఆధారంగా చేసిన క్రూరత్వం ఆరోపణలు పరిగణనలోకి తీసుకుని విడాకులు మంజూరు చేయలేమని పేర్కొంది. ఈ క్రమంలోనే గతంలో ఫ్యామిలీ కోర్టు మంజూరు చేసిన విడాకుల ఉత్తర్వులను పక్కన పెట్టింది. ఈ కేసులో భార్యకు తన వాదనలను వినిపించేందుకు కింది కోర్టు అవకాశం ఇవ్వలేదని తెలిపింది. భార్య నుంచి విడాకులు కోరుతూ ఓ వ్యక్తి గతంలో నాసిక్ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించాడు. భార్యతో చేసిన వాట్సప్ చాట్‌ల వివరాలను సమర్పించాడు. అందులో కాపురాన్ని నాసిక్ నుంచి పుణెకు మార్చాలని ఆమె డిమాండ్ చేసిందని, అత్త, వదినలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిందని పేర్కొన్నాడు. ఈ ఆధారాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. వాట్సప్ చాటింగ్ ద్వారా ఆమె భర్తపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు యత్నించారని, ఎమోషనల్ బ్లాక్మెయిల్కు పాల్పడ్డారని, అసభ్యకరమైన భాషను ఉపయోగించారని తెలిపింది. ఈ నేపథ్యంలో క్రూరత్వం కింద అతడు విడాకులకు అర్హుడని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో తన వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వకుండా ఫ్యామిలీ కోర్టు ఏకపక్షంగా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ పిటిషన్ విచారించిన ఉన్నత న్యాయస్థానం.. ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది. "భర్త సమర్పించిన సాక్ష్యాలను (వాట్సప్ చాట్లు) ఖండించేందుకుగానూ కుటుంబ న్యాయస్థానం ఆమెకు అవకాశం ఇవ్వలేదు. కేవలం వాట్సప్ చాట్లపై ఆధారపడి, విడాకులను మంజూరు చేయలేం. ఎందుకంటే ప్రధాన సాక్ష్యాల ద్వారా నిరూపితం కాలేదు" అని పేర్కొంది. ఈ కేసును మళ్లీ విచారించాలంటూ ఫ్యామిలీ కోర్టుకు పంపింది. ఈసారి భార్యకూ వాదనలు వినిపించేందుకు, సాక్ష్యాలను సమర్పించేందుకు అవకాశం ఇవ్వాలని ఆదేశించింది. అదే సమయంలో ఈ జంట తిరిగి కలిసివుండేందుకు మధ్యవర్తిత్వం అవకాశాలనూ పరిశీలించాలని సూచించింది.



# తీర గస్తీ అవసరాలకు భారీ ఒప్పందాలు

## రక్షణశాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో సంతకాలు

భారత తీర గస్తీ అవసరాల నిమిత్తం ఆరు అడ్వాన్స్డ్ లైట్ హెలికాప్టర్లు (ఏఎలెహెచ్), వర్టికల్ లాంచ్ మిసైల్స్ (వీఎల్ఎం) తయారీకి రెండు సంస్థలతో రక్షణ మంత్రిత్వశాఖ రూ.5,083 కోట్ల విలువగల ఒప్పందాలను చేసుకుందని రక్షణ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. ఈ రెండు ఒప్పంద పత్రాలపై రక్షణశాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో సంతకాలు జరిగాయి. ఆరు ఏఎల్‌హెచ్‌ల కోసం రూ.2,901 కోట్ల విలువగల ఆర్డర్‌కు హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)తో, వీఎల్ఎంల కోసం రూ.2,182 కోట్ల ఆర్డర్‌కు రష్యాకు చెందిన జేఎస్సీ రోసోబొరాన్ ఎక్స్పోర్ట్ ఫెడరేషన్తో ఒప్పందాలు కుదిరాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఐఎన్ఎస్ విక్రాంత్ సరికొత్త అధ్యాయం

భారత నౌకాదళంలో అతి పెద్ద విమాన వాహక నౌక 'ఐఎన్ఎస్ విక్రాంత్ మంగళవారం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. దీని మీద ల్యాండ్ అయిన విమానాల సంఖ్య వెయ్యికి చేరడంతో సరికొత్త రికార్డు సాధించిందని నేవీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఫ్లాగ్ ఆఫీసర్, కమాండింగ్ వెస్టన్ ఫ్లీట్ రియర్ అడ్మిరల్ వివేక్ దహియా మాట్లాడుతూ, నౌక సిబ్బంది బృంద స్ఫూర్తితో ఇన్ని సురక్షిత ల్యాండింగ్లు సాధ్యం అయ్యాయన్నారు. చరిత్రలో ఇదొక మైలురాయి అని అభివర్ణించారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి కేక్ కోశారు.



# దేశం విడిపోయినా ఆగని ఆనవాయితీ

## పాకిస్థాన్‌లోనూ 120 ఏళ్ళుగా రామ్‌లీలా ప్రదర్శన

దసరా, దీపావళి పండుగల సమయాల్లో 'రామ్‌లీలా నాటకాన్ని ప్రదర్శించడం దేశంలో చాలాచోట్ల ఉన్నదే. రావణ సంహారం, సీతారాముల పట్టాభిషేకం వంటి రామాయణంలోని ముఖ్య ఘట్టాలను ఈ నాటకం ద్వారా తెలియజేస్తారు. మధ్యప్రదేశ్లోని గ్వాలియర్‌లో హోలీ సందర్భంగా రామ్‌లీలా నాటకాన్ని ప్రదర్శించే సంప్రదాయం దేశ విభజనకు ముందు నుంచీ కొనసాగుతోంది. గ్వాలియర్లోని ఊంట్ పుల్ సమీపంలో ఝూంగ్ సమాజం వారు హనుమంతుడికి చిన్న గుడి కట్టారు. స్వతంత్ర భారతంలో గత 79 ఏళ్లుగా హోలీ నాడు ఇక్కడే 'రామ్‌లీలా పదర్శిస్తున్నారు. అఖండ భారతంలో.. ప్రస్తుత పాకిస్థాన్లో గల రషీదుర ప్రాంత ఝూంగ్ వర్గీయులు 120 ఏళ్ల క్రితం ఈ ప్రదర్శనకు శ్రీకారం చుట్టారు. నాటక రిహార్సల్స్ ఎనిమిది రోజుల ముందే మొదలవుతుంది. గ్వాలియర్ సహా పంజాబ్, హరియాణా, దిల్లీ, చండీగఢ్, కశ్మీర్ తదితర ప్రాంతాల్లో స్థిరపడిన ఝూంగ్ సమాజం నుంచి నటులు ఇక్కడికి వస్తారు. వీళ్లెవరూ డబ్బులు తీసుకోరు. పూర్వీకుల వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లడమే అందరి లక్ష్యం. నాటకంలోని నటులందరూ ఝూంగ్ కమ్యూనిటీకి చెందినవారేనని రామ్‌లీలా కమిటీ అధ్యక్షుడు హరియోమ్ నాగ్‌పాల్ తెలిపారు.



# ఇజ్రాయెల్, ఇరాన్ భీకరపోరు

**లాంచర్లు, బాంబులు, డ్రోన్లతో దాడులు, ప్రతిదాడులు - మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు**



టెహ్రాన్: ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త కూటమి మధ్య యుద్ధం మరింత తీవ్రమైంది. దీంతో మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ క్షిపణి లాంచ ర్లు, ఆయుధ ఫ్యాక్టరీలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. ఇరాన్‌లోని ఉర్మియా, కెర్మాన్ షా నగరాలకు కూడా దాడులను విస్తరించింది. తూర్పు టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌తో సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిప ణులు, డ్రోన్లతో ఇరాక్ దాడులు కొన సాగిస్తోంది. ఇరాన్ క్షిపణు లు సౌదీలోని ఎంబసీని, దుబాయ్‌లోని యూఎస్ కాన్సలేట్‌ను ఢీకొట్టాయి. ఖతార్‌లోని అల్ ఉదేద్ ఎయిర్ బేస్‌పై కూడా ఇరాన్ క్షిపణి దాడి జరిగింది.

### హెర్మేస్ డ్రోన్లను కూల్చేశాం: ఇరాన్

కెర్మాన్ సిటీ శివార్లలో ఇజ్రాయెల్‌కు చెందిన హెర్మేస్ డ్రోన్‌ను కూల్చేసినట్టు కెర్మాన్ ప్రావిన్స్‌లోని ఐఆర్‌జీసీ ప్రాంతీయ విభాగం తెలిపింది. గత 24 గంటల్లో మూడు హెర్మేస్ డ్రోన్‌లను కూల్చేసిన ట్లు ప్రకటించింది. మధ్యప్రాచ్యంలోని ఇరాక్ 'ఎర్బిల్ బేస్', కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్‌బేస్, అరిఫ్‌జాన్ ఎయిర్ బేస్ సహా అమెరికా సైనిక స్థావరాలపై ఇంతవరకూ 230 డ్రోన్లు పేల్చినట్టు తెలిపింది.

### 800కి చేరిన మృతుల సంఖ్య

ఇజ్రాయెల్ గత శనివారం టెహ్రాన్‌పై దాడులు ప్రారంభిం చినప్పటి ఇంతవరకూ ఇరాన్‌లో 800 మంది వరకూ ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా ఐదు రోజుల్లో ఇరాన్‌లోని 1,700 లక్ష్యాలపై దాడులు చేసినట్టు యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ (జజుచీజూవీ) తెలిపింది.

వీటిలో నావికాదళ నౌకలు, సబ్‌మెరీన్లు, యాంటీ షిప్ క్షిపణి వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు కూడా ఉన్నాయని వెల్లడించింది. కాగా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీకి ప్రజలు బుధవారం రాత్రి నుంచి మూడు రోజులు నివాళులు అర్పించనున్నాయి. పేటికలో ఉంచిన ఆయన మృత దేహాన్ని టెహ్రాన్‌లోని ప్రార్థనా మందిరంలో ఉంచనున్నారు.

# ఇరాన్ యుద్ధ విమానాన్ని కూల్చేసిన ఇజ్రాయెల్ ఎఫ్-35 ఫైటర్ జెట్



టెహ్రాన్: ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై వైమానికి దాడులతో ఇజ్రాయెల్ బుధవారంనాడు భీకరంగా విరుచుకుపడింది. ఇరాన్ కు చెందిన యాక్-130 యుద్ధ విమానాన్ని టెహ్రాన్ గగనతంలో ఇజ్రాయెల్ అడ్వాన్స్‌డ్ ఎఫ్-35 యుద్ధ విమానం కూల్చేసింది. ఎఫ్-35 ఫైటర్ జెట్ ఒక మానవ సహిత శత్రు విమానాన్ని గగనతంలో కూల్చివేయడం ఇదే తొలిసారని ఇజ్రాయెల్ రక్షణ దళం తెలిపింది. ఇజ్రాయెల్ ఎఫ్-35 స్పెషల్ వెర్షన్ యుద్ధ విమానాన్ని అమెరికా డిఫెన్స్ కంపెనీ లాక్‌హీడ్ మార్టిన్ నిర్మిం చింది. ప్రపంచంలోని అత్యంత అడ్వాన్స్‌డ్ యుద్ధవిమానాల్లో ఇది ఒకటిగా చెబుతారు. రాడార్‌లు కనిపెట్టడానికి వీలులేని విధంగా ప్రత్యేక ఫీచర్స్‌తో దీన్ని రూపొందించారు. ప్రత్యేకమైన ఆకారంలో, ఇంటర్నల్ వెపన్స్ స్టోరీజీ, సెన్సార్లు, ఫ్యూయెల్ సిస్టమ్ కలిగి ఉంటుంది. కాగా, యాక్-130ను రెండు సీట్లతో ట్రైనింగ్, లైట్ కంబాట్ జెట్‌గా రష్యా రూపొందించింది. ప్రధానంగా దీనిని పైలట్ల శిక్షణకు ఉపయోగిస్తారు. పోరాటాల సమయంలో ఆయుధా లు తీసుకు వెళ్లేందుకు కూడా దీనిని ఉపయోగిస్తుంటారు.

### టెహ్రాన్‌లో పేలుళ్ల మోత

ఇజ్రాయెల్ బుధవారం తెల్లవారుజాము నుంచే టెహ్రాన్‌పై పెద్దఎత్తున విరుచుకుపడింది. రాజధాని నగరం చుట్టూ భారీ పేళ్లులు వినిపించినట్టు ఇరాన్ టెలివిజన్ రిపోర్ట్ చేసింది. ఇరాన్ నుంచి వచ్చే క్షిపణులను అడ్డుకునేందుకు ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ను యాక్టివేట్ చేసినట్టు ఇజ్రాయెల్ తెలిపింది. జెరూసలేం సమీపంలో కూడా పేలుళ్లు వినిపించాయి.

# ఇరాన్‌తో యుద్ధం.. అమెరికా ఎంత ఖర్చు చేస్తోందో తెలుసా?

న్యూయార్క్: ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య గత కొన్ని రోజుల నుంచి యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. అగ్రరాజ్యం అమెరికా మిత్ర దేశం ఇజ్రాయెల్‌కు అండగా నిలిచింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో ఇప్పటికే ఇరాన్‌కు చెందిన కీలక నేతలు ప్రాణాలు కోల్పో యారు. భారీగా ఆస్తి నష్టం సంభవిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇరాన్ శత్రు దేశాలపై ప్రతిదాడులు చేస్తోంది. మరీ ముఖ్యంగా యూఏఈలోని అమెరికా ఏయిర్ బేస్‌లను టార్గెట్ చేసుకుని దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో అమెరికా ఎయిర్ బేస్‌లు ధ్వంసం అవ్వటంతో పాటు ప్రాణ నష్టం కూడా సంభవిస్తోంది. ఇరాన్‌తో యుద్ధం కారణంగా అమెరికా భారీ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. పలు నివేదికల ప్రకారం.. యుద్ధం ప్రారం భం అయిన మొదటి 24 గంటల్లో అమెరికా ఏకంగా 779 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. మన ఇండియన్ కరెన్సీలో అయితే 6,900 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. డాటా ఫ్రమ్ ది సెంటర్ ఫర్ న్యూ అమెరికన్ సెక్యూరిటీ స్టేట్స్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్స్ (యూఎస్ఎస్ జనరల్ ఆర్ ఫోర్డ్ వంటివి) ఆపరేట్ చేయటం కోసం ప్రతీ రోజూ ఏకంగా 58 కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతోంది. యుద్ధానికి సిద్ధం అవ్వటం కోసం కూడా భారీగా ఖర్చు అయింది. ఎయిర్‌క్రాఫ్ట్‌లు, యుద్ధ నౌకలు, స్థానిక యుద్ధ సామాగ్రి తరలింపు కోసం 630 మిలియన్ డాలర్లు.. ఇండియన్ కరెన్సీ లో రూ.5,556 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. డైరెక్టర్ ఆఫ్ ది పెన్ వార్టాన్ బడ్జెట్ మోడల్ కెంట్ స్మెట్టర్స్ చెబుతున్న దాని ప్రకా రం.. యుద్ధం ఇలాగే మరి కొన్ని రోజులు కొనసాగితే 210 బిలియన్ డాలర్లు.. ఇండియన్ కరెన్సీలో రూ.18.87 లక్షల కోట్లు ఖర్చు అవ్వనుంది. ఇదంతా ఒక ఎత్తయితే.. హమాస్‌తో యుద్ధం కారణంగా నష్టపోతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా భారీ మొత్తంలో ఆర్థిక సాయం చేస్తోంది. 2023లో ఏకంగా 21.7 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం అందించింది.



# ఇరాన్ రహస్య అణు ప్రాజెక్ట్ ధ్వంసం

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే ఇరాన్ రహస్య భూగర్భ అణుప్రాజెక్ట్‌ను తమ దళాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటించింది. టెహ్రాన్ సరిహద్దుల్లోని మింజాదెహైలో రహస్యంగా ఏర్పాటుచేసిన న్యూక్లియర్ కేంద్రం కాంపౌండ్‌పై దాడి చేసినట్లు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డెఫ్రిన్ తెలిపారు. ఈ కేంద్రంలో శాస్త్రవేత్తలు రహస్యంగా పనిచేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. 2025లో అమెరికా దాడుల తర్వాత ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని ఇక్కడికి మళ్లించి నట్లు పేర్కొన్నారు. గతేడాది జూన్లో తాము ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో 12 రోజుల పాటు దాడులు చేసిన విషయాన్ని డెఫ్రిన్ ప్రస్తావించారు. ఆ సమయంలో వాడిన మందు గుండు సామగ్రి కంటే ఎక్కువ పేలుడు పదార్థాలను ఈ నాలుగు రోజుల్లో ఇరాన్‌పై ప్రయోగించినట్లు తెలిపారు. గతంలో తాము ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేసినప్పటికీ ఆ దేశం అణు కార్యకలాపాలను ఆపకుండా.. అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తోం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని టెహ్రాన్ శివార్లలోని రహస్య భూగర్భ స్థావరంలో భద్రపరిచిందని తమకు కచ్చితమైన సమా చారం రావడంతో ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇరాన్‌కు చెందిన 300 క్షిపణి లాంచర్లు ధ్వంసమైనట్లు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఆ దేశంలోని బాలిస్టిక్ క్షిపణి శ్రేణులు, వైమానిక రక్షణ వ్యవస్థలపై తమ వైమానిక దళాలు దాడులు కొనసాగిస్తున్నాయన్నారు. ఇజ్రా యెల్ చేపట్టిన తాజా దాడులకు సంబంధించిన దృశ్యాలను ఐడీ ఎఫ్ సోషల్ మీడియాలో షేర్

# శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై సబ్‌మెరైన్ దాడి

**101 మంది గల్లంతు**



కొలంబో: ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరం లో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది. ఈ దాడిలో 101 మంది గల్లంతయ్యారు. మరో 78 మంది గాయపడి నట్టు శ్రీలంక నేవీ, రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు బుధవారం తెలిపాయి. వీరిలో 32 మంది పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొ న్నాయి. కాగా, 180 మందితో ఉన్న ఐఆర్‌ఐఎస్ దేనా నౌక మునిగిపోతున్నట్టు తమకు సమాచారం రావడంతో వెంటనే సహాయక సిబ్బందిని రంగంలోకి దించినట్టు విదేశాంగ మంత్రి విజిత హెరాథ్ తెలిపారు. నౌక వేగంగా మునిగిపోతున్న సమయం లో 32 మందిని సిబ్బంది రక్షించారు. గాలె నగర సమీపంలో దక్షిణ తీరానికి కొద్ది దూరంలో ఈ దాడి జరిగింది. క్షతగాత్రులను గాలెలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సబ్‌మెరైన్‌తో దాడి జరిపిందెవరనేది వెంటనే వెల్లడి కాలేదు. ఐఆర్‌ఐఎస్ దేనా నౌక విశాఖపట్నంలో జరిగిన నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది.

# ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మా టార్గెట్..

**- వార్నింగ్ ఇచ్చిన ఇజ్రాయెల్**



దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ స్థానంలో ఆయన రెండవ కుమారుడు మొజ్తాబా హుస్సేన్ ఖమేనీ సుప్రీం లీడర్‌గా ఎన్నికయ్యాడంటూ ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. రెవల్యూషనరీ గార్డ్స్ అండదండలతో మొజ్తాబా కొత్త సుప్రీం లీడర్‌గా ఎన్నికయ్యారని సమాచారం. ఇజ్రాయెల్‌కు చెంది న పలు మీడియా సంస్థలు ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా అంటూ వార్తలు సైతం ప్రచారం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి ఇజ్రాయెల్ కాజ్ ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ ఎవరైనా.. అతడు తమ నెక్స్ట్ టార్గెట్ అని తేల్చి చెప్పారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో బుధవారం ఓ పోస్టు పెట్టా రు. ఆ పోస్టులో 'ఇజ్రాయెల్‌ను నాశనం చేసే ప్రణాళికను కొన సాగించడానికి.. చుట్టుపక్కల ఉండే దేశాలను బెదిరించడా నికి.. ఇరాన్ ప్రజలను అణిచివేయడానికి.. ఇరాన్ ఉగ్రవాద పాలన ద్వారా నియమించ బడే ఏ నాయకుడైనా సరే.. అతను ఖచ్చితంగా మా నెక్స్ట్ టార్గెట్. అతని పేరు ఏదైనా.. ఎక్కడ దాక్కున్నా సరే వదిలిపెట్టం' అని స్పష్టం చేశారు.

### ఐఏఈఏ అధినేత రాఫెల్ గ్రోసీ కీలక వ్యాఖ్యలు

ఇరాన్ రహస్యంగా అణ్వాయుధాలను తయారు చేస్తోందన్న ట్రంప్ ప్రభుత్వ వ్యాఖ్యలను అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) రాఫెల్ గ్రోసీ ఖండించారు. ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని అన్నారు. ఇరాన్ దగ్గర అణు బాంబు సిద్ధంగా లేదని స్పష్టం చేశారు. ఇరాన్ అణుబాంబు తయారు చేస్తోందనడానికి ఆధారాలు కూడా లేవన్నారు. ఇరాన్ దగ్గర యురేనియం నిల్వలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు.

చైతన్యరథం




# ఫిన్ అలెన్ విధ్వంసం..

### 33 బంతుల్లోనే సెంచరీ: దక్షిణాఫ్రికాపై విజయంతో టీ20 ఫైనల్‌కు కివీస్

టీ20 ప్రపంచ కప్ 2026లో ఫైనల్ చేరిన తొలి జట్టుగా న్యూజిలాండ్ నిలిచింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికాపై 9 వికెట్ల తేడాతో కివీస్ ఘన విజయం సాధించింది. సౌతాఫ్రికా నిర్దేశించిన 170 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్.. కేవలం 12.5 ఓవర్లలోనే 1 వికెట్ కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ ఫిన్ అలెన్ 33 బంతుల్లోనే 10 ఫోర్లు, 8 సిక్సులతో 100 పరుగులతో చెలరేగాడు. కాగా గురువారం గెలిచే జట్టుతో న్యూజిలాండ్ ఫైనల్‌లో తలపడనుంది. కివీస్ బ్యాటర్ల ధాటికి సఫారీ బౌలర్లు పూర్తిగా చేతులెత్తేశారు. ఏ బంతి సంధించినా బౌండరీ వైపే మళ్లించి చెమటలు పట్టించారు. టిమ్ సీఫర్ట్(58) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. రచిన్ రవీంద్ర(13) నాటౌట్‌గా నిలిచాడు. సౌతాఫ్రికా బౌలర్లలో రబాడా మాత్రమే వికెట్ తీయగలిగాడు. మిగతా బౌలర్లంతా భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా.. నిర్ణీత 20 ఓవర్లో 8 వికెట్లు కోల్పోయి 169 పరుగులు చేసింది. సఫారీల బౌలింగ్ ఆల్‌రౌండర్ యాన్సెన్(55) హాఫ్ సెంచరీతో అజేయంగా నిలిచాడు. స్టబ్స్(29)తో కలిసి ఆరో వికెట్‌కు 73 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. డేవాల్డ్ బ్రెవిస్(34) కాస్త పర్వాలేద నిపించాడు. ఐడెన్ మార్క్‌రమ్(18), క్వింటన్ డికాక్(10), ర్యాన్ రికెల్టన్(0), డేవిడ్ మిల్లర్(6), బాష్(2), రబాడా(0) తీవ్రంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో హెన్రీ 2, కోంచీ 2, రచిన్ రవీంద్ర 2, ఫెర్గుసన్, నీషమ్ తలొక వికెట్ పడగొట్టారు.

# వెస్టిండీస్‌పై శ్రీలంక ఘన విజయం

### టీ20 సిరీస్ 2-0తో కైవశం



వెస్టిండీస్‌లో పర్యటిస్తున్న శ్రీలంక మహిళల జట్టు తిరుగులేని విజయాలను సాధించింది. ఇప్పటికే 2-1 తేడాతో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న లంక జట్టు.. తాజాగా టీ20 సిరీస్‌ను కూడా 2-0తో చేజిక్కించుకుంది. గ్రెనడా వేదికగా జరిగిన నామమాత్రపు మూడో టీ20 మ్యాచ్‌లో ఆతిథ్య జట్టుపై శ్రీలంక 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 119 పరుగులు మాత్రమే చేసింది. టాపార్డర్ బ్యాటర్లు హేలీ మాథ్యూస్ (8), ఎబోని బ్రాత్‌వైట్ (8), షమ్నిషా హెక్టార్ (5) దారుణంగా విఫలమయ్యారు. మిడిలార్డర్ బ్యాటర్లు స్టెఫాలీ టేలర్ (24), డియాండ్రా డొట్టిన్ (28), చిన్నెల్ హెన్రీ (32) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో విండీస్ 100 పరుగుల మార్క్ దాటింది. లంక బౌలర్లలో రణవీర, సుగంధిక కుమారి చెరో రెండు వికెట్లు సాధించారు. అలానే కవిష దిల్హారి ఒక వికెట్ పడగొట్టింది. అనంతరం బరిలోకి దిగిన శ్రీలంక సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించిం ది. హాసిని పెరీరా (52), కెప్టెన్ చమారీ ఆటపట్టు (32), ఇమేషా దులాని (34) చక్కగా రాణించారు. ఈ క్రమంలో 17.4 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయిన లంక జట్టు 121 పరుగులు చేసింది. అర్ధ సెంచరీతో రాణించిన హాసినిప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్.. సిరీస్ ఆద్యంతం రాణించిన శ్రీలంక కెప్టెన్ చమారి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌ను దక్కించుకున్నారు. 3 వన్డేలు, 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ల కోసం శ్రీలంక వెస్టిండీస్‌లో పర్యటిస్తోంది. తొలుత వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకున్న లంక ...తాజాగా టీ20 సిరీస్‌ను 2-0తో చేజిక్కించుకుంది. కాగా.. టీ20 ప్రపంచ కప్2026లో పురుషుల శ్రీలంక జట్టు సూపర్-8 నుంచి ఇంటి బాట పట్టిన సంగతి తెలిసిందే. దీంతో పురుషుల జట్టు అభిమానులకు ఆగ్రహం తెప్పించగా.. తాజాగా లంక మహిళల జట్టు కాస్త ఊరట నిచ్చింది.

# మ్యాచ్ రద్దయితే మనం ఇంటికే!



న్యూఢిల్లీ: టీ20 వరల్డ్‌కప్‌లో గురువారం జరిగే రెండో సెమీ ఫైనల్లో ఇంగ్లండ్‌తో భారత్ తలపడనుంది. కోల్‌కతాలో న్యూజి లాండ్‌తో దక్షిణాఫ్రికా అమీతుమీ తేల్చుకోనుంది. రెండు వేదికల్లోనూ ఇప్పటికి వాతావరణం బాగానే ఉంది. అయితే, అనుకోని రీతిలో వరుణుడు అడ్డుపడితే? ఏంటి పరిస్థితి అనే అనుమానం ఫ్యాన్స్‌లో నెలకొంది. కాగా, నాకౌట్ మ్యాచ్‌లైన సెమీస్‌తో పాటు ఫైనల్‌కు రిజర్వు డేలను ముందుగానే ప్రకటిం చారు. తొలిరోజు ఆట ఆగితే.. రెండో రోజు అక్కడి నుంచే మ్యాచ్‌ను కొనసాగిస్తారు. రిజర్వు డే రోజు కూడా మ్యాచ్ నిర్వ హించలేని పరిస్థితుల్లో రద్దు చేసి సూపర్-8 దశలో మెరుగైన ప్రదర్శన కనబరచిన జట్టును ఫైనల్‌కు చేరినట్టు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఒకవేళ ఇంగ్లండ్‌తో టీమిండియా మ్యాచ్ రద్దయితే.. ఇంగ్లిష్ టీమ్ టైటిల్ పోరుకు చేరుకోనుంది. డిఫెండింగ్ చాంప్ భారత్‌కు నిరాశే ఎదురవుతుంది. సౌతాఫ్రికా-న్యూజి లాండ్ మ్యాచ్ రద్దయితే.. సఫారీలు ఫైనల్ చేరుకుంటారు. చంద్ర గ్రహణం కారణంగా మంగళవారం ప్రాక్టీస్ సెషన్‌ను టీమిండియా ఓ గంటపైగా ఆలస్యంగా ఆరంభించింది. సాయం త్రం ఆరు గంటలకు సెషన్ మొదలవ్వాల్సి ఉండగా భారత ఆటగాళ్లు గ్రహణం ముగిశాక రాత్రి 7.20కి మైదానంలోకి వచ్చారు. ముందుగా కొందరు సహాయ సిబ్బంది.. ఆ తర్వాత ప్లేయర్లు, కోచ్‌లు వచ్చారు. గ్రహణ సమయాన్ని అశుభంగా భావించడం వల్లే ప్రాక్టీస్‌ను కొంత ఆలస్యం చేసినట్టు తెలు స్తోంది.

భారత్-ఇంగ్లండ్ సెమీస్ పోరుకు ఆండీ పైక్రాఫ్ట్ (జింబాబ్వే) మ్యాచ్ రెఫరీగా వ్యవహరిస్తాడు. ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా క్రిస్ గఫా నీ, అల్లాహుద్దీన్ పాలేకర్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. సౌతాఫ్రికా-కివీస్ పోరుకు శ్రీనాథ్ మ్యాచ్ రెఫరీగా.. రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, అలె క్స్ వార్ఫ్ ఫీల్డ్ అంపైర్లుగా పనిచేయనున్నారు.

# చిన్నస్వామి స్టేడియంలోనే ఫైనల్ పోరు




ఐపీఎల్ 2026 సందడి మరికొద్దిరోజుల్లో ప్రారంభం కానుం ది. ఈ మెగా టోర్నీకి సంబంధించి వేదికలపై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఓ క్రేజీ న్యూస్ వెలుగులోకి వచ్చిం ది. ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనుంది. ఈ విషయాన్ని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సంతోష్ మేనన్ తాజాగా ధ్రువీకరించారు. కాగా ఆర్సీబీ 5 మ్యాచ్‌లను తన హోం గ్రౌండ్ అయిన చిన్నస్వామిలోనే ఆడనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. 'రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు చిన్నస్వామి స్టేడియంలో ఐదు మ్యాచ్‌లు ఆడనుంది. అలాగే ఓ ప్లే ఆఫ్ మ్యాచ్‌తో పాటు, ఫైనల్ మ్యాచ్ కూడా ఈ మైదానం లోనే జరగనుంది. వీటికి సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తాం. షెడ్యూల్‌ను బీసీసీఐ అతి త్వరలోనే విడుదల చేసే అవకాశం ఉంది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ గర్జన మరోసా రి ప్రతిధ్వనించనుంది' అని సంతోష్ మేనన్ వెల్లడించాడు.

**అది మా ఉనికి..**

ఆర్సీబీ చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్ ఆడటంపై ఆ ఫ్రాంచైజీ సీఈఓ రాజేశ్ మేనన్ స్పందించారు. 'చిన్నస్వామి స్టేడియం మాకు హోం గ్రౌండ్ కంటే ఎక్కువ. ఇది మా ఉనికి. బెంగళూరు అభిమా నుల ఉత్సాహమే మా ఆటగాళ్లకు ఇంధనం. ప్రతి దశలోనూ వారు క్రికెటర్లకు స్ఫూర్తిగా నిలిచారు. మా ఫ్యాన్స్ మాకు మద్దతు తెలిపారు. వారి అభిమాన జట్టు బెంగళూరులో ఆడటాన్ని చూసేం దుకు వారు పూర్తి అర్హులు' రాజేశ్ మేనన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.




# 50 కోట్ల మంది చూసేశారు!

### టీ20 ప్రపంచ కప్ వ్యూయర్ షిప్ రికార్డ్

టీ20 ప్రపంచ కప్ 2026 ముగింపు దశకు చేరుకుంది. నేటి నుంచి సెమీఫైనల్ పోరు జరగనుంది. అయితే ఈ పోట్టి ప్రపంచ కప్ వ్యూయర్‌షిప్ పరంగా రికార్డు సృష్టిస్తోంది. ఇప్పటివరకు భారత్‌లో దాదాపు 50 కోట్ల మంది ఈ టోర్నీలో జరిగిన మ్యాచుల ను వీక్షించినట్లు ఐసీసీ ఛైర్మన్ జై షా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఇదే రికార్డని వెల్లడించారు. 'ప్రస్తుత టీ20 ప్రపంచ కప్ 2026ను అత్యంత ప్రేక్షకాదరణ పొందిన ఈవెంట్‌గా మార్చాలనే ఆశయంతో ప్రారంభించాం. భారతదేశం లో ఈ ఈవెంట్‌కు వీక్షకుల సంఖ్య 50 కోట్లు(500 మిలియన్లు) దాటింది. ఇది టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధికం. జియో హాట్ స్టార్ వీక్షకుల సంఖ్య 6.05 కోట్లకు (60.5 మిలియన్లు) చేరుకుంది. ఈరోజు నుంచి నాకౌట్ మ్యాచ్‌లు ప్రారంభం కాను న్నాయి. వీటిని కూడా భారత అభిమానులు వీక్షించి.. మరిన్ని రికార్డులు బద్దలు కొట్టాలని ఆశిస్తున్నాం అని జై షా ఎక్స్‌లో పేర్కొ న్నారు. ఇదిలా ఉండగా.. నేటి నుంచి సెమీ ఫైనల్ పోరు ప్రారంభం కానుంది. బుధవారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికా-న్యూజిలాండ్ మధ్య సెమీ ఫైనల్ 1 మ్యాచ్ జరగనుంది. అలాగే గురువారం ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా భారత్-ఇంగ్లండ్ సెమీఫైనల్స్ 2లో తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లలో గెలిచిన జట్లు ఫైనల్‌కు చేరుకుంటాయి. మార్చి 8 ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే.

# రో-కో కోసం కివీస్ పర్యటనలో మార్పులు!



టీ20 ప్రపంచ కప్ 2026 ముగిసిన తర్వాత బీసీసీఐ తన దృష్టిని మొత్తం 2027లో జరగనున్న వన్డే ప్రపంచ కప్ వైపు మళ్లించనుంది. టీమిండియా వెటరన్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికి వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న విషయం తెలిసిందే. రానున్న వన్డే వరల్డ్ కప్ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ వీరిద్దరి కోసం ఓ కీలక ప్రణాళిక సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో టీమిండియా న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది. షెడ్యూల్ ప్రకారం అక్కడ ఐదు టీ20లు, రెండు వన్డేలు, రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే టీ20 సిరీస్‌ను తగ్గించి.. వన్డే సిరీస్‌లో అదనంగా రెండు మ్యాచ్‌లు పెంచే అవకాశం ఉన్నట్లు సమాచారం. వన్డే ప్రపంచ కప్ సమీపిస్తోన్న తరుణంలో రోహిత్, విరాట్ కోసం బీసీసీఐ ఈ మార్పు చేయనుందని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

ఈ ప్రతిపాదనను న్యూజిలాండ్ క్రికెట్ బోర్డే బీసీసీఐకి పంపిన ట్లు తెలుస్తోంది. వన్డే మ్యాచ్‌లు పెరిగితే రోహిత్, విరాట్ లాంటి స్టార్ ప్లేయర్లు ఎక్కువగా మైదానంలో ఉండే అవకాశం ఉంటుంది. దీంతో టీవీ రేటింగ్స్, స్పాన్సర్ల ఆదాయం కూడా పెరుగుతుందని న్యూజిలాండ్ భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా త్వరలోనే కొత్త షెడ్యూల్‌ను ఖరారు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ఏడాది టీమిండియా.. జూన్‌లో అఫ్గానిస్తాన్, జులైలో ఇంగ్లండ్, ఆ తర్వాత వెస్టిండీస్, ఏడాది చివరిలో శ్రీలంక జట్లతో వన్డే సిరీస్‌లు ఆడనుంది. సిరీస్ లన్నీ వరల్డ్ కప్‌నకు సన్నాహకంగా ఉపయోగపడనున్నాయి.

చైతన్య రథం
# సినిమా
గురువారం 5 మార్చి 2026 X

## అప్పుడు మంచానికే పరిమితమనుకున్నా.. కానీ!

తెలుగు తెరపై హోమ్లీ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన స్నేహ ఒకప్పుడు ఫ్యామిలీ ఆడియన్స్ హృదయాలను గెలుచుకుని స్టార్ హీరోయిన్‌గా వెలుగొందింది. తెలుగులో మొదటి సినిమా 'ప్రియమైన నీకు'తో గుర్తింపు తెచ్చుకున్న ఆమె రాధాగోపాలం, సంక్రాంతి, శ్రీరామదాసు, మధుమాసం వంటి సినిమాలతో ఫ్యామిలీ ఆడియన్స్‌కు మరింత చేరువైంది. సహజ నటన, అమాయకమైన అభినయం ఆమెకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి. కెరీర్ పీక్స్‌లో ఉన్న టైమ్‌లోనే పెళ్లి చేసుకుని కొంత విరామం తీసుకున్న ఆమె తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించి మళ్లీ ప్రేక్షకుల ముందుకొచ్చింది.



తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో స్నేహ తనజీవితంలో ఎదురైన అత్యంత కఠిన దశను గుర్తుచేసు కున్నారు. కెరీర్ అత్యున్నత స్థాయిలో ఉన్న సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చేతులు, కాళ్లు, వీపు భాగాలకు తీవ్ర గాయాలయ్యాయని... కనీసం నిలబడటానికి కూడా ఎనిమిది నెలలకు పైగా సమయం పడుతుందని వైద్యులు చెప్పడంతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని చెప్పారు. ఇక కెరీర్ ముగిసిపోయిందనుకున్నా. మంచానికే పరిమితమయ్యా అని భావోద్వేగంగా వెల్లడించారు. అప్పుడు డైరెక్టర్ కరు పళనియప్పన్, పార్తిబన్ కనవు కథతో తనను సంప్రదించారని... తాను కదలలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చారని చెప్పారు. ఆ నమ్మకమే తనను మళ్లీ నిల బెట్టిందని ఆమె పేర్కొన్నారు.

## పవన్... తమన్

పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ విషయంలో ఆసక్తికర ప్రకటన వచ్చింది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్. కానీ తాజాగా తమన్ కూడా జాయిన్ అయ్యారు.

గబ్బర్‌సింగ్ త్రయం పవన్‌కళ్యాణ్, హరీష్ శంకర్, దేవిశ్రీప్రసాద్ కాంబోలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ ఉస్తాద్ భగత్‌సింగ్. మార్చి 26న ఈ చిత్రం గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అవుతోంది. అన్నీ కుదిరితే ఇంకా ముందుగానే రిలీజ్ అయ్యే అవకాశాలున్నట్టు వార్తలొస్తున్నాయి. దీంతో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఒక ఆసక్తికర వార్త అభిమానులని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు దేవిశ్రీ అయినప్పటికీ.. బీజీఎం మాత్రం తమన్ అందించబోతున్నారు. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

దేవిశ్రీ ప్రసాద్ విషయంలో ఇలా జరగడం రెండోసారి. అది కూడా మైత్రి మూవీస్ బ్యానర్‌లోనే. గతంలో పుష్ప 2 చిత్రానికి కూడా ఇలాగే జరిగింది.

మైత్రి నిర్మాతలతో దేవిశ్రీకి విభేదాలు ఏర్పడ్డాయి. ఓపెన్‌గానే ఓ ఈవెంట్‌లో దేవిశ్రీ తన అసహనాన్ని నిర్మాతలపై బయటపెట్టడం వివాదంగా మారింది. అయితే ఆ తర్వాత వివాదం సమసిపోయింది. కానీ ఇప్పుడు మరోసారి ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ విషయంలో దేవిశ్రీ వార్తల్లో నిలిచారు. ఈ చిత్రానికి బీజీఎం తమన్ అందించబోతున్నట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. 'దేవిశ్రీ ప్రసాద్ ఇతర ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉండడం వల్ల టైంకి బీజీఎం అందించే వీలు లేకుండా పోయింది. దీంతో తమన్ బీజీఎం అందించబోతున్నారు. ఎంతో గౌరవంగా, అంతా కలిసి చర్చించి తీసుకున్న నిర్ణయం ఇది' అని మైత్రి సంస్థ వెల్లడించింది.



## శ్రీనివాస చరణారవిందార్పణమస్తు!

వెంకన్న పాదాలు... భక్త జనాన్ని సంకటాల నుంచి రక్షించే అభయ వేదాలు...

నమ్ముకున్న వారి ఇంట సిరి సౌభాగ్యాలు కురిపించే ఐశ్వర్య లక్ష్మీ చిరు నవ్వుల నాదాలు...

ఈ విషయం... తెలుగునాట 'తిరుమల తిరుపతి పద్మావతి అలివేలు మంగా సమేత శ్రీనివాస' చరణారవింద శరణాగతులు అందరికీ అనుభవైక వేద్యమైన అనుభూతి!!

స్వామి వారి శక్తికి... ఆర్త రక్షణా యుక్తికి ఎన్నో ఎన్నెన్నో నిదర్శన ప్రదర్శనలు తెలిసినవి కొన్నే.. తెలియనివి ఎన్నో!!

తెలుగునాట లక్షల కుటుంబాలకు ఇలవేల్పు సిరితాల్పు అయిన ఆ శేషాద్రి వాసుడు.. ఏడుకొండలవాడు.. వెంకటరమణుడు.. గోవిందుడు..

ఆ ఆనందనిలయ వైకుంఠధాముడే రక్ష అని మనసా వాచా నమ్మి షోడశోపచార నవవిధ భక్తులతో అనునిమిషం కొలిచింది తెనాలికి చెందిన చదలవాడ వారి కుటుంబం. ఆ శ్రీనివాస వర కృపా కటాక్షానికి నిదర్శనంగా ఆ ఇంట పుట్టిన త్రిమూర్తులుకు తిరుపతిరావు, వేంకటేశ్వరరావు, శ్రీనివాసరావు అని పేర్లు పెట్టుకుని భక్తిప్రపత్తులతో పులకించి పరవశించారు ఆ తల్లితండ్రులు.

సోదర త్రయంలో సోదర ద్వయమైన తిరుపతిరావు, శ్రీనివాసరావు... తిరుమల పెరుమాళ్లు దయా దృష్టితో కలప వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదిగి అగ్రస్థానానికి చేరారు. ఏషియన్ టింబర్స్ పేరుతో కలప వ్యాపారంలో తిరుగులేని చక్రవర్తులు అయ్యారు.



చదలవాడ వారి ఇంట జరిగిన ఈ తాజా ఘటన... కొంగుబంగారమై నిలిచే కలియుగ దైవం ఘటనాఘటన సమర్థతకు నిలువెత్తు నిదర్శనం.

ఇటీవల కలప వ్యాపారంలో నిత్య కార్యక్రమాల్లో కార్మికులు ఓ కలప దుంగను కోతకు సిద్ధం చేశారు. ఆ రోజు చదలవాడ వారి ఇంట వెంకన్న తన లీలా వినోదాన్ని చాటేందుకు ఆ కలప దుంగలో లోకాలకు శరణాగతి అయిన పవిత్ర చరణాలను నిక్షిప్తం చేశారని వారికి తెలియదు. వారు కోత మిషన్ ఎక్కించారు ఆ కలప దుంగను...

అప్పుడా క్షణాల్లో జరిగింది ఓ అద్భుతం!

ఆ దుంగలో నుంచి ఏడేడు లోకాలు ఏలేటి ఏడేడు శిఖరాల వెంకన్న పవిత్ర చరణాలు సహస్ర కోటి సూర్య కిరణాలతో ఉద్భవించాయి!! అంతే ఆ కార్మికుల నయనాలు ఆ వెలుగును చూడలేక ఆశ్చర్యంతో అప్రయత్నంగా మూతపడ్డాయి!! ఒక్క క్షణం వారు జరిగింది గ్రహించారు.

అంతే ఒక్కసారి వారు అందరూ ఏదో అదృశ్య శక్తి అవహించినట్టు... ఒక్కసారే వారి గొంతుల నుంచి ఏడుకొండలవాడా వెంకటరమణా గోవిందా గోవిందా!! అనే శరణాగతితో ఏషియన్ టింబర్స్ ఆవరణ ప్రతిధ్వనించింది.

అంతే నిమిషాలలో తిరుపతిరావు, శ్రీనివాసరావు సోదర ద్వయానికి ఈ వార్త చేరింది. వారు తమ వయసు కూడా లెక్క చేయకుండా పరుగు పరుగున వచ్చారు. స్వయంభూగా అవతరించిన శ్రీనివాస చరణారవిందాలకు సాష్టాంగ ప్రణామాలు అర్పించారు.

ఈ వార్త తెలిసి ప్రజలు చదలవాడ వారి ఇంట కలియుగదైవం కోరి కొలువై వారి ఇంటిని కలియుగ వైకుంఠంగా మార్చారని చెప్పుకుంటున్నారు!! ఈ వార్త విస్తృతంగా ప్రచారమైతే... ఏషియన్ టింబర్స్ మరో తిరుమల క్షేత్రం అవుతుంది. ఆ శ్రీనివాసుని లీలావినోదం చదివిన మనం కూడా ఒక్క సారి ఆ శ్రీనివాసుని నామాన్ని భక్తితో పలికి పులకిద్దాం!!

## టాక్సిక్... రిలీజ్ వాయిదా!

గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో యశ్ హీరోగా రూపొందుతున్న తాజా సినిమా 'టాక్సిక్'. 'ఏ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. భారీ స్థాయిలో తయారవుతున్న ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టింది. మొదట ఈ మూవీని మార్చి 19న విడుదల చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రిలీజ్‌ను జూన్ 4కు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

'మేం ఈ 'టాక్సిక్'ను అన్ని భాషల్లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్‌లోనూ రిలీజ్ చేయాలి. ప్రస్తుతం పశ్చిమాసియాలో పరిస్థితులు అందరికీ తెలిసినవే. ఇలాంటి సమయంలో సినిమాను విడుదల చేయడం సరైన నిర్ణయం కాదు. అందుకే వాయిదా వేస్తున్నాం" అని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఇక ఇందులో యశ్‌తోపాటు ఐదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ-ఎలిజిబెత్‌గా, గంగ పాత్రలో నయనతార, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.



## బన్నీ.. మహేష్‌లలో ఎవరు సేవియర్!



బన్నీ- మహేష్ నటిస్తోన్న చిత్రాలు పాన్ వరల్డ్‌లో రిలీజ్ రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. బన్నీ కథా నాయకుడిగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 22వ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. కానీ ఏ తేదీన రిలీజ్ అవుతుంది అన్నది ప్రత్యేకంగా ప్రకటించ లేదు. కానీ మహేష్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వారణాసి' మాత్రం 2027 ఏప్రిల్ 7న రిలీజ్ అవుతుంది. అధికారికంగా ప్రకటించిన తేదీ ఇది.మొత్తం 120దేశాల్లో వారణాసి రిలీజ్ అవుతుంది.ఓభారతీయ చిత్రం ఇన్ని దేశాల్లో రిలీజ్ అవ్వడం అన్నదిఇదే తొలిసారి.

ఈ సినిమాకు దీటుగా బన్నీ 22వ చిత్రాన్ని కూడా రిలీజ్ చేయాలని దర్శకుడు అట్లీప్లాన్ చేస్తున్నాడు. తాను ఎంచుకున్న కథాంశం యూనిక్‌గా ఉండటంతో గ్లోబల్‌స్థాయిలో చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు.

అయితే ఇక్కడ సేవియర్ మహేష్ అవుతాడా? బన్నీ అవుతాడా? అన్నది కూడా అంతే ఆసక్తికరం. మహేష్ సినిమానే ముందుగా రిలీజ్‌అయితే అతడే బన్నీకి సేవియర్‌గా నిలుస్తాడు. ఎందుకంటే 120 దేశాల్లో 'వారణాసి' రిలీజ్ అనంతరం ఫలితాల్లో ఏమాత్రం తేడాలు జరిగినా బన్నీ-అట్లీ అలెర్ట్ అవ్వడానికి అవకాశం చేతుల్లో ఉంటుంది.

'వారణాసి' రిలీజ్ విషయంలో జరిగిన తప్పిదాలను బన్నీ సినిమా చేయకుండా ముందే జాగ్రత్తపడే అవకాశం చేతిలో ఉంటుంది. ప్రొడక్ట్ చేతుల్లో ఉన్నంత సేపు ఎలాంటి జాగ్రత్తలైనా తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. కలెక్షన్స్ తక్కువగా ఉన్న చోట రిలీజ్ ఆపవచ్చు. అలా కాకుండా ఒక్కసారి చేతులు దాటిందంటే? చేసేదేమీ ఉండదు.

## కొత్త కోడలొచ్చింది... బాగా చూసుకోండి

క్రేజీ జోడీ విజయ్‌దేవరకొండ - రష్మిక తాజాగా.. తెలుగు మీడియాను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాలకు కొత్త కోడలు వచ్చిందని, మంచిగా చూసుకోండి అంటూ నవ్వులు పూయించారు. "మా ప్రయాణంలో మీరు (మీడియా) ఓ భాగం. పెళ్లి చేసుకుని జంటగా ఇప్పుడు మీ ముందుకొచ్చాం. ఇదో విభిన్న అనుభూతి. కాలం గడిచిపోతోంది. మేం పెద్దవాళ్లం అయిపోతున్నాం. కొత్త విషయాలు నేర్చుకుంటున్నాం. కానీ, మిమ్మల్ని మర్చిపోం. మీరు మా హృదయాల్లో ఎప్పటికీ ఉంటారు. మీ ఆశీస్సులు మాకు కావాలి" అని విజయ్ కోరారు. "మేం కలిసి జీవితంలో కొత్త అధ్యాయం మొదలుపెట్టాం." అని రష్మిక పేర్కొన్నారు.